

# మెహెర్ బాబా సందేశం

తటవర్తి వీరరాఘవరావు



బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో....

# మెహర్‌బాబా సందేశం



రచన & ప్రచురణ : తటవర్తి వీరరాఘవరావు

ప్రథమ ముద్రణ : ఏప్రిల్, 2024
కాపీలు : 1,000

వెల : రూ. 100/-

పుస్తకముల కొరకు
**తటవర్తి వీర రాఘవరావు**
తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.
సెల్ : 9440309812
email : balajipyramid.bvrm@gmail.com

# విషయ సూచిక


1) గురువు యొక్క సహాయం ........................................ 3

2) మెహర్ బాబా ఏమన్నారంటే? ..................................... 13

1. శుభేచ్ఛ................................................... 36

2. విచారణ .................................................. 41

3. తనుమానసం.............................................. 46

4. సత్వాపత్తి ................................................. 50

5. అసంసక్తి.................................................. 58

6. పదార్థభావన ............................................... 65

7. తురీయం ................................................... 70


## అనుబంధం - పత్రీజీ సందేశాలు


1) దివ్యచక్షువు ................................................ 87


2) ఉత్తమ గురువులు........................................... 88

3) ఆత్మజ్ఞానం - బ్రహ్మజ్ఞానం...................................... 89

4) మూఢభక్తుడు - శిష్యుడు ...................................... 90

5) సవికల్ప సమాధి ............................................. 91

6) మాయ ...................................................... 92



# గురువు యొక్క సహాయం

అవతార్ మెహర్ బాబా వారు సద్గురువు యొక్క సహాయం ఎలా ఉంటుందో వివరించడం జరిగింది.

దీనిని  అర్థం చేసుకోకపోతే అసలు ఎవరు గురువో? ఎవరు గురువు కాదో? అర్థం కాదు. జీవితంలో చేసిన సాధనలు నష్టపోవడమే కాదు. జీవితాన్ని నష్టపోయేపరిస్థితి ఉంటుంది.

మెహర్ బాబా ఏమన్నారంటే? **"గురువు సాధకుని యొక్క ఆధ్యాత్మిక ప్రయాణం నిర్ధుష్టంగాను, సురక్షితంగాను ఉండేటట్లు చేస్తాడని చెప్పారు".** అంతేకాదు **"ఆ సాధకుడు అంటే ఆ శిష్యుడు గమ్యం చేరడానికి తీసుకునే కాలవ్యవధిని తగ్గించడానికి కూడా తోడ్పడతాడని చెప్పడం జరిగింది".**

బాబా ఇంకా ఏమన్నారంటే? **"సాధకుడు స్వతంత్రంగా తన**

**అన్వేషణ ద్వారా చాలా దూరం  ఈ ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణం చేయవచ్చు, కాని గురువు యొక్క సహాయం లేకుండా అతడు ఆరవ భూమికను దాటడం అసాధ్యం, మధ్యంతర భూమికలలో కూడా చిక్కుకుపోతాడు. కాని గురువు అలా చిక్కుకొని పోకుండా చేసి, ఆధ్యాత్మిక మార్గంలో నిండి ఉన్న పతనాల నుండి, ప్రమాదాల నుండి సాధకుని రక్షిస్తాడని చెప్పారు".**

అందుచేత గురువు యొక్క సహాయం మిక్కిలి విలువైనదని  మెహర్ బాబా వారు చెప్పడం జరిగింది.

మెహర్ బాబా ఇంకా ఏం చెప్పారంటే? **"ఈ ఆధ్యాత్మిక మార్గంలోని మూడు దశలను అగ్ని యొక్క మూడు దశలతో కబీరు పోల్చి వర్ణించాడని ఆయన చెప్పారు."** చూడండి అగ్ని పుట్టేముందు మొట్టమొదట పొగ మాత్రమే ఉంటుంది, అగ్ని ఉండదు. తర్వాత పొగచే ఆవరించబడిన అగ్ని ఉంటుంది, ఆఖరికి పొగ లేకుండా అగ్ని మాత్రమే ఉంటుంది అన్నారు.

ఇక్కడ అగ్ని అంటే జ్ఞానం.

అదేరీతిగా ఆధ్యాత్మిక మార్గ ప్రారంభదశలో దట్టమైన అజ్ఞానంతో కప్పబడిఉంటుందన్నారు. చివరకు లేశమాత్రం కూడా భ్రాంతిలేని సత్యసాక్షాత్కారమే ఉంటుందన్నారు. ఆయన ఇంకా **"ఆధ్యాత్మిక మార్గం అనేక రకాల భ్రాంతుల ద్వారా ఉంటుంది కాబట్టి, ఆధ్యాత్మిక మార్గంలో అన్ని దశలను తెలిసి ఉన్న గురువే  వాటిని దాటించి తీసుకు వెళ్ళగలడని బాబా అన్నారు".**

**"గురువు యొక్క మార్గదర్శకత్వం లేకుండా సాధకుడు ఎన్నటికీ సురక్షితంగా ఉండలేడని చెప్పడమేకాదు,  గురువు యొక్క ఆవశ్యకత, గురువు చేసే సహాయం గురించి మెహర్ బాబా వారు బోధించడం జరిగింది."** అందుచేత వీటి గురించి కొంచెం వివరంగా తెలుసుకుందాం.

ఇప్పుడు ధ్యానమార్గంలోకి వచ్చినవారంతా ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చినట్టే! ఒక రకంగా చెప్పాలంటే మోక్షమార్గంలోకి వచ్చినట్టే! మోక్షము అంటే దుఃఖం నుంచి శాశ్వతంగా బయటపడటం అని చెప్పుకున్నాం. దుఃఖము అంటే అనేక రకాల సమస్యల వల్ల కలిగే బాధ.

మానవులకు ఒకటో రెండో సమస్యలు కాదు, ఎన్నో రకాల సమస్యలు ఉన్నాయి. అంటే రోగసమస్యేకాదు, కుటుంబ సమస్య, ఆర్థిక సమస్య, వార్ధక్య సమస్య, ఇరుగుపొరుగు వారితో వచ్చే సమస్య, ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయి. వాటి అన్నిటి నుంచి శాశ్వతంగా బయటపడడమే మోక్షం అంటారు. చూడండి ఒక రోగం తగ్గించుకుంటే, ఒక సమస్య తీరితే మీకు మోక్షం వచ్చినట్టు కాదు. ఏదో ఒక్క కోరిక తీరితే మీకు మోక్షం వచ్చినట్టు కాదు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో అంటే ఆత్మ ప్రయాణంలో మన జీవిత లక్ష్యమైన మోక్షాన్ని అంటే నిర్వాణాన్ని సాధించాలి.

అందుచేత అటువంటి లక్ష్యం సాధించడానికి గురువు యొక్క సహాయం చాలా అవసరం. ఆ గురువు ఈ ప్రయాణం నిర్దుష్టంగా అంటే సరైన విధంగా, సురక్షితంగా, ఏ రకమైన ఒడిదుడుకులు లేకుండా, మరలా వెనక్కి పోకుండా ముందుకు సాగడానికి ఎంతో సహకరిస్తాడు. ఎందుచేతనంటే సాధకుడు ఎక్కడ తప్పు చేసినా, ఎక్కడ చిన్న తప్పటడుగు వేసినా మరలా మొదటికి వస్తాడు. అంటే మామూలు స్థితికి వస్తాడు. అంటే పడిన శ్రమ, చేసిన ప్రయత్నం అంతా వృధా అయినట్టే. కారణం తిరిగి అదే స్థితికి రావడం చాలా చాలా కష్టం. అందుచేత గురువు యొక్క సహాయం ఉంటే అలాంటి తప్పటడుగులు పడవు.

ఓషో ఏమన్నారంటే? ఒక కొండ శిఖరం ఎక్కేవాడు చాలా జాగ్రత్తగా ఎక్కాలంటారు. ఎందుకంటే కొండ చివర వరకు ఎక్కవచ్చు, కాని ఏమాత్రం కాలు జారినా ఒక్క అడుగు కిందకు రాడు, మొత్తం కొండ

క్రిందే ఉంటాడంటారు. వాడు రెండు నెలలు కష్టపడి ఎక్కాడు, కాని కాలు జారి ఒక్క దెబ్బతో పడిపోయాడు. మళ్ళా ఎక్కాలంటే ఎంత కష్టమో చెప్పండి?

అలాగే మీరు ఉదయం జూమ్‌లో పాల్గొని, భీమవరం 3 రోజుల క్లాసులో కూడా పాల్గొని చాలా కష్టపడి ధ్యానం చేస్తున్నారు, సరైన ధ్యానం చేస్తున్నారు. కాని ఎక్కడైనా అంటే ఆహారం విషయంలో కాని, ఏ వ్యవహారంలో కాని చిన్న పొరపాటు చేస్తే మొదటికి వచ్చేస్తారు. అలాగే అశ్రద్ధగా వ్యవహరించినా మీరు ఎన్నో సంవత్సరాలు ధ్యానం చేసి సంపాదించిన శక్తి అంతా కోల్పోవడమే కాదు మీరు చేసింది అంతా వృధా అయిపోతుంది. అందుకేగురువు యొక్క సహాయం చాలా అవసరం అని మెహర్ బాబా వారు అన్నా రు.

నేను మాస్టర్ ట్రైనింగ్ క్లాసులో మనం సంపాదించుకున్న శక్తి కోల్పోకుండా ఉండాలంటే ఏమిచేయాలో ఒక రోజు రోజంతా ఎన్నో విషయాలు చెప్పాను. మనం ఎదగడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాము, కాని సృష్టిలో వున్న ఏర్పాట్ల వల్ల మనం వెనక్కి లాగబడుతూ వుంటాం. అందుచేత ఎంత ఎదుగుదాము అనుకున్నా మళ్ళీ మళ్ళీ వెనక్కి లాగబడుతూ వుంటాము.

అందుచేత మోక్షం అంటే వూరికే రాదు. కారణం మోక్షం అంటే దైవ స్థితి పొందడం, అంటే మానవుడు మాధవుడిగా కావడం. అందుచేత ఇప్పుడు మనం చేసే ప్రయత్నం మాధవుడు అవ్వడానికే. మరి మాధవుడు అవ్వాలి అంటే అంత తేలికా? ఎన్ని ఆటంకాలు, ఎన్ని అవరోధాలు, ఎన్ని పరీక్షలు ఎదుర్కోవాలి?

అంతేకాదు ఈ ప్రయత్నం చేసే వాళ్ళకి కష్టాలు కూడా ఎక్కువే వుంటాయి. మీరు అనుకోవచ్చు మాకేమిటి ఇన్ని కష్టాలు? అని. చాలా

మంది ధ్యానం చేస్తే ఏమి ఉండవు అని అనుకుంటారు.

అందుకే పత్రి గారు **"కష్టాలు, నష్టాలు, అవమానాలు ఆధ్యాత్మిక ఎదుగుదలకి సోపానాలు"** అని చెప్పారు. అలా కష్టాల నుంచి కూడా ఎన్నో నేర్చుకుంటారు, మీ శక్తిని రుజువు చేసుకుంటారు.

మీరు అనుకోవచ్చు నాకు, మా మేడంకి ఏమి లేవేమోనని. కాని నాకు, మేడంకి ఎన్నో పరీక్షలు వచ్చాయి. కానీ అవన్నీ మేము తట్టుకున్నాము, అధిగమించాము కానీ ఈ మార్గం నుంచి వెనక్కి తగ్గలేదు.

నా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు చెప్తున్నాను. నేను ధ్యానం క్లాస్ కోసం బెంగళూరు నుంచి మైసూరు వెళ్తూ బెంగళూరులో బస్సు ఎక్కుదామని రోడ్డు దాటబోయాను, ఏంటో తెలియదు ఆరోజు మాయ కమ్మినట్టు కమ్మి ఒక కారు నన్ను గుద్దేసింది. నేను పడిపోయాను మొత్తం తల నుదుటి భాగం అంతా చిట్లిపోయింది, విపరీతమైన రక్తం కారింది. అప్పుడు అలా పడిపోయిన వాడిని అక్కడ ఉన్న వాళ్లు ఆ పక్కనే వున్న హాస్పిటల్లో జాయిన్ చేశారు. అప్పుడు కొంచెం స్పృహ ఉంది. నా జేబులో ఫోను ఉంది మేడంకి ఫోన్ చేయించాను.

అప్పుడు మేడం వెనక్కి వచ్చారు. ఈలోపులో అక్కడ పెద్ద డాక్టర్ లేడు, చిన్న డాక్టర్ ఎవరో ఉంటే నా వల్లకాదు అని పెద్ద డాక్టర్ని తీసుకువచ్చాడు. ఆయన కుడి కన్ను కనుబొమ్మల దగ్గర కుట్లు కుట్టాడు, చూపు కష్టమన్నాడు, రెండు నెలలు పడుతుంది అన్నాడు. మేడం వచ్చి తెలిసిన వాళ్ళకి ఫోన్ చేస్తే, వాళ్ళు వచ్చి వాళ్ల ఇంటికి తీసుకు వెళ్లారు.

మూడోరోజు భీమవరం వచ్చేసాము. విచిత్రం ఏమిటి అంటే వారానికే నేను రికవరీ అయ్యాను, హైదరాబాదులో క్లాసుకు కూడా వెళ్లాను.

తర్వాత ఇంకొకసారి నాకు హార్ట్ స్ట్రోక్ వచ్చింది. మా పిల్లలు కంగారు పడ్డారు. మరి పత్రిగారేమో మందులు వాడకూడదు అంటారు

కదా? అందుచేత ధ్యానం చేస్తే తగ్గిపోతుందిలే అని కొంచెం మొండికేశాను. అప్పుడు మా మేడం పత్రి గారికి చెప్పి ఆయన చేత  వెళ్ళు పర్లేదులే అని చెప్పించింది.

అప్పుడు వెళ్ళి ఆపరేషన్ చేయించుకున్నాను. ఒక రకంగా మూడు రోజులు నరకం అనుభవించాను. మొత్తం గుండెదగ్గర ఓపెన్ చేసి, బోన్స్ కట్ చేసి బైపాస్ చేసి  మళ్ళా కుట్టడం అంటే ఎంత పెయిన్ ఉంటుంది? కాని తరువాత  పదిరోజుల లోపే పత్రిగారింటికి వెళ్లాను. పత్రిగారు అప్పుడే వచ్చేసావా? అన్నారు. అలా దాంట్లో నుంచి బయటపడ్డాను.

తర్వాత ఇంకోసారి  బ్లడ్ సర్క్యులేషన్ సరిగ్గా జరగక బ్రెయిన్ కి బ్లడ్ సరిగ్గా వెళ్ళలేదు. అక్కడ కొన్ని నరాలు  స్టక్ అయ్యాయి. అప్పుడు లెఫ్ట్ పార్ట్ మూతి వంకర తిరిగిపోయింది,  మాట సరిగ్గా రాలేదు. డాక్టర్ దగ్గరికి వెళ్తే ఇది చాలా ప్రమాదం నువ్వు వెంటనే హాస్పిటల్ లో జాయిన్ అవ్వు అన్నారు. అక్కడ ఏదో దానికి సంబంధించిన ఇంజక్షన్ ఇస్తే రెండు మూడు రోజులలో రికవరీ అయ్యింది.

తర్వాత ఇంకొకసారి నాకు భీమవరం క్లాసులోనే  కాలు గోరు లేచిపోయింది. అయినా కట్టు కట్టించుకొని 3 రోజుల క్లాసు పూర్తి చేశాను. ఈ మధ్యనే కాలు మడతపడి బోను చిట్లింది. డాక్టరు కట్టు కట్టి 20 రోజులు మంచంమీదే ఉండాలన్నారు. కాని ఎత్తుకుని తీసుకు వెళితే క్లాసులు చెప్పాను. అలా ఒక్క ఇన్సిడెంట్ కాదండి చాలా ఇన్సిడెంట్లు జరిగాయి.

చాలామంది నాకు ఏమీ లేవు  అనుకుంటారు. కాని ఎవరికైనా ఉంటాయి. అంతేకాదు  ఈ వయసులో తిరగడం ఏమిటి? రెస్ట్ తీసుకోవచ్చు కదా? అని పిల్లలు అంటారు. సహాయంగా ఓ మనిషిని కూడా పెట్టుకుని తిరుగు అని వాళ్లు చెప్పడం జరిగింది. వారు చెప్పడమే కానీ నా పని నాదే. నేను ఏమనుకుంటానంటే? భూమి మీద మనం చేయవలసిన పని

ఉంటే వుంటాం, లేకపోతే నిమిషాల్లో వెళ్ళిపోతాం. అందుచేత చెయ్యవలసిన పని మటుకు ఆపకూడదనే నా ఉద్దేశం.

ఇలా నా జీవితంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. ఇవన్నీ ఈ మార్గంలోకి వచ్చిన తర్వాతనే. చాలామంది ఇందులోకి వస్తే ఏమి వుండవు అంటారు కదా? మరి ఇవన్నీ ఏమిటి? అంటారు.

నాకే కాదు ఇందులోకి వచ్చిన ప్రారంభంలోనే మా మేడంకి ఫైర్ ఆక్సిడెంట్ అయ్యింది. తగ్గడానికి 6 మాసాలు పట్టింది. ఈ విషయం అందరికీ తెలుసు. తర్వాత మేడం వాళ్ళ పుట్టింటికి వెస్ట్ బెంగాల్ వెళ్ళింది. ట్రైన్ దిగుతూ... ట్రైన్ కి ప్లాట్ ఫారంకి మధ్యలో కింద పడిపోయింది. వాళ్ళ బ్రదర్స్ వాళ్లు అక్కడే ఉన్నారు. అదృష్టం ఆరోజు ట్రైన్ కాసేపు ఆగింది. మేడంని కింద నుండి పైకి తీసి వాళ్ల ఇంటికి తీసుకువెళ్లారు . డాక్టర్ కు చూపిస్తే వెన్ను పూస దగ్గర కొంచెం జాయింట్ తప్పింది అన్నారు. రెండునెలలు పడుతుంది అన్నారు. కాని నెలకే రికవరీ అయింది. అప్పుడే నా హార్ట్ ఎటాక్ న్యూస్ తెలిసింది. మేడం వెంటనే బయలుదేరి హైదరాబాద్ వచ్చింది.

అంతేకాదు మేడంకి ఎన్నో సార్లు నడవలేక కాళ్లు పనిచేయక ఇబ్బందులు పడింది. కొన్నిసార్లు నడవలేక మంచం మీదే వుండవలసి వచ్చింది. అయినా సరే ఏ మాత్రం ఓపిక వున్నా క్లాసులకు వెళ్ళడం మానలేదు అలాగే వెళ్ళేది. పిల్లలు రెస్ట్ తీసుకోమన్నా మేడం రెస్ట్ తీసుకోదు. మనం చెయ్యడానికి వచ్చాం, చెయ్యాలి అనేది. మేడం నమ్మకం ఏమిటంటే? అంత ఫైర్ యాక్సిడెంట్ లో నుంచి బయటపడ్డాను అంటే ప్రకృతి నన్ను భూమి మీద ఉంచినట్టే, అంటే నేను చెయ్యవలసిన పనేదో ఉంది అనేకదా? అందుచేత ఆ పని నేను చెయ్యాలి అంటుంది.

ఆమె ఇంకా ఎంతో మందికి జ్ఞానాన్ని అందించవలసిన బాధ్యత

నాకుఉంది, అందుచేత నేను ఇంట్లో కూర్చుంటే ఎలా? అంటుంది. ఆమెకు అదే నమ్మకం. అందుచేత ఆ పని చెయ్యకుండా ఆవిడ ఉండదు.

ఇవన్నీ ఎందుకు చెప్తున్నానంటే? ఎవరైనా సరే ఆధ్యాత్మిక మార్గంలోకి అంటే చివరి జన్మలలోకి వచ్చినప్పుడు అలాగే కష్టపడతారు. మనం అంతా చివరి చివరి జన్మలలో ఉన్నామని గుర్తుపెట్టుకోండి. అందుచేత కొన్ని పరీక్షలు, ఆటంకాలు, అవరోధాలు ఉంటాయి. అంతేకాదు చివరి జన్మలలోకి వచ్చినవాళ్లు చేసిన కర్మలు ఆ జన్మలోనే క్లియర్ చేసుకుంటారు. అందుచేత కష్టాలు ఎక్కువే ఉంటాయి.

మనం కష్టాలు అనుకుంటే జన్మలు పెరుగుతాయి. అవి నాకు వచ్చిన పరీక్షలు అనుకోండి ధైర్యంగా ఎదుర్కొంటారు. ఒక్కటే గుర్తు పెట్టుకోండి ఏ కష్టమైనా, ఏ రోగమైనా ఏదైనాసరే శాశ్వతం కాదు. కొన్ని రోజులు మీరు ఓపిక పడితే ఆటోమేటిక్ గా బయటపడతారు. చాలామంది మా కుటుంబంలోని వారికి కష్టం వచ్చింది, మా పిల్లలకు వచ్చింది అని బాధపడతారు. కానీ ఎవరు చేసుకున్నది వారే అనుభవించాలి, అనుభవిస్తారు కూడా. కాని మమకారం ఉన్నవారు ఏడుస్తూ కూర్చుంటారు, మమకారం లేనివారు వారికి కావలసిన సాయం చేస్తారు, సేవ చేస్తారు, అంతేకాని ఏడవరు.

అందుచేత గురువు అన్నవాడు ఈ విషయాలన్నీ బోధిస్తూ వారియొక్క ఆధ్యాత్మిక ప్రయాణం సురక్షితంగా ఉండేటట్లు చేస్తాడు. అంతేకాదు మీరు గమ్యం చేరడానికి తీసుకునే కాలవ్యవధిని తగ్గించడానికి కూడా తోడ్పడతాడు అని బాబా అన్నారు. అంటే ఇంకా మీరు 50 జన్మలు తీసుకోవాలనుకోండి? 10 జన్మలలోనే మీ లక్ష్యం చేరుకునేటట్టు గురువు చేస్తాడు. మీరు పొరపాట్లు చేయకుండా, తప్పులు చేయకుండా మీ ప్రయాణాన్ని కొనసాగిస్తే మీ జన్మలన్నీ తగ్గిపోతాయి. అంతేకాదు 50

జన్మలలో నేర్చుకోవాల్సింది ఈ జన్మలోనే నేర్చుకుంటే ఇంక నేర్చుకోవాల్సింది ఏముంటుంది? దానికి ఇంకా జన్మలెందుకు? అందుచేత గురువు ఆరకంగా కాలవ్యవధిని అంటే జన్మలు తగ్గించడానికి తోడ్పడతాడు. అందుచేత గురువు యొక్క సహాయం చాలా అవసరం అని మెహర్ బాబా వారు చెప్పడం జరిగింది.

మెహర్ బాబా ఇంకా ఏం చెప్పారంటే **"సాధకుడు స్వతంత్రమైన తన అన్వేషణ ద్వారా ఆధ్యాత్మిక మార్గంలో చాలా దూరం ప్రయాణం చేయవచ్చు, కాని గురువు యొక్క సహాయం లేకుండా అతడు ఆరవ భూమికను దాటడం అసాధ్యం" అన్నారు.** అంతేకాదు **"మధ్యంతర భూమికలలో కూడా మార్గంలో చిక్కుకొని పోవచ్చు. కాని గురువు అలా చిక్కుకొని పోకుండా చేసి ఆధ్యాత్మిక మార్గమంతా నిండి ఉన్న పతనాల నుండి ప్రమాదాల నుండి గురువు సాధకుని రక్షిస్తాడు".** అందుచేత గురువు యొక్క సహాయం సాధకులకు మిక్కిలి విలువైనదని మెహర్ బాబా వారు చెప్పారు.

దీని గురించి కొంచెం వివరించుకుందాం. సాధకుడు స్వతంత్రమైన తన అన్వేషణ ద్వారా చాలా దూరం ప్రయాణం చేయవచ్చు అన్నారు అంటే? ఎవరి సహాయం లేకుండా సాధకుడు ప్రయాణం చేయవచ్చు కానీ ఆరవ భూమికను దాటడం అసాధ్యం అన్నారు. అంటే ఆధ్యాత్మిక ప్రయాణంలో పురోగతి సాధించడమన్నది చాలా కష్టం అన్నారు. ఈ సందర్భంగా నా జీవితంలో జరిగినదాని గురించి చెప్తున్నాను.

నాకు పత్రి గారి పరిచయం కాకముందు భగవద్గీతలో కొన్ని శ్లోకాలు చదవడానికే మూడు నాలుగు రోజులు పట్టింది, కాని ఏమీ అర్థం కాలేదు. అప్పుడు మన వల్లకాదులే అని చెప్పి వదిలేసాను.

కానీ పత్రి గారి పరిచయం అయ్యాక, ఆయన చెప్పిన ధ్యానం చేశాక నేను భగవద్గీత మీద రెండు పుస్తకాలు వ్రాయడం జరిగింది. అప్పుడు గురువు యొక్క ఆవశ్యకత ఏమిటో అర్థమయ్యింది. అంతేకాదు పత్రి గారు పరిచయం కాకముందు నాకు ఏమీ తెలియదు కాని ఇప్పుడు ఎన్నో విషయాలు చెప్పగలుగుతున్నాను.

పత్రిగారు పరిచయ కాకముదు నేను పుస్తకాలు వ్రాయలేదు. కానీ ఇప్పుడు 45 పుస్తకాలు వరకు వ్రాసాను. అలాగే వేల కొద్దీ వీడియోల ద్వారా సందేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్నో గ్రామాలలో, పట్టణాలలో, రాష్ట్రాలలో, దేశాలలో కూడా సందేశాలు ఇవ్వడం జరిగింది. ఇదంతా పత్రి గారు పరిచయం తర్వాతే చేయగలిగాను.

అంతేకాదు పత్రిగారు పరిచయం అయిన కొన్ని సంవత్సరాలకు ఆయన నుంచి నేనేమీ నేర్చుకున్నాను అని ఆలోచించాను. ఆలోచించడమే కాదు వ్రాయడం మొదలు పెట్టాను. ఆశ్చర్యం అంతకుముందు నాకు అస్సలు తెలియనివి, ఆయన దగ్గర నేను నేర్చుకున్నవి, అవగాహన చేసుకుని ఆచరిస్తున్నవి ఎన్నో విషయాలు వ్రాయడం జరిగింది.

అప్పుడు అనిపించింది ఆయన లేకపోతే నా పరిస్థితి ఏమిటి అని? ఆయన గైడెన్స్ లేకపోతే నేను ఎంత అజ్ఞానంలో ఉండేవాడినో అర్థమైంది.

ఆయన ద్వారా నేను ఎన్నో విషయాలు తెలుసుకోగలిగాను. ఆయనతో ప్రయాణం చేసినప్పుడు, ఆయనతో ఉన్నప్పుడు ఆయన నాలో ఉన్న ఎన్నో తప్పులు సరిచేశారు. ఆయన లేకపోతే ఆ తప్పులు అలా చేస్తూనే ఉండేవాడిని. అంతేకాదు ఆయన ద్వారా ఎన్నో మెళుకువలు, ఎన్నో సూక్ష్మాలు  తెలుసుకున్నాను. అవన్నీ మనల్ని మనం సరి చేసుకోవడానికి,  మనం ఆధ్యాత్మికంగా ఎదగడానికి, దుఃఖం నుంచి

బయటపడడానికి చాలా ఉపయోగపడ్డాయి. అలాంటివి తప్పనిసరిగా అందరికీ అవసరమే!

అందుకే మెహర్ బాబా వారు గురువుయొక్క సహాయం అవసరమని చెప్పారు. ఎవరికివాళ్లు ఆధ్యాత్మికంగా సొంతంగా ప్రయాణం చేయవచ్చు కాని సరైన గైడెన్స్ లేకపోతే అంటే సరైన గురువు లేకపోతే తప్పు దారిపట్టి జీవితం వృధా అయిపోతుంది.

కొంతమంది లాభాల కోసం, కష్టాల కోసం, కోరికల కోసం రకరకాల గురువులను ఆశ్రయిస్తారు. గురువులు కూడా వారికి తగ్గట్టుగానే దొరుకుతారు. అలాంటి వారికి జ్ఞానం రాదు, ఆధ్యాత్మికంగా ఎదగలేరు. వారి జీవితం అలాగే పూర్తి అయిపోతుంది. కాని జ్ఞానం కోసం గురువుని ఆశ్రయించిన వాళ్లు సరైన గురువుని పట్టుకుని జ్ఞానాన్ని పొందుతారు, ఆధ్యాత్మిక మార్గంలో ఎంతో గొప్ప స్థితికి ఎదుగుతారు. ఎక్కడా అవరోధాలు, ఆటంకాలు లేకుండా అలా ఎదుగుతూనే ఉంటారు, జ్ఞానాన్ని బాగా పెంచుకోగలుగుతారు. కారణం సరైన గురువు యొక్క సహాయమే!

## మెహర్ బాబా ఏమన్నారంటే?

**"స్వతంత్రంగా తన అన్వేషణ ద్వారా సాధకుడు చాలా దూరం ప్రయాణం చేయవచ్చు, కానీ గురువు యొక్క సహాయం లేకుండా అతడు ఆరవ భూమికను దాటడం అసాధ్యం అని చెప్పారు".**

ఇక్కడ ఆరవ భూమిక అంటే ఏమిటి? అనే సందేహం మనకి రావచ్చు! మరి ఆరవ భూమిక అంటే ఏమిటో మనం తెలుసుకుందాం.

పత్రి గారు మనకి సప్త జ్ఞాన భూమికలు అంటే ఏడు భూమికల గురించి చెప్పడం జరిగింది. మనం చేసే ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో అంటే ఆత్మ ప్రయాణంలో మధ్యంతర భూమికలలో కూడా చిక్కుకుపోవచ్చు

అని బాబా చెప్పారు.

కానీ మెహర్‌బాబా ఇంకా ఏమన్నారంటే? **"గురువు సాధకుని అలా చిక్కుకొని పోకుండా చేసి, ఆధ్యాత్మిక మార్గంలో నిండి ఉన్న పతనాల నుండి, ప్రమాదాల నుండి సాధకుని రక్షిస్తాడని చెప్పారు".** కారణం ఆ మార్గంలో ఎలాంటి ప్రమాదాలు ఉన్నాయి? ఎలాంటి పతనాలు ఉంటాయి? అన్నది గురువుకు బాగా తెలుసు కాబట్టి... వాటి నుంచి సాధకుని రక్షిస్తాడు కాబట్టి.

అందుచేత గురువు యొక్క సహాయం సాధకులకు మిక్కిలి విలువైనదని చెప్పడం జరిగింది.

ఈ ఆధ్యాత్మిక మార్గం అంటే జ్ఞానమార్గం అంత తేలికైనది కాదు, ఒకరకంగా ముళ్ళబాట లాంటిది. ఈ మార్గంలో ప్రయాణించడం అంత సామాన్యమైనది కాదు. అందుకే ఈ ధ్యానమార్గంలో ఎంతమంది నిలబడగలుగుతున్నారు? ఎంతమంది కొనసాగగలుగు తున్నారు?

అందుకే ఎక్కడో అక్కడ ఏదో ఒక ఇబ్బంది కలుగుతూనే ఉంటుంది. సంసారంలోనో, కుటుంబంలోనో అంటే భార్యవల్లో, భర్తవల్లో లేక ఆర్థికంగానో! లేకపోతే శారీరకపరంగానో అవరోధాలు, ఆటంకాలు వస్తూనే ఉంటాయి. అందువల్ల ఆధ్యాత్మిక మార్గంలో కొనసాగడం చాలా కష్టమవుతూ వుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మనల్ని కాపాడగలిగేవాడు గురువు ఒక్కడే.

"ధ్యానం ద్వారానే జ్ఞానం" అని పత్రి గారు చెప్తారు. మరి ఊరికే ఉదయాన్నే లేచి గంటలు గంటలు ధ్యానంలో కూర్చుంటే జ్ఞానం వచ్చేస్తుందా? అంటే రాదు కదా?

అసలు చాలామందికి ధ్యానం ఎందుకు చేస్తున్నారో కూడా తెలియదు. అలా సంవత్సరాల తరబడి చేసినవారిని.... నాయనా నువ్వు ధ్యానం చేస్తున్నావు కదా? నీకు జ్ఞానం ఏమైనా పెరిగిందా? అసలు జ్ఞానం

అంటే ఏమిటి? జ్ఞానం పెరిగితే నీ ప్రవర్తన ఎలా ఉండాలి? అని కొన్ని ప్రశ్నలు వేస్తే తెల్లమొహం వేస్తారు.

ఇప్పుడు గుడాకేశ అంటూ రాత్రంతా మేలుకొని ఉంటున్నారు. కానీ ఆలోచించండి? గుడాకేశుడు అయినటువంటి అర్జునుడు కూడా యుద్ధం మొదలు కాకుండానే దుఃఖితుడై ఆయుధాలు అన్నీ వదిలేసి కృష్ణుడి పాదాల మీద పడ్డాడు కదా? మరి గుడాకేశుడే అలా ఏడుస్తున్నాడు అంటే దుఃఖం పోలేదనే కదా అర్థం?

ఎందుచేతనంటే? గుడాకేశుడు అయినటువంటి అర్జునుడు అజ్ఞాని, కృష్ణుడు బ్రహ్మజ్ఞాని. అంటే జ్ఞాని అయిన కృష్ణుడే గొప్పవాడని మనకి అర్థమవుతుంది.

అంతేకాదు శ్రీ కృష్ణుడు ఎంత గీతాబోధ చేసినా యుద్ధం మధ్యలో అభిమన్యుడు చనిపోతే గుడాకేశుడు విలవిలా ఏడ్చేసాడు. అప్పుడు మరల జ్ఞాని అయిన శ్రీకృష్ణుడు ఓదార్చవలసి వచ్చింది. దీనిని బట్టి గుడాకేశుడు కంటే జ్ఞానే గొప్పవాడని మనకు అర్థమవుతుంది.

అంతేకాదు శ్రీ కృష్ణులవారు గుడాకేశుడైనటువంటి అర్జునుడిని యోగి అవ్వమని బోధించడం జరిగింది. కారణం అందరికంటే యోగి గొప్పవాడు కాబట్టి. అంటే గుడాకేశుడు కంటే యోగి గొప్పవాడనేగా అర్థం.

అందుచేత గుర్తుంచుకోండి ఊరికే ధ్యానం చేసినంత మాత్రాన సరిపోదు, రాత్రి అంతా మేలుకొని ఉన్నంత మాత్రాన కూడా సరిపోదు అని తెలుసుకోవాలి.

చూడండి మొక్క ఎదగాలి అంటే అన్నీ ఉండాలి. నీరు ఉండాలి, కలుపు ఉండకూడదు, దానికి సరిపడ మోతాదులో కాస్తమందు వేయాలి, ఎరువు వేయాలి, దానికి తగ్గ ఎండ తగులుతూ ఉండాలి. ఇవన్నీ సమపాళ్లలో ఉంటేనే ఆ మొక్క బాగా ఏపుగా ఎదుగుతూ వుంటుంది. ఏదో ఒక్కటే

వుంటే  సరిపోదు. అలాగే జ్ఞానం వృద్ధి కావాలన్నా అన్నీ ఉండాలి ఏదో ఒక్కటి ఎక్కువ చేసేసాను అంటే లాభం లేదు.

అందుచేత ఆధ్యాత్మిక మార్గం అంటే పూలబాట కాదండి. అందుచేత ఈ ధ్యానానికి, జ్ఞానానికి మధ్యలో ఎన్ని ఉన్నాయో!  ఎన్ని ఆటంకాలు వుంటాయో! ఎన్ని పరీక్షలు వుంటాయో! ఎన్ని అవరోధాలు వుంటాయో! మనం ఎన్నిటిని దాటుకెళ్లాలో! తెలుసుకోవాలి. చూస్తే అబ్బా ఇంత కష్టమా అనిపిస్తుంది. ఎందుచేతనంటే?  కష్టం కాకపోతే ప్రతి ఒక్కడు బ్రహ్మజ్ఞాని అయిపోడు.

అందుచేత ఒక కృష్ణుడు అవ్వాలంటే అంత తేలికా? ఒక బుద్ధుడు అవ్వాలంటే అంత తేలికా? ఓ జీసస్ అవ్వాలంటే అంత తేలికా? ఎంత కఠోరమైన దీక్ష ఉండాలి? ఎంత కష్టపడాలి?

ఈ ఆధ్యాత్మిక మార్గంలో ఎదగాలి అనుకునేవాళ్లకి ప్రకృతి పరీక్షలు పెడుతుంది. ఎందుచేతనంటే  ఎదగడం అంటే  దైవంగా అవ్వడానికి చేసే ప్రయత్నం. అంటే మానవుడు మాధవుడిగా అవ్వడం. అది అంత తేలికైన విషయం కాదు.

ఆ ప్రయత్నం దీక్షగా చేసేటప్పుడు ఎవరికైనా శక్తులు, సిద్ధులు లాంటివన్నీ ఇవ్వబడతాయి. అలాంటివి వచ్చినప్పుడు వారిలో అహంకారం పెరిగి పోతుంది. వాటిని ప్రదర్శిస్తూ జనాలని మోసగించడం, గర్వం ప్రదర్శించడం, తన శక్తులచే వారిని వశం చేసుకోవడానికి చూడటం. తాను గొప్పవాడు అవ్వాలని ప్రయత్నం చేయడం లాంటివెన్నో చేస్తారు. అలాంటి టైంలో మళ్లీ పతనం అయిపోతారు.

చూడండి మూడోకన్ను, సూక్ష్మ శరీర యానం, గత జన్మలు చూసుకోవడం  అన్నీ కూడా వీడికి పరీక్షలు లాంటివే. ప్రకృతిలో వాడు చేసే సాధనకి పరీక్ష పెట్టడానికే ఇలాంటివి కొన్ని ఇవ్వబడతాయి. అవి

వచ్చినప్పుడు తెలివైనవాడు ఏం చేస్తాడంటే వాటిని తన జ్ఞానాన్ని ఇంకా పెంచుకోవడానికి ఉపయోగించుకుంటాడు. అంతేకాని తనకు ఇవ్వబడిన శక్తులు గొప్పల కోసం ప్రదర్శించడు. అలా చేస్తే ఇవ్వబడినవి వెనక్కి తీసుకోబడటమే కాదు పతనం కూడా అయిపోతాడు.

గుర్తుపెట్టుకోండి నిజంగా మీకు ఏవైనా అటువంటిశక్తులు కాని, సిద్ధులు కాని ఏమైనా వచ్చినా, ఎటువంటిపరిస్థితుల్లో ఎవ్వరికి చెప్పకండి, వచ్చినా లేనట్టుగా ఉండండి. అవన్నీ చాలా ప్రారంభ స్థితిలో వచ్చేవి, మీరు పరాకాష్ట అనుకుంటారు. నేను చాలా గొప్ప స్థితికి వెళ్ళి పోయానని అనుకుంటారు. అలా ఏదో చిన్న శక్తి వచ్చినంత మాత్రాన, ఏదో ఒక గత జన్మ చూసుకున్నంత మాత్రాన, ఏదో కొద్దిగా తెలిసినంత మాత్రాన నువ్వు ఏమి గొప్పవాడివి అయిపోయినట్టు కాదు?

నీకు ఏవేవో కనిపించాయి, కొద్దిగా మూడోకన్ను తెరుచుకుందని గొప్పలు చెప్పు కోవడం ఎందుకు ? కొంతమందికి జరగబోయేవి తెలుస్తాయి, జరిగేది ఎలాగూ జరుగుతుంది. వీడు వాడికి చెప్పినా కూడా జరిగేది ఆగదు, కాని వీడు చెబితే కనుక మరల ఆ శక్తి కోల్పోతాడు.

అలాగే ఎదుటివాడు ఏమనుకుంటున్నాడో వీడికి తెలుస్తుంది.కానీ తెలిసినా తెలియనట్టుగా ఉండాలి. చూసినా చూడనట్టుగా ఉండాలి. విన్నా విననట్టుగా ఉండాలి. ఇదే నేను పత్రి గారి దగ్గర గమనించాను.

కొంతమందికి శక్తి బాగా పెరిగితే ఇతరులకు రోగాలు తగ్గించడం లాంటివి చేస్తూ ఉంటారు. అదికూడా తప్పే. ఇలా ఆ గురువు యొక్క సహాయం లేకపోతే ఇలాంటి విషయాలవల్ల పతనం అయిపోతారు.

ఎందుచేతనంటే? అటువంటి శక్తిరావడం, అటువంటి అనుభవాలు రావడం, అటువంటి సిద్ధులు రావడం ఆషామాషి కాదు. ఎన్నో సంవత్సరాల కృషి చేస్తే, ఎన్నో జన్మలు కృషిచేస్తే ఆ స్థితికి వస్తారు. మళ్లీ దాన్ని ఎలా

ఉపయోగించుకోవాలో తెలియక వాటిని ప్రదర్శిస్తే మొత్తం పతనం అయిపోవడమే కాదు. చాలా జన్మలు వెనక్కి వెళ్తారు. అన్ని సంవత్సరాలు చేసిన సాధనా ఫలితం అంతా కోల్పోతారు. నేను ఎప్పుడూ అదేచెబుతూ ఉంటాను. సాధన చేయడం గొప్ప కాదు, సాధన చేయడం ద్వారా సంపాదించుకున్నది నిలబెట్టుకోవడం అన్నదే గొప్ప అంటాను.

అలాగే వీటన్నిటిని అధిగమించి పైకి వెళ్ళినప్పుడు మూడు రకాల పరీక్షలు వస్తాయి.

1) కీర్తి

2) కాంత

3) కనకం.

**1. కీర్తి:-** కీర్తి అంటే పేరు. వాడికిఅవార్డులు వస్తాయి, రివార్డులు వస్తాయి లేకపోతే అంతా పొగుడుతూ ఉంటారు. వాడిదగ్గర ఉన్నటువంటి కొద్దిపాటి జ్ఞానం చూసి,వాడికి కార్పెట్లు వేసి పూలు చల్లుతూ తీసుకెళ్తారు. వాడికి బిరుదులు ఇస్తారు. దండలు వేస్తారు ఆకాశానికి ఎత్తేస్తారు .అబ్బో ఇంతమంది నేనంటే ఎగబడుతున్నారు అని వాడిలో అహంకారం పెరిగిందా ఠపీమని పడిపోతాడు, వాడిపని అయిపోతుంది .

**2) కాంత :-** పురుషులకు ఆధ్యాత్మికంగా శక్తులు వస్తూ ఉంటే వాడికి తెలియకుండానే స్త్రీలు ఎగబడుతుంటారు, వాడిమీద పడుతూ ఉంటారు. ఏ మాత్రం వాడిలో బలహీనత ఉన్నా అక్కడ పడిపోతాడు. అదే స్త్రీలు అయితే పురుషులు ఎగబడతారు. ఆవిడలో ఏమాత్రం బలహీనత ఉన్నా ఆవిడ పతనం అయిపోతుంది.

**3) కనకం :-** కనకం అంటే డబ్బు. ఈ బలహీనత కూడా చాలా మందిలో ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో వచ్చిన వాళ్లని చూస్తే ఏదో కొన్నాళ్లు మొదట్లో పట్టుదలగా చేసేస్తారు, కొంత శక్తి సంపాదిస్తారు. ఇంక అక్కడినుంచి

ఆర్థిక స్థితి పెంచుకోవడం మొదలు పెడతారు అదే గొప్ప అనుకుంటారు. అలా పతనం అయిన వాళ్ళు కూడా చాలామంది వున్నారు. మరి ఇలాంటి వాటి నుంచి మనం పతనం కాకుండా రక్షించేవాడే సద్గురువు.

ఏదో ఊరికే ధ్యానం చేయడం ఒక్కటే ప్రధానం కాదు. ఎన్ని నియమాలు పాటించాలి? మీరు ఎదుగుతూ ఉంటే ఎన్ని రకాల సమస్యలు, పరీక్షలు వస్తాయి? అవి కాకుండా కుటుంబంలో ఇబ్బందులు, గొడవలు, సహకారం లేకపోవడం ఇలా ఎన్ని రకాలు? అందుచేత ఎన్ని వచ్చినా కూడా మన పట్టుదల వదలకుండా ఉంటే మరుజన్మ అన్నది అనుకూలమైన జన్మ మనం పొందగలుగుతాం, తేలికగా మన లక్ష్యాన్ని సాధిస్తాము .

అందుకే మెహర్ బాబా చెప్పారు **"ఆధ్యాత్మిక మార్గంలో ఏదో ఒక్క భూమికలో కాదు, అన్ని భూమికలలో కూడా ఆ పతనాల నుండి పడి పోకుండా, గురువు సాధకుని రక్షిస్తాడు"** అన్నారు.

ఈ ఆధ్యాత్మిక మార్గంలో జ్ఞానాన్ని పెంచుకోవాలన్నా, ఆ జ్ఞానం పొందే మార్గంలో తొందరగా గమ్యాన్ని చేరుకోవాలన్నా గురువు యొక్క సహాయం ఎంతైనా అవసరం అని మెహర్ బాబా వారు చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే? **"గురువు మన ఆధ్యాత్మిక ప్రయాణం నిర్ధుష్టంగాను, సురక్షితంగాను ఉండేటట్లు చేస్తాడు అన్నారు"**. అంతేకాదు **"మనం మన గమ్యం చేరడానికి తీసుకునే కాలవ్యవధి ఎంతో తగ్గించడానికి ఆయన యొక్క సహాయం తోడ్పడుతుందని అన్నారు".**

ఇక్కడ కాల వ్యవధి అంటే గంట రెండు గంటలు, రోజు రెండు రోజులు, రెండు సంవత్సరాలే కాదు ఎన్నో జన్మలే తగ్గించుకోవచ్చు. గురువు యొక్క సహాయం అంత గొప్పది.

సాధకులు స్వతంత్రంగా ప్రయత్నం చేయవచ్చు . స్వయంగా ధ్యానం చేయవచ్చు, కొన్ని పుస్తకాలు చదవచ్చు కానీ గురువు యొక్క

సహాయం

లేకుండా ఆరవ భూమికను దాటడం అసాధ్యం అన్నారు మెహర్ బాబా.

అంతేకాదు **"సాధకుడు మధ్య భూమికలలో కూడా చిక్కుకుపోకుండా చేయడమే కాదు, ఆధ్యాత్మిక మార్గంలో ఎదురయ్యే ప్రమాదాల నుండి, పతనాల నుండి పడిపోకుండా గురువు సాధకుని రక్షిస్తాడు అన్నారు".** అందుచేత గురువు యొక్క సహాయం సాధకులకు చాలా చాలా విలువైనది అని చెప్పి మెహర్ బాబా వారు చెప్పడం జరిగింది.

ఆయన ఇంకా ఏం చెప్పారంటే ఈ ఆధ్యాత్మిక మార్గంలో మూడు దశలు ఉన్నాయని చెప్పారు. కబీరు మహాశయుడు ఈ మూడు దశలను అగ్నితో పోల్చి వర్ణిస్తాడు అని చెప్పడం జరిగింది. మొట్టమొదట పొగ మాత్రమే ఉంటుంది అగ్ని ఉండదన్నారు. తర్వాత పొగచే ఆవరించబడిన అగ్ని ఉంటుందన్నారు. చివరికి పొగ లేకుండా అగ్ని మాత్రమే వుంటుందన్నారు.

అంటే ఈ జ్ఞానాన్ని కబీర్ ఈ రకంగా మూడు అగ్ని దశలతో పోల్చారు.

అలాగే ఆధ్యాత్మిక మార్గం ప్రారంభ దశల్లో దట్టమైన అజ్ఞానంతో కప్పబడి వుంటారట. ఎవరైనా సరే ఈ మార్గంలో ప్రవేశించినప్పుడు అంటే అజ్ఞానంలో నుంచి ఈ జ్ఞాన మార్గంలోకి వచ్చినప్పుడు దట్టమైన అజ్ఞానంతో ఉంటాడన్నారు.

మధ్యలో ఏమవుతుందంటే గమ్యం గురించిన కలవరపాటుతో కూడిన దర్శనం ఉంటుంది. అంటేఅక్కడ కొంత జ్ఞానం వస్తుంది, ఇంకా కొంత అజ్ఞానం ఉంటుంది, గమ్యం గురించి కొంత ఆసక్తికూడా ఉంటుంది. చివరిదశకి వచ్చేసరికి లేశ మాత్రం కూడా భ్రాంతిలేని సత్యసాక్షాత్కారమే ఉంటుంది. అంటే పూర్ణజ్ఞాని అవుతాడు.

మధ్యలో కొంత అజ్ఞానము, కొంత జ్ఞానము కలిపి ఉంటుంది, చివరికి వచ్చేసరికి అజ్ఞానము పూర్తిగా పోయి పూర్ణజ్ఞానం పొందుతాడు. ఆ సత్యసాక్షాత్కారాన్ని పొందుతాడు అని తెలుసుకోవాలి. ఈ మార్గంలో అనేక రకాల భ్రాంతులు, భ్రమలు ఉంటాయి. ఒకటా రెండా, వందల వేల భ్రాంతులు వుంటాయి. అందుచేత మార్గంలోని అన్ని దశలను తెలిసి ఉండి వాటి ద్వారా తీసుకొని వెళ్లగలిగే గురువు యొక్క మార్గదర్శకం లేకుండా సాధకుడు ఎన్నటికీ సురక్షితంగా గమ్యం చేరలేడు అని తెలుసు కోవాలి.

ఇప్పుడు మనం చూస్తే కనుక ఈ ధ్యానమార్గంలో వచ్చినవారు చాలామంది ఈ భ్రమలు, భ్రాంతుల్లో పడిపోయారు. వీరు ఆ పుస్తకాలు ఈ పుస్తకాలు చదివి మీకు అది వస్తుంది ఇది వస్తుంది, మీరు అనుకుంటే అయిపోతుంది, మీరు ఏది ఊహించుకుంటే అది అయిపోతుంది, మీరు ఎవరిని రమ్మంటే వారు వస్తారు. షిరిడిబాబా అయినా వచ్చేస్తాడు, బాబాజీ అయినా వచ్చేస్తాడు, శివుడైన వస్తాడు, విష్ణువయినా వస్తాడు. నువ్వు ఏమనుకుంటే అది అయిపోతుంది. నీ నెత్తి మీద గోల్డెన్ పిరమిడ్ తయారయ్యింది అని అనుకోమంటే అది అయిపోతుంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే అనుకోకుండా కోట్లు వచ్చాయి అని అనుకో వచ్చేస్తాయి అంటారు. నీకు పిల్లలు లేకపోతే పిల్లలు పుట్టేశారు అనుకో! పిల్లలు పుట్టేస్తారు. ఇలా చెప్తున్నారు ఇప్పుడు. అలా అయిపోయినట్టు, వచ్చేసినట్టు భ్రాంతుల్లో, భ్రమల్లో పడిపోతున్నారు చాలామంది.

కానీ నిర్మొహమాటంగా, నిర్భయంగా అవన్నీ భ్రాంతులు, దాంట్లో పడకండి, మీ సమయాన్ని, జీవితాన్ని వేస్ట్ చేసుకోకండి అని మొహమాటం లేకుండా చెప్పగలిగిన వాడే సద్గురువు.

మన సొసైటీలో 80% నుంచి 90% వరకు అక్కడే చిక్కుకు

పోయారు. ఈ ధ్యానమార్గంలోకి, జ్ఞాన మార్గంలోకి వచ్చినా ధ్యానం అంటే ఏమిటో కూడా తెలుసుకోకుండా ఎవరు ఏది చెప్తే దాన్ని అనుసరిస్తున్నారు. వచ్చిన కారణం ఒకటి, వీరు అనుసరించేది ఇంకొకటి. అందుచేత చేసిందంతా వృధా అవుతుంది, పడిన కష్టమంతా వృధా అవుతుంది. అందుకే మెహర్ బాబా ఈ మార్గం అనేక రకాల భ్రాంతుల ద్వారా ఉంటుందని చెప్పారు.

అసలు ఈ జ్ఞానం అన్నది మానవ లక్ష్యం అయినటువంటి మోక్షం కోసం. కానీ ఆ లక్ష్యాన్ని మర్చిపోయి ఇప్పుడు ఈ భ్రాంతుల్లో పడిపోతున్నారు. కొంతమంది దేవుళ్ళు అయిపోయామనుకుంటున్నారు, కాని కొన్నాళ్లకి వాళ్ల బండారం బయటపడిపోతుంది.

ఏదో ఒకళ్ళకి, ఇద్దరికీ తగ్గినంత మాత్రాన వాడు దేవుడు ఎలా అయిపోతాడు? ఆ భ్రాంతిలో వున్నవారిని వాడు ఎన్నైనా చేస్తాడు. కంచంలో అన్నం కలిపిముద్దలు పెడతాడు, కొన్నాళ్ళు పోయాక ముద్దులే పెడతాడు. అమాయకులైన వారు అవన్నీ అదృష్టం అనుకుంటారు. అంతేకాదు కిందవేసి దొర్లిస్తాడు, డాన్సులు చేయిస్తాడు, కొంతమంది పాటలు పెట్టి ఉద్రూతలు ఊగిస్తారు. . ఆ భ్రాంతుల్లో ఉన్నప్పుడు అలా ఎన్నైనా చేయిస్తారు.

అలా చిక్కు పడిపోతే వాళ్ల జన్మంతా నష్టపోతారు. కాని ఆజన్మలో అలా చిక్కుకోకుండా ఈ జ్ఞానం కోసం ప్రయత్నిస్తే ఎంతో ఎదుగుతారు, పదిజన్మలలో సాధించవలసింది ఈ జన్మలో సాధిస్తారు. ఇంకా దీక్షగా చేస్తే 50 జన్మలలో సాధించవలసింది ఈ జన్మలోనే సాధించగలుగుతారు. అలా నష్టపోకుండా చేసేది సద్గురువు యొక్క సహాయం మాత్రమే! కారణం ఆ గురువుకి ఈ మార్గంలో అన్ని దశలు తెలిసిఉంటాయి కాబట్టి. అటువంటి గురువు లేకపోతే ఎప్పటికీ గమ్యం చేరలేరు అని మెహర్ బాబా చెప్పారు.

అందుచేత మనం ఈ దశల గురించి తెలుసుకుందాం. ఈ దశలనే

భూమికలు అంటారు. అవి ఎన్ని అంటే ఆ యోగులు, గొప్పవాళ్లు ఏడు రకాలుగా వర్ణించారు. వాటినే సప్తజ్ఞాన భూమికలు అంటారు. అవి మనం తెలుసుకుంటే ఇప్పుడు మనం ఏ భూమికలో ఉన్నాము? మనం ఏ భూమికకి చేరుకోవాలి? దానికి ఏం చేయాలి? ఇవన్నీ మనం తెలుసుకో గలుగుతాం. ఈ భూమికల గురించి పత్రి గారు కూడా చెప్పడం జరిగింది.

ఎంతోమంది చెప్పిన దానినుంచి ఏది అవసరమో అది పత్రి గారు మనకి ఇచ్చారు. నువ్వు ఒక స్థాయికి చేరుకుంటే నీకు ఎవరు చెప్పక్కర్లేదు, నువ్వే అన్ని తెలుసుకుంటావు, అందరికీబోధిస్తావు. సాధకుడు బోధకుడు అవుతాడు, అవ్వాలి కూడా.

కాని ఎవరైతే సరైన గురువుని పట్టుకోగలుగుతారో వారు అదృష్ట వంతులు. సరైన గురువు కొంచెం కఠినంగానే ఉంటాడు. వారు శిష్యుల ద్వారా పొందాల్సింది ఏమి ఉండదు. వారి పని ఏమిటి అంటే? తాను ఎదిగినట్టే అందరూ ఎదగాలన్నదే వారి ఆశయం. వారు ఏం చేసినా, ఏం చేయించినా లోక కళ్యాణానికే చేయిస్తారు. పత్రి గారు కూడా అలాగే చేయించారు. ఎవరైనా ఏది ఇచ్చినా తీసుకునేవారు కాదు. లోక కళ్యాణ కరమైన పనులకి ఖర్చు పెట్టించేవారు ఆయన. అందుకే ఆయన ఈ స్థాయికి వచ్చారు.

సద్గురువు ఆశయం ఒక్కటే తన లాంటి వాళ్ళని తయారుచేసి లోకంలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించాలి. గుర్తుపెట్టుకోండి ప్రస్తుతం లోకం పూర్తి అజ్ఞానంతో ఉంది, అసత్యంలో ఉంది. అందుకే అందరూ ఇంత దుఃఖంలో వున్నారు. అలా వున్న వాళ్లని సత్యమార్గంలోకి, ధర్మ మార్గంలోకి జ్ఞానమార్గంలోకి తీసుకురావాలి. అదే సద్గురువు యొక్క ఆశయం. పత్రీజీ కూడా అందరినీ సత్యంలో నడిపించదానికి ప్రయత్నించారు.

అందుచేత మనందరికీ కావలసింది జ్ఞానం, మన లక్ష్యం

పూర్ణజ్ఞానం పొందడం, పూర్ణాత్మ కావడం, సత్యలోకం చేరడం ఇదే మన ఆశయం. దానికి కొంచెం కష్టపడాలి. దానికి సద్గురువు యొక్క సాంగత్యం చాలా అవసరం. దారి తప్పినవారు మరల దారిలో పడడానికి సద్గురువు సాంగత్యం మనకిచాలా ఉపయోగపడుతుంది.

శంకరాచార్యుల వారు కూడా చెప్పారు కదా? "త్రిజగతి సజ్జన సంగతి రేఖ, భవతి భవార్ణున తరణే నౌక" అని.

అంటే మూడు లోకాలలో కూడా సజ్జన సాంగత్యం అంటే సత్యం గురించి చెప్పగలిగే వారి సాంగత్యం చాలా చాలా అవసరం అని చెప్పారు. అసలు ఉన్నదే సత్యం అది దొరికితే వాడి కంటే అదృష్టవంతుడు ఎవడు వుండలేడు.

అందుచేత భ్రమల్లో, భ్రాంతుల్లో పడకూడదు, తప్పుదారి పట్ట కూడదు, మాయలో పడకూడదు. ఈ జ్ఞాన మార్గంలో ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, పరీక్షలు ఉంటాయి అని చెప్పుకున్నాం కదా? ముఖ్యంగా కీర్తి, కాంత, కనకం లాంటి వాటిల్లో చిక్కుకుపోకూడదు.

దృష్టి లక్ష్యం మీదే ఉండాలి మిగతా వాటి మీద ఉండకూడదు. అప్పుడు ఎందుకు సాధించలేము? ఖచ్చితంగా సాధిస్తాము. అందుచేత మనం ఎన్నో నెలల నుంచి ఎన్నో తెలుసుకుంటున్నాం, ఎంతో సాధన చేస్తున్నాం, పుస్తకాలు చదువుతున్నాం, ఈ లోక కళ్యాణకరమైన సేవల్లో పాల్గొంటున్నాం. ఇప్పుడు మనం ఏ స్థాయిలో ఉన్నాము అన్నది తెలుసుకోవాలంటే? పత్రి గారు చెప్పినటువంటి సప్తజ్ఞాన భూమికలలో ఏ భూమికలో ఉన్నాం? ఏ స్థితిలో ఉన్నాం? ఏ గ్రేడ్‌లో ఉన్నామన్నది తెలుసు కోవాలి. తరువాత భూమికలోనికి ఎదగడానికి ప్రయత్నించాలి.

ఈ సాధనలోకి వచ్చినవాడు స్వతంత్రంగా తన సాధన తాను చేసుకోవచ్చు. చాలామంది అంటూ ఉంటారు నేను పొద్దున్న రెండు గంటలు

ధ్యానం చేస్తున్నానండి, సాయంత్రం రెండు గంటలు ధ్యానం చేస్తున్నానండి అంటారు. అలా చేసుకోవచ్చు కాని వాళ్లు కొద్దిపాటి జ్ఞానం కూడ పొందలేరు. ఎన్నాళ్ళు చేసినా అలాగే ఉంటారు. ఈ సాధన చేయడం వల్ల వాళ్ళకి కాస్త ప్రశాంతత లభించవచ్చు , కాస్త శక్తి రావచ్చు, హుషారుగా పనులు చేసుకోవచ్చు , రోజంతా చాలా బాగా ఉంటుంది, అంత మటుకే వుంటుంది తప్ప అంతకుమించి వాళ్లు ఆధ్యాత్మికంగా కాని, ఆత్మపరంగా కాని ఏమీ ఎదగలేరు.

వాళ్ళకి భౌతికంగా బాగానే ఉంటుంది. వాళ్లేమంటారంటే ధ్యానం చేస్తున్నప్పటి నుంచి అన్ని బాగానే ఉన్నాయి, ఆరోగ్యం కూడా బాగానే వుంది, అంతకన్నా ఏం కావాలి అంటారు. కాని వాళ్లు దేహం అయితే అది కరెక్టే... కానీ వాళ్ళు ఆత్మలు. ఇది చాలా మందికి తెలియదు. ఇది తెలిస్తే అప్పుడు గురువు యొక్క ఆవశ్యకత అర్థం అవుతుంది.

దేహం అయితే ఏదో పొద్దున్నే కాసేపు, సాయంత్రం కాసేపు ధ్యానం చేసుకుంటే సరిపోతుంది. కాని ఆత్మ అయినప్పుడు ఈ ధ్యానం ఒక్కటే సరిపోదు ఆత్మకి కావలసింది జ్ఞానం.

మరి ఈ జ్ఞానం పొందాలి అంటే గురువు యొక్క ఆవశ్యకత తప్పనిసరి. మనకి షిరిడిబాబా సందేశాలలో కూడా గురువు యొక్క ఆవశ్యకత గురించి స్పష్టంగా చెప్పారు. మెహర్ బాబావారు కూడా గురువు యొక్క సహాయం చాలా అవసరం అని చెప్పారు.

చూడండి గుడాకేశుడు అయినటువంటి అర్జునుడు కూడా శ్రీకృష్ణుడు బోధిస్తే కాని ఆయనకి జ్ఞానం కలగలేదు ఏడుస్తూ కూర్చున్నాడు.

అలాగే శ్రీకృష్ణుడికి కూడా సాందీపుడు అనే గురువు ఉన్నాడు. అలాగే శ్రీరామచంద్రుడికి కూడా వశిష్టుల వారు బోధించవలసి వచ్చింది. మరి అంత గొప్పవాళ్లు అయినటువంటి వాళ్లకే గురువు అవసరం

అయినప్పుడు.... ఆలోచించండి? మనకి గురువు అవసరం లేదా? గురువు లేకుండా ఎలా ఎదుగుతాము? ఎలా జ్ఞానం సంపాదిస్తాము? అందుచేత తప్పనిసరిగా ఆ జ్ఞానం కలిగినటువంటి గురువు యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉంది.

నా వరకు నన్నే తీసుకుంటే నేను కూడా 20 సంవత్సరాల క్రితం పత్రిగారి పరిచయం కాక ముందు ఏదో సంపాదించుకోవడం, సంసారంతో హాయిగా ఉండడం, ఆస్తులు పెంచుకోవడం అదే జీవితం అనుకున్నాను. చాలా బాగుంది అనుకున్నాను. కాని పత్రి గారు పరిచయం అయ్యాక నువ్వు దేహం కాదు ఆత్మ అని పత్రి గారు అన్నారు. నేను ఆశ్చర్యపోయాను. ఏమిటి నేను దేహం కాదా? అని. ఎందుచేతనంటే అప్పటి దాకా ఈ దేహమే నేను అనుకున్నాను. దేహానికే ప్రాముఖ్యం ఇచ్చాను. కానీ పత్రిగారు నేను ఆత్మ అన్నారు.

అంతకుముందు ఎంతోమంది గురువులను కలిశాను కానీ నేను ఆత్మ అన్న విషయం  ఎక్కడా చెప్పలేదు, ఎవ్వరూ చెప్పలేదు. కాని పత్రిగారి ద్వారా తెలుసుకున్నాను.

అప్పుడు ఆలోచించాను మరి నేను ఆత్మనవుతే ఇన్ని కోట్లు సంపాదించానే...ఈ కోట్లు  ఆత్మ అయిన నాకు ఉపయోగపడతాయా? అంటే, ఏమీ ఉపయోగపడవు అని తెలిసింది. అంటే 50 సంవత్సరాలు పడిన కష్టమంతా వృధాయేనా? అని ఆలోచిస్తే వృధా అన్నట్టుగానే అర్థమయింది. అప్పుడు ఇంకా ఆలోచించాను మరి నేను ఆత్మ అవుతే నాకు ఏం కావాలి? అప్పుడు అర్థమయింది నేను లాభం పొందాలంటే జ్ఞానం కావాలి అని తెలుసుకున్నాను.  అది తెలుసుకున్నాక మొత్తం నా జీవితమే మారిపోయింది. ఒక రకంగా చెప్పాలంటే "U" టర్న్ తిరిగింది.

అప్పుడు ఈ వ్యాపారాలు, సంపాదన అన్ని వదిలేసి జ్ఞాన సంపాదన

మొదలెట్టాను. మరి పత్రీజీ ఉండబట్టే జ్ఞాన మార్గంలోకి వచ్చాను. లేకపోతే ఏవేవో సేవలు చేసేవాడిని, కాని వాటివల్ల ప్రయోజనం లేదని పత్రిగారి పరిచయం వల్ల తెలుసుకున్నాను. ఆత్మకు లాభం కలగాలంటే ఆత్మ సేవలు అంటే ముక్తి సేవలు చెయ్యాలి అన్నది అర్థం చేసుకున్నాను.

అలా ఆయన గైడెన్స్ లో ఎన్నో నేర్చుకున్నాను. అప్పటిదాకా వెంకటేశ్వర స్వామి తిరుమలలో ఉంటాడు అని ప్రతి సంవత్సరం వెళ్లేవాడిని. పత్రీజీ పరిచయం అయ్యాక వెంకటేశ్వర స్వామి ప్రతి ఒక్కరి శరీరంలో ఆత్మ రూపంలో ఉన్నాడు అన్న సంగతి అర్థం అయ్యింది. ఆయన నుంచి ఇలా ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.

అంతేకాదు మనం చెయ్యవలసినవి ఏమిటి? చెయ్యకూడనివి ఏమిటి? అన్నవి కూడా తెలుసుకున్నాను. ముఖ్యంగా మానవుడికి కావలసింది బుద్ధి, జ్ఞానం అన్నవి చాలా ముఖ్య మైనవి అన్నది అర్థమైంది. అవి ఎలా వస్తాయో కూడా పత్రిగారి ద్వారా తెలుసుకున్నాను.

మరి గురువు లేకపోతే ఎలా తెలుస్తాయి? నాకు పత్రిగారు పరిచయం అయ్యేప్పటికి 53 ఏల్ళు గడిచాయి. 30, 40 ఏళ్ళు గడిస్తే జీవితం అయిపోతుంది. ఏమిటి ప్రయోజనం? అందుచేత గుర్తుపెట్టుకోండి ఎవరైతే సత్యాన్ని ఆశ్రయిస్తారో! ధర్మాన్ని ఆచరిస్తారో! వారికి జీవితంలో తిరుగులేదు.

అందుకే వేదాలలో "సత్యం వద – ధర్మం చర" అని చెప్పబడింది. అంతేకాదు జ్ఞానం రావాలి అంటే ఆధ్యాత్మిక త్రిరత్నాలు పాటించాలి. అంటే సాధన, స్వాధ్యాయం, సాంగత్యం అనునిత్యం చెయ్యాలి. అంటే కచ్చితంగా "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తూ సాత్వికమైన శాకాహారం తీసుకుంటూ చెయ్యాలి. అలాగే జ్ఞానవంతమైన పుస్తకాలు చదవడం, ఆత్మజ్ఞానానికి సంబంధించిన సందేశాలు వినడం... ఈ మూడింటిని

ఆధ్యాత్మిక త్రిరత్నాలు అంటారు. ఈ పనులు చేస్తూవుంటే జ్ఞానం ఆటోమేటిక్ గా కొద్దికొద్దిగా వస్తూ వుంటుంది. అలాంటివాళ్లని యోగి అంటారు. అందుచేత ఎవరైతే సత్యాన్ని ఆశ్రయిస్తారో! ధర్మాన్ని ఆచరిస్తారో! కొంచెం కష్టపడతారో! అప్పుడు ఎంతో కొంత జ్ఞానం వాళ్లు సంపాదించుకుంటారు.

అలా చేస్తూ ఒకవేళ వాళ్ళు శరీరం వదిలినా అంటే చనిపోయినా ఏం జరుగుతుందో భగవద్గీతలో 6 వ అధ్యాయంలో 41, 42వ శ్లోకాలలో చెప్పబడింది.

**శ్లో॥ ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః**
**శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే (భ.గీ.6-41)**

**శ్లో॥ అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్**
**ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ (భ.గీ.6-42)**

తా: అలాంటి 'యోగభ్రష్టుడు' (యోగసాధన పూర్తికాకుండా మధ్యలో శరీరం వదిలినవాడు) మరణానంతరం పుణ్యాత్ముల లోకాన్ని పొంది, అక్కడ అనేక సంవత్సరములు గడిపి, తరువాత పరిశుద్ధులైనట్టి శ్రీమంతుల యొక్క గృహమందు పుట్టుచున్నాడు. లేక జ్ఞాన వంతులగు యోగుల యొక్క వంశమందు జన్మించుచున్నాడు. ఇలాంటి జన్మ లోకమున లభించడం మహాదుర్లభం అన్నారు.

ఇది ఎందుకు చెప్తున్నానంటే ఈ మార్గంలోకి వచ్చిన వారు ఇది తెలుసుకుంటే ఇంకా చాలా కష్టపడతారు.

చూడండి మీరు పుణ్యాత్ముల లోకానికి వెళ్తే ఉండే సాంగత్యం, పాపాత్ముల లోకానికి వెళ్తే ఉండే సాంగత్యం ఎంత తేడా ఉంటుంది? అటువంటి వాళ్ళ సాంగత్యం ఎవరికి లభిస్తుంది అంటే ఎవరైతే సత్యాన్ని ఆశ్రయిస్తారో, ధర్మాన్ని ఆచరిస్తూ ఉంటారో, శ్రద్ధతో కష్టపడుతూ ఉంటారో! వాళ్ళు అటువంటి అవకాశం పొందుతారు.

వాళ్లు అంతకుముందు ఎలాంటిజన్మ అయినా ఉండొచ్చు. డబ్బులు లేవని బాధపడుతూ ఉండచ్చు, కుటుంబంలో గొడవలు ఉన్నాయని మదన పడచ్చు, భర్త, భార్య పోయారని బాధపడచ్చు, పిల్లలు లేరని బాధపడచ్చు ఇలా రకరకాలుగా ఎన్నో బాధలు పడుతున్నాసరే సత్యాన్ని ఆశ్రయించండి అంటే ఆత్మను ఆశ్రయించండి. అంటేరోజు " శ్వాస మీద ధ్యాస" పెట్టండి చాలు.

సత్యము అంటే సృష్టికే మూలం అయిన పరబ్రహ్మ. అంత గొప్ప వాడిని ఆశ్రయించడం. ఇదిఅర్థం అయితే మీరు ఏ రోజు ధ్యానం మానరు. ఎందుచేతనంటే సత్యాన్ని ఆశ్రయించినప్పుడు మీకు ధర్మం తెలుస్తుంది. ఏది చేయాలో, ఏది చేయకూడదో మీకు అంతరంలో నుంచే వస్తుంది, అప్పుడు ధర్మం ఆచరించగలుగుతారు. మీకు అంతరాత్మ ప్రభోధం బాగా అర్థమవుతుంది.

నువ్వు చేసే పనులలో లోపం ఉంటే నీకు ఎవరు చెప్పక్కర్లేదు నీ ధర్మాన్ని అంతరాత్మే నీకు బోధిస్తుంది. అప్పుడు నీ ప్రవర్తన సరిగ్గా వుంటుంది. ఆయన చెప్పింది నువ్వు చేస్తే, ఆ జ్ఞానం పొందగలుగుతావు. ఆ జ్ఞానం కొద్దిపాటి పొందినా మీరు అదృష్టవంతులే. శ్రీకృష్ణులు వారు ఏం చెప్పారు అంటే ఈ ప్రయత్నం చేసిన వారు శరీరం వదిలిన తర్వాత పుణ్యాత్ముల లోకానికి చేరుకుంటారు అని చెప్పారు. అక్కడికి వెళ్లడమే కాదు ఇంకా ఎన్నో లాభాలు ఉన్నాయి? దాని తర్వాత మరలా భూమిమీద జన్మ తీసుకున్నపుడు, శ్రీమంతుల గృహంలో కాని, గొప్ప యోగుల గృహంలో కాని జన్మ తీసుకుంటారు అని తెలుసుకున్నాం.

ఇప్పుడు అమ్మ, నేను సంపదలో జన్మించాము. అలాగే మంగళగిరి శివ, సౌజన్యల కొడుకులు హర్ష, జ్ఞానేషు ఇద్దరూ అంత చిన్న వయసులో ఈ ధ్యానం మీద, జ్ఞానం మీద ఇంత శ్రద్ధ కలిగిందంటే వాళ్ల కుటుంబం

అంతా యోగులే అంటే ధ్యానం చేసేవాళ్లే. అలాంటి కుటుంబంలో జన్మించారు.

అందుచేత శ్రీకృష్ణుల వారు చెప్పినట్టు మేము శ్రీమంతుల గృహంలో, వాళ్లు యోగుల కుటుంబంలో జన్మించారు. అలాంటి వారు తదనంతర సాధన పూర్తిచేసుకుని మోక్షాన్ని పొందుతారు అని శ్రీకృష్ణులవారు చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారు అంటే? అలాంటి జన్మ లభించడం లోకంలో మహాదుర్లభం అన్నారు.

మరి ఎవరైనా యోగిలా ధ్యానం చేసి జ్ఞానం సంపాదించుకుంటే అటువంటి జన్మ పొందే అవకాశం వస్తుంది.

శ్రీ కృష్ణుల వారు ఇంకొకటి చెప్పారు.

**శ్లో॥ అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే**
**తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్**

**(భ.గీ.9-22)**

తా:- ఎవరైతే ఇతర చింతలు లేకుండా నన్నే (ఆత్మ) నమ్ముకుని, నన్నే (ఆత్మ) ధ్యానిస్తూ, ఎల్లప్పుడూ నా (ఆత్మ) యందే నిష్ఠ కలవారి యొక్క యోగక్షేమాలను నేనే చూసుకుంటాను అన్నారు. నీకు ఎన్నో ఉంటాయి. అవన్నీవదిలేసి నా మీద అంటే ఆత్మ మీద దృష్టిపెట్టు అన్నారు.

అందుకే నేను అందరికీ, ఏమని చెబుతానంటే మీరు వేటి గురించి ఆందోళన పడుతున్నారో, ఆవేదన పడుతున్నారో అవన్నీ వదలి ధ్యానం చేస్తే ఒక్కొక్కటి గాలికి మేఘం తొలగిపోయినట్లు తొలగిపోతాయి అని చెప్తున్నాను. మరి ఏమీ చెయ్యకుండా, నీలో శ్రద్ధ లేకుండా, బద్దకిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రకృతి ఎలా సహకరిస్తుంది? చెప్పండి. గుర్తు పెట్టుకోండి మీ భవిష్యత్తు అంటే మీ జీవితాలు స్వర్గంగా మార్చుకున్నా, నరకంగా మార్చుకున్నా అది మీ చేతల వల్లే కాని వేరే ఎవ్వరు కారణం

కాదు. అంటే నువ్వే దానికి కారణం అని తెలుసుకోవాలి.

20 ఏళ్ల క్రితం నాకు ఎన్నో వ్యాపారాలు ఉండేవి, అన్నీ వదిలేసాను, పదవులు వదిలేసాను, రాజకీయాలు వదిలేసాను, పిల్లల్ని వదిలేసాను, అన్నీ వదిలేసాను ఈ మార్గమేపట్టుకున్నాను. నన్ను పిచ్చోడు అనుకున్నారు అంతా. ఎంత పెద్దవ్యాపారం? అంత రైస్ మిల్లు మూలన పెట్టాడు ఆ గురువుని ఎవరినో పట్టుకొని, ఎంత తెలివి తక్కువోడు అనుకున్నారు వాళ్లంతా.

కొన్నాళ్లు గడిచేసరికి వ్యాపారంలో ఒక్కొక్కళ్ళకి రకరకాల సమస్యలు రావడం, నష్టాలు, కుటుంబంలో గొడవలు, ఆరోగ్యపరమైన ఇబ్బందులు, ఇలా ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్క రకంగా వచ్చాయి. అప్పుడు అనుకున్నారు వారు, మనందరి కంటే రాఘవరావే తెలివైనవాడు అని.

అందుకే మనమంతా కూడా ఖాళీ దొరికితే సత్యమైన ఆ భగవంతుడి మీద అంటే ఆత్మ మీద దృష్టిపెడుతున్నాం. ఆత్మకి సంబంధించిన జ్ఞానాన్ని అభ్యసిస్తున్నాం, దానినే అందరికీ బోధిస్తున్నాం. మనకు ఇంక వేరే ఏమి లేదు. నా జీవితం అలాగే మారిపోయింది, మా మేడం జీవితము మారిపోయింది.

ఇంతకు ముందు ఎన్ని సంపదలు వున్నా ఏదో ఒక అశాంతి వుండేది. మరి ఇప్పుడు అదేమీ లేదు, దేనికి లోటు లేదు. మరి ఇలా మారిపోవడానికి కారణం? సత్యాన్ని ఆశ్రయించడమే! సత్య జ్ఞానాన్ని అందరికీ భోధించడమే!

అదే పదే పదే మీ అందరికీ చెప్తున్నాను. రోజులో ఒక్క మూడు గంటలు ఆత్మ కోసం కేటాయించండి. జూమ్‌లో పాల్గొనండి. మిగతా 20 గంటలు దేహానికి కేటాయించుకోండి. ఈ మూడు గంటల్లోనే అన్ని చేసుకోవాలా? దేహంకోసం 20 గంటలు చేసుకుంటున్నారు సరిపోదా?

నాకు తెలుసు "చేసుకున్న వాడికి చేసుకున్నంత మహదేవ" అని. అందుచేత గుర్తు పెట్టుకోండి మనం అంత గొప్ప మార్గంలోకి వచ్చాము.

మొదట మీరు తెలుసుకోవాల్సింది. ఈ ప్రపంచంలో ఉన్న కోట్లమందిలో ఈ ధ్యాన మార్గంలోకి రావడమే కాదు, ఈ జ్ఞాన మార్గంలోకి వచ్చి, జ్ఞానం సంపాదించుకోవడానికి ఆసక్తి చూపుతున్న వారు ఎంతో అదృష్టవంతులు.

చాలా మంది ధ్యానంలోకి వచ్చారు కాని, వాళ్లకి జ్ఞానంమీద ఆసక్తి లేదు. ఏదో రోగాలు తగ్గుతాయని, కోరికలు తీరుతాయని ఆ మాష్టర్స్ వెనకాల పడుతున్నారు, అలా సంకల్పాలు చెప్పే మాష్టర్లు, ఈ కర్మలు పోతాయని నమ్మించే మాష్టర్లు, ఏదో మిన్ను విరిగిమీద పడిపోతుంది రాత్రంతా మేల్కొని కూర్చో అని చెప్పే మాష్టర్లు, ఇలాంటి వారి మోజులో పడుతున్నారు.

కానీ మనం చేసుకునే దాన్ని బట్టే మన భవిష్యత్తు అని తెలుసుకోండి. అందుకే నేనేమి చెప్తున్నాను అంటే కొంచెం శ్రద్ధ చూపించండి మీకంటే అదృష్టవంతులు ఎవ్వరూ లేరు అంటాను. కోట్లమందిలో మనం కొద్దిమందిమాత్రమే. చూడండి స్వామి వివేకానంద ఉన్నప్పుడు కోట్లమంది జనాభా భారతదేశంలో ఉన్నారు, కానీ ఆయన గొప్పవాడయ్యాడు. అలాగే రమణ మహర్షి అయ్యాడు. అలాంటివారి కోవకి చెందినవారమే మనమంతా కారణం ఆ పనే మనం చేస్తున్నాం. అందుకే ఇంకొంచెం శ్రద్ధ పెట్టండి అంటాను.

ముఖ్యంగా సత్యం వదలకండి, ధర్మాన్ని వదలకండి, కాస్త శ్రద్ధ పెట్టండి, కొంచెం కష్టపడండి. అంతే ఇంకేమి అక్కర్లేదు. ఇవే నేను పత్రిగారి దగ్గర తెలుసుకున్నది, నేను ఆచరిస్తున్నది. అదే మీకు బోధిస్తున్నది కూడా!

మెహర్ బాబా ఇంకా ఏం చెప్పారంటే? **"ఏ సాధకులైతే జ్ఞానాన్ని**

**పొందాలని, ఆత్మసాక్షాత్కారం పొందాలని, బ్రహ్మజ్ఞానం పొందాలని తపనతో ఉంటారో! వాళ్లకు సద్గురువు యొక్క సహాయం తప్పనిసరిగా అవసరం అని చెప్పారు".**

**"స్వతంత్రమైన తన అన్వేషణ ద్వారా సాధకుడు చాలా దూరం ప్రయాణం చేయవచ్చు అంటే ఏ సహాయం లేకుండా, ఏ గురువు లేకుండా ఏదో ధ్యానం చేయొచ్చు. కాని గురువు యొక్క సహాయం లేకుండా అతడు ఆరవ భూమికను దాటడం అసాధ్యం అన్నారు".**

అందుచేత ఆరవ భూమిక దాటాలి అంటే ఒక సద్గురువును పట్టుకోవాల్సిందే. జ్ఞానం ఉన్న గురువును పట్టుకోవాల్సిందే అని తెలుసుకోవాలి.

అంతేకాదు **"ఈ మార్గంలో మధ్యంతర భూమికలలో కూడా చిక్కుకుపోవచ్చు అన్నారు. మరి గురువు ఏం చేస్తాడు? అంటే అలా చిక్కుకుపోకుండా చేసి ఈ ఆధ్యాత్మిక మార్గం అంటే జ్ఞానమార్గంలో ఉన్న పతనాల నుండి, ప్రమాదాల నుండి గురువు సాధకుని రక్షిస్తాడు. కాబట్టి గురువు సహాయం సాధకులకు మిక్కిలి విలువైనది అని బాబా చెప్పారు".**

మీరు చూడండి మనం నాలుగు సంవత్సరాల నుంచి జూమ్ క్లాసుల్లో పాల్గొంటున్నాం, ఎంతో జ్ఞానాన్ని పొందుతున్నాం. కాని ఎన్నెన్నో కారణాల చేత చాలామంది పూర్తిగా కొనసాగించలేకపోతున్నారు. దీనికి ముఖ్య కారణం మనమంతా మాయా ప్రపంచంలో ఉన్నాం, మాయలో జీవిస్తున్నాం. ఈ మాయ మనల్ని ఏ రూపంలోనైనా, ఎలాగైనా ఆవహించొచ్చు . శంకరాచార్యుల వారు చెప్పారు కదా సంసారం మాయ, భార్య మాయ, సంపదలు మాయ అన్ని మాయే అని చెప్పారు. అటువంటి మాయా ప్రపంచంలో ఉన్నప్పుడు ఏదో ఒక మాయలో పడిపోతాం. మనం పడిపోయిన సంగతి కూడా మనకి తెలియదు. నేను ఏదో ఆ ఫంక్షన్‌కి

వెళ్ళాను, లేకపోతే నేను ఆ సమస్య చూసుకుంటున్నాను, లేకపోతే అబ్బాయి పరీక్షలు ఇలా ఎన్నో ఉంటాయి. అవి తప్పనిసరి అని అనిపిస్తుంది.

అమ్మాయి పెళ్లి పేరు చెప్పి ఆరు మాసాలు దీన్ని వదిలేసిన వారు వున్నారు. ఇంకా కొంతమంది మా అమ్మాయికి పెళ్లి అయిపోతే ఇంక నాకు ఏ గొడవ లేదండి అంటారు. మా అబ్బాయి ఉద్యోగం వచ్చేస్తే ఇంక నాకు ఏ గొడవ లేదు అంటారు. ఇలాగ ఏదో ఒకటి. ఇంకా కొంతమంది ఈ వ్యాపారంలో ఈ సమస్య తీరిపోతే ఇంకేమీ లేదు అంటారు. అలా చిక్కుకుపోతారు.

ఏమండీ అమ్మాయి పెళ్లి మహా ఉంటే ఒక వారం రోజులు లేకపోతే పదిహేనురోజులు ఏవేవో కార్యక్రమాలు అటు ఇటు ఉంటాయి. మిగతా రోజులలో ఏం చేస్తారు? అసలు వీళ్లు దృష్టిపెట్టేది ఎంత ఉదయం ఒక మూడు గంటలు. ఉదయం 3 గంటలు ఈ సాధనలో పాల్గొని మిగతా 21 గంటలు చూసుకోవచ్చుగా? అమ్మాయి సంబంధాల గురించి తిరుగు తున్నామండి అంటారు అంటే 24 గంటలు అలా కారేసుకొని తిరుగుతూనే ఉంటారా ? కొంచెం ఆలోచించండి, ఇంట్లో అసలు వుండరా? మిగతా కార్యక్రమాలు చేయ్యారా? వంట చేసుకుంటారు, ఇల్లంతా చూసుకుంటారు, అన్ని చేసుకుంటారు కానీ ధ్యానం ఒక్కటే ఆపేస్తారు. ఎంత విచిత్రమో చూడండి. ఏమిటో ధ్యానం ఒక్కటే పనికిరాని దాని కింద లెక్కకొస్తుంది, మిగతావన్నీ పనికివచ్చేవే, తప్పవు అంటారు.

కొంతమంది నాకు ఒక గొడవ వచ్చిందండి ఆ గొడవ తీరిపోతే ఇంక నాకేమీ లేదండి అంటారు. ఆ గొడవకి నెలకో, నెల 15 రోజులకో కోర్టులో వాయిదాకి వెళ్తాడు, వాయిదా తీసుకుంటారు మళ్ళా వస్తారు. మిగతా రోజులు పొద్దున్నే రెండు మూడు గంటలు జూమ్‌లో పాల్గొనటానికి ఏంటి?

అందుచేత ఇలాగ చిక్కుకుపోతారు. ఎప్పుడైతే ఆ గురువు అనేవాడు ఉంటాడో మనకు గుర్తు చేస్తాడు. నువ్వు ఆ మాయలో పడిపోయావు నాయనా మళ్ళా శ్రద్ధ పెట్టు, శ్రద్ధ తగ్గింది అని ఎప్పటికప్పుడు మనకి గుర్తుచేస్తూ ఉంటాడు... అప్పుడు మళ్ళా దారిలో పడతాం. అదే మెహర్ బాబా చెప్పారు. ఆధ్యాత్మిక మార్గంలో నిండి ఉన్న ప్రలోభాల వల్ల పతనం అయిపోతాం అన్నారు.

మనం పతనమైతే మనకంటే వెనకాల ఉన్నవాడు పైకివెళ్తూ వుంటాడు, మనం వాడికంటే కిందకు పోతాం. వాడికంటే ఎంతో ముందు మొదలెట్టావు, వాడు నీ కంటే పైన ఉన్నాడు. ఇప్పుడు నువ్వు పతనం అయినట్టే కదా? అలా ఎన్నో రకాలైనటువంటి ప్రమాదాలలో చిక్కుకోకుండా గురువు సాధకుని రక్షిస్తాడనే మెహర్ బాబా చెప్పారు.

అందుచేత ఈ భూమికల గురించి మనం ఈరోజు తెలుసుకుందాం. పత్రి గారు మనకి సప్తజ్ఞాన భూమికలు అని చెప్పారు. జ్ఞానభూమికలు అంటే ఈ జ్ఞానం పొందేమార్గంలో ఉన్న స్టేజ్ లు. మరి మనం ఈ జ్ఞాన మార్గంలో ఏ స్టేజ్ లో ఉన్నాము? అన్నది తెలుసుకుందాం. ఎందుచేతనంటే ఇప్పుడు మనం అంతా కూడా జ్ఞానాన్ని పొందే ప్రయత్నమే చేస్తున్నాము కదా?

అంతేకాదు మనం రోజు ధ్యానం చేస్తున్నాం, జ్ఞానవంతమైన పుస్తకాలు చదువుతున్నాం. ప్రతిరోజూ జ్ఞానాన్ని నేర్చుకుంటున్నాం. ఈ మార్గంలో సేవ చేస్తున్నాం.

మరి మనం ఎంత జ్ఞానం సంపాదించుకున్నాం? ఏ స్టేజ్‌లో వున్నాం అన్నది మనం తెలుసుకుందాం. ఈ జ్ఞానంలో ఏడు స్థితులు వున్నాయి. వీటినే సప్తజ్ఞాన భూమికలు అంటారు అని పత్రీజీ చెప్పడం జరిగింది. అవి ఏమిటంటే?

1) శుభేచ్ఛ

2) విచారణ

3) తను మానసం

4) సత్వా పత్తి

5) అసంశక్తి

6) పదార్థభావన

7) తురీయం.

ఇలా జ్ఞానంలో ఏడు స్థితులు ఉన్నా యి. ఇందులో మొట్టమొదటిది,

## 1) శుభేచ్ఛ

మనమంతా ఈ మొదటిస్థితిలోకి వచ్చిన వాళ్లమే. శుభేచ్ఛ అంటే నాకు బ్రహ్మ జ్ఞానం కావాలి అన్న ఇచ్ఛ అంటే కోరిక. నేను జ్ఞానవంతుణ్ణి అవ్వాలి, ఆ జ్ఞానం పరాకాష్టకి చేరుకోవాలి అనేటువంటి కోరిక ఉండబట్టే ఇప్పుడు మీరందరూ నాకు, అమ్మకు ఆకర్షితులు అయ్యారు. ఎందుచేతనంటే మా ఇద్దరి నోటి నుంచి ఆత్మజ్ఞానం గురించే ఎక్కువగా వస్తుంది. మిగతా విషయాల గురించి అంత మేము ప్రాముఖ్యం ఇవ్వం. కారణం జ్ఞానం పొందినవాడు సమస్తము పొందినట్టే కాబట్టి.

అందుచేత దాని గురించి, దీని గురించి సంకల్పాలు పెట్టి పొందాల్సిన పనేమి లేదు. నువ్వు జ్ఞానం పొందితే నువ్వు పొందలేనిది అంటూ ఏదీలేదు. ఏది పట్టుకుంటే సమస్తము పొందగలుగుతామో దాన్ని పట్టుకోవాలి, వాడే తెలివైనవాడు. అదే మనమంతా పట్టుకున్నాం.

నువ్వు ఒక్క ఆరోగ్యం కోసం చూసావనుకో నీ జీవితం అంతా ఆరోగ్యంతోటే సరిపోతుంది. మనశ్శాంతి కోసం చూశావు అనుకో నీకు దానితోటే సరిపోతుంది. లేకపోతే నువ్వు జీవితంలో ఏదో ఒకటి సాధించాలి

అనుకున్నావు,  లేకపోతే ఏదో ఒక దాంట్లో నేను నెంబర్ వన్ అవ్వాలి అనుకుని దాని మీదే ఎక్కువ దృష్టిపెట్టావనుకో నువ్వు అదే పొందుతావు.

కానీ ఎవరైతే ఆత్మ మీద దృష్టిపెడతారో! ఆత్మ జ్ఞానం పొందుతారో! వాడు పొందవలసింది ఇంక ఏది ఉండదు. **"ఏది నేర్చుకుంటే  ఇంక నేర్చుకోవలసింది ఉండదో అదే ఆత్మ జ్ఞానం".**

నువ్వు ఇంక ఎన్ని పొందినా ఎన్ని జన్మల్లో, ఎన్నిట్లో ఛాంపియన్ అయినా ఇంకా ఏదో చేయవలసింది, పొందవలసింది ఉంటూనే ఉంటుంది. నువ్వు సంగీతంలో చాలా గొప్ప విద్వాంసుడు, ఒక ఫ్లూట్ లో చాలా గొప్ప వాడివి, ఒక సితార్‌లో గొప్పవాడివి. ఇలా ఎన్నో ఉన్నాయి. తబలా, గిటార్, ఫిడెల్ ఇలా ఎన్నెన్నో ఉన్నాయి. అలా ఎన్నిట్లో చాంపియన్ అయినా, ఎక్స్పర్ట్ అయినా నువ్వు పొందవలసింది ఇంకా వుంటూనే వుంటుంది. కాని ఎవరైతే ఆత్మను పొందుతారో, ఆత్మజ్ఞానం పొందుతారో వారు పొంద వలసింది ఇంక ఏమీ ఉండదు.

మనం అదే నేర్చుకుంటున్నాం ఇప్పుడు. చూడండి 2000 రూపాయల నోటు నువ్వు సంపాదిస్తే అన్ని నోట్లు నువ్వు సంపాదించినట్టే. అలాగే ఆత్మజ్ఞానం పొందితే అన్నీ పొందినట్టే.

నాకు ఆత్మ జ్ఞానం కావాలి, బ్రహ్మ జ్ఞానం కావాలి, నేను ఆత్మ సాక్షాత్కారం పొందాలి, ఈ దుఃఖంలో నుంచి శాశ్వతంగా బయటపడాలి, శాశ్వత ఆనంద స్థితి పొందాలి, నా జీవిత లక్ష్యం సాధించాలి అన్నదే అందరి ఆశయం.

నేను "ఈ జీవితం ఎందుకు" అనే పుస్తకం రాశాను. అసలు జన్మ దేనికి తీసుకున్నాం? ఈ జీవితంలో మనం ఏం చేయాలి? మన లక్ష్యం ఏమిటి? మన గమ్యం ఏమిటి? అన్నది ఆ పుస్తకం చదివితే తెలుస్తుంది.

ఈ శుభేచ్ఛ మనలో ఉంది. అందుకే ప్రతిరోజు ఇంత శ్రద్ధగా

జూమ్‌లో పాల్గొంటున్నాం. ప్రతిరోజు మూడు గంటలకు లేచి స్నానాలు చేసి అన్ని పూర్తిచేసుకొని 4:00 కల్లా కూర్చోవడం, 6:30 దాకా ధ్యానం చేయడం, తర్వాత ఆత్మజ్ఞాన సందేశం వినడం ఇంకా ఏమైనా ఉంటే సలహాలు అడగడం చేస్తున్నాం. ఇవన్నీ మామూలు విషయం కాదు. అందుచేత గుర్తుపెట్టుకోండి శుబేచ్ఛ అంటే నాకు బ్రహ్మజ్ఞానం కావాలి అన్న ఇచ్ఛ అంటే కోరిక. నేను శాశ్వత దుఃఖ రాహిత్య పదవి పొందాలి అన్న తీవ్ర కాంక్ష.

మరి ఇదే షిరిడిబాబా ఆత్మసాక్షాత్కారం పొందాలంటే? అన్న దాంట్లో మొట్టమొదటి పాయింట్ "ముముక్షత లేదా ముక్తి పొందాలి అనే అనే తీవ్రమైన కోరిక అన్నారు.

అలాగే ఆదిశంకరాచార్యుల వారు కూడా సాధనా చతుష్టయంలో ముముక్షత్వం అంటే మోక్షం పొందాలి అనే తీవ్రమైన కాంక్ష అన్నారు. మోక్షం అన్నా, దుఃఖరాహిత్య స్థితి అన్నా ఒక్కటే. అందుచేత గుర్తు పెట్టుకోండి ముందు ఎవరికైనా మోక్షం కావాలి. ఇది లేకపోతే ఏమీ లాభం లేదు.

అందుచేత గుర్తుపెట్టుకోండి ఎవ్వరు చెప్పినా ఇదే చెప్తారు. నువ్వు ఎప్పుడైతే ఎన్ని ఇబ్బందులు ఉన్నా , ఎన్ని అవరోధాలు ఉన్నా , ఎన్ని ఆటంకాలు ఉన్నా నీ దీక్ష పట్టుదల సడలకపోతే ఖచ్చితంగా ఇంకొక్క జన్మ చాలు.

పత్రి గారు నువ్వు చెయ్యవలసింది చేస్తే రావలసింది వస్తుంది అన్నారు. అంటే నువ్వు చెయ్యవలసింది చెయ్యకపోతే రావలసింది రాదుకదా? చెయ్యవలసింది చేయకపోతే లోపల నుంచే ఆ భగవంతుడు అంటే ఆత్మ హెచ్చరించింది వినకపోతే ఆత్మ ఘోషిస్తుంది.

పత్రిగారు ఒక సందర్భంగా చెప్పారు. పూర్ణాత్మ తనలో నుంచి

ఆత్మలను సృష్టించి వాటిని ఈ శరీరాలలో ప్రవేశపెట్టి, వాటికి ఒక లక్ష్యాన్ని నిర్దేసిస్తుంది. అంటే నువ్వు కూడా నాలా తయారు కావాలి అని చెప్పడమే కాదు, అప్పటి నుంచి వారి ఎదుగుదలకు అనునిత్యం సహాయం చేస్తూనే ఉంటుంది పూర్ణాత్మ అన్నారు.

కొంతమంది ఏమంటారు అంటే? నాకు యాక్సిడెంట్ అయింది, నాకు ఈ కష్టం వచ్చింది పూర్ణాత్మ ఏం చేసిందండి అంటారు? కాని పూర్ణాత్మ నువ్వు కోడిని కోస్తున్నప్పుడు ఆ కోడిని కొయ్యకు, దాన్ని హింసించకు అదిపాపం అని లోపల నుంచి హెచ్చరించింది. కానీ నువ్వు విన్నావా? ఆయన చెప్పింది వింటే నీకు ఆ యాక్సిడెంట్ అవుతుందా? మరి నీకు ఎందుకు అయింది? ఆయన నీకు సహాయం చేయాలని చూస్తే నువ్వు వినలేదు పట్టించుకోలేదు. నీ సాయం నాకేమీ అక్కర్ల, నీ సలహా నాకేమీ అక్కర్లేదు, అన్నీ నాకు తెలుసు అంటూ కోడిని తిన్నావు. అంతేకాదు ఆ కోడి ఎందుకు ఉంది? నేను ఎంజాయ్ చేయడానికే కదా అని నువ్వు శుభ్రంగా తిన్నావు, దాన్ని హింసించిన ఫలితమే ఈ యాక్సిడెంట్. నాకు ఏ పూర్ణాత్మ ఏమి చేయట్లేదు అంటావేంటి? నాకు ఏ దేవుడు చెయ్యట్లేదు అంటావేంటి? నువ్వు తప్పు చేసే ముందే నిన్ను హెచ్చరిస్తున్నాడు. గుర్తుంచుకో ఆయన అనుక్షణం, ప్రతి విషయంలో, ప్రతి సందర్భంలో నువ్వు ఏ తప్పు చేసినా, ఏ తప్పు మాట్లాడినా నిన్ను అంతరం నుంచి హెచ్చరిస్తూనే వున్నాడు.

నువ్వు పొద్దున్నే మూడు గంటలకి లేవాలి అనుకుంటావు కచ్చితంగా నీకు మెలుకువ వస్తుంది . ఎవరు లేపారు నిన్ను ? ఆయనే కదా? కాని నీ మనసు హాయిగా కాసేపు పడుకోవచ్చుగా అని చెపుతుంది, నువ్వు మళ్ళా ముసుగు పెడతావు. నువ్వు ముసుగు పెడితే ఆత్మ ఏం చేస్తుంది? ఊరుకుంటుంది. తర్వాత లేచి బద్ధకం వదిలాక అయ్యో లేవవలసిందే,

చేయలేకపోయానే అని ఏడుస్తావు. ఎవడు ఏం చేస్తాడు?

నిజంగా లేచి రెండున్నర గంటలు నువ్వు ధ్యానం చేసిఉంటే ఎంత శక్తి సంపాదిద్దువు? ఒక్కసారి ఆలోచించు? అలా పొందవలసిన శక్తి అంతా కోల్పోయావా లేదా? మరి నీకు ఈ దుఃఖం నుంచి బయట పడాలని కోరిక ఉంటే మటుకు ఉపయోగం ఏమిటి?

అందుకే ఫస్ట్ స్టేజ్ శుభేచ్ఛ కలిగినప్పుడు ఖచ్చితంగా ఈ సాధన మార్గంలోకి వస్తారు. అలాంటి వారే మన దగ్గరికి వచ్చిన వారు.

నాకు మటుకు నేను చాలా మంది గురువుల్ని కలిసాను. పత్రిగారి పరిచయం అయ్యాక ఇంక నాకు ఏది అక్కర్లేదు ఇది నాకు సరిపోతుంది, ఇంక ఇంతకన్నా గొప్పది ఎక్కడా లేదు అని తెలుసుకున్నాను. పత్రి గారినుంచి నేను ఆత్మ అన్నది అర్థమైన తర్వాత, జ్ఞానం పొందాలని తెలుసుకున్నాను. మరి జ్ఞానం పొందాలంటే ఎవరిని ఆశ్రయించాలని చూస్తే అందరి కంటే గొప్పవాడు పత్రి గారు అన్నది నాకు అర్థం అయింది.

అప్పుడు మరి ఆయన ఏం చేస్తున్నాడు? అంటే అందరికీ ధ్యానం చెప్తున్నాడు, జ్ఞానం బోధిస్తున్నాడు అన్నది అర్థమయ్యింది. ఓ ఈ రెండు చేస్తే పత్రిగారిలా మనము ఎదగ వచ్చన్నమాట అని అర్థమయ్యింది. అప్పటి నుంచి నేనుకూడా అంటే 20 ఏళ్ల నుండి ఇప్పటిదాకా వదలకుండా పట్టుకున్నాను. నాన్‌స్టాప్ గా అలా తిరుగుతూనే ఉన్నాను. మరి ఎంతో జ్ఞానం సంపాదించుకున్నాను. నాలాగే మా మేడమ్ కూడా సంపాదించు కుంది. ఆమె రెండు, మూడేళ్లు బద్ధకించింది కాని తర్వాత ఆవిడ కూడా అర్థం చేసుకుంది. ఆవిడ కూడా నాలాగా వదిలిపెట్టకుండా తిరుగుతుంది.

అందుచేత ఎవరైతే ఈ జూమ్ లోకి వస్తారో! ఖచ్చితంగా ఆత్మజ్ఞానం పొంది తీరతారు. ఎవరైతే భీమవరం మూడు రోజుల క్లాసుకి వస్తారో! వాళ్లు ధ్యానంలో మంచి పట్టు పొంది తీరతారు.

బయట కూడా మేము క్లాసులు చెపుతున్నాము కాని టాప్ ప్రిఫరెన్స్ భీమవరానికి ఇవ్వండి అంటాను. కారణం అందరూ బాగా ఎదగడానికి, ధ్యానంలో మంచి పట్టు సంపాదించడానికి. అంతేకాదు ఇద్దరం కలసి పుణ్యక్షేత్రాల్లో ధ్యానం క్లాసులు పెడుతున్నాం. మీకు వీలైతే అక్కడ కూడా పాల్గొనవచ్చు. భీమవరంలో ఉన్నట్టే అక్కడ కూడా ఇద్దరం ఉంటాం.

భీమవరం క్లాసులకి వచ్చేవాళ్ళు కాని, జూమ్ లోకి వచ్చేవాళ్ళు కాని ఈ సప్తజ్ఞాన భూమి కలలో మొదటి భూమికలోకి రావడమే కాదు. అధిగమించినట్లే లెక్క.

## 2. విచారణ

సాధకుడు బ్రహ్మజ్ఞాన ప్రాప్తి ఏ విధంగా పొందాలి అన్న మీమాంసే విచారణ. అంటే ఆత్మ సాక్షాత్కారం ఏ విధంగా పొందాలి? అన్నది తెలుసుకోవాలి. ఇంత కష్టపడి ధ్యానం చేసేది, ఇవన్నీ పాటించేది దేనికి? అంటే ఆ పరిపూర్ణజ్ఞానం కోసమే. దాన్నే బ్రహ్మ జ్ఞానం అంటారు.

మరి ఆ జ్ఞానం పొందాలంటే పత్రి గారు మనకి ఆధ్యాత్మిక త్రిరత్నాలు పాటించాలని చెప్పారు. అవి

1) శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేయడం.

2) ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవడం.

3) ఆత్మ జ్ఞానం బోధించే వారి సందేశాలు వింటూ ఉండటం.

పత్రి గారేకాదు బ్రహ్మర్షి వశిష్టులవారు కూడా ఈ విషయమే చెప్పారు. ఈ మూడు ఆధ్యాత్మిక మార్గంలో రత్నాల లాంటివి అన్నారు.

ఆత్మ జ్ఞానం పొందాలి అంటే ఎవరైనా సరే ఈ మూడు పాటించవలసిందే! మేము ఈ మార్గంలో వచ్చినప్పటినుంచి పాటిస్తూనే ఉన్నాము.

ఇవి పాటించటం వల్ల మాలో ఎంతో మార్పు వచ్చింది, ఎన్నో సత్యాలు తెలుసుకున్నాము, మా తప్పులు ఎన్నో సరిచేసుకున్నాము. మేము ఏవైతే  తెలుసుకున్నామో అవే అందరికీ బోధిస్తున్నాము.

అందుచేత ఈ సప్త జ్ఞాన భూమికలలో రెండవది అయిన విచారణ గురించి మనం తెలుసుకోవాలి. ఇప్పుడు ఎవరైతే ఈ జూమ్ లోకి వస్తున్నారో! ఈ జ్ఞానం వింటున్నారో! వారు ఈ రెండవ భూమిక కూడా దాటారు. ఎందుచేతనంటే ప్రతి ఒక్కరు ఇవన్నీ శ్రద్ధగా పాటిస్తున్నారు.

ఉదయం అంటే ఈ బ్రహ్మ ముహూర్తంలో ధ్యానం చేస్తున్నారు.

ఈ జ్ఞానాన్ని ప్రతి రోజు అమ్మ ద్వారా అయితేనేమి, నాద్వారా అయితేనేమి తెలుసుకుంటున్నారు.

అలాగే ఆత్మజ్ఞానానికి సంబందించిన పుస్తకాలు చదువుతున్నారు. అలా ఏవైతే జ్ఞానం పొందడానికి అవసరమో అలాంటి త్రిరత్నాలు పాటిస్తున్నారు.

ఇవి కాకుండా పత్రి గారు చెప్పినట్టు ఈ జ్ఞాన మార్గంలో సేవ చేయడం. అంటే  మనం తెలుసుకున్న జ్ఞానాన్ని ఇతరులకి పంచడం కూడా చేస్తున్నారు.

ఎందుకంటే పత్రి గారు ఈ సృష్టిలో ఉన్న ఒక గొప్ప సూత్రాన్ని మనకి చెప్పడం జరిగింది. ఆ సూత్రం ఏమిటంటే? **"పంచింది పెంచబడుతుంది."** అంటే ఏది మనం పంచుతామో అది పెంచబడుతుంది అని చెప్పారు.

చూడండి మీకు ధనం కావాలి అంటే, ధనం పంచాలి. అప్పుడు ఖచ్చితంగా ధనం పెరుగుతుంది. నీకు శాంతి కావాలి అంటే, అందరిని శాంతిగా ఉండనివ్వాలి. అప్పుడు నువ్వు శాంతిగా జీవిస్తావు. నీకు హింస వద్దు అంటే, ఏ ప్రాణిని హింసించకూడదు. అప్పుడు నీకు ఎప్పటికీ హింస

రాదు. నీదేమి పోకుండా ఉండాలంటే, నువ్వు ఎవరిది దొంగిలించకు.

అలాగే నీకు జ్ఞానం కావాలి అంటే నీకు తెలిసిన జ్ఞానాన్ని అందరికీ పంచుతూ ఉండు, అప్పుడు నీ జ్ఞానం బాగా పెరుగుతుంది.

పత్రిగారి పరిచయం అయ్యాక, మేము ఆత్మ అని తెలుసుకున్నాక, జ్ఞానమే ఆత్మకు లాభమని తెలుసుకున్నాక, జ్ఞానం పెంచుకోవడానికి, జ్ఞానాన్ని పంచడం మొదలు పెట్టాం. అలాగే మన దగ్గర నేర్చుకున్న వారు కూడా ఆ పనే చేస్తున్నారు.

కానీ సరైన అవగాహన లేనివారు కొంతమంది ఈ జ్ఞానం పంచేటప్పుడు తప్పు చేస్తున్నారు. ఎందుచేతనంటే పంచమన్నారు కదా అని ఉన్నవి లేనివి చెప్తే పెరగడం మాట దేవుడెరుగు, వున్నవి కూడా పోతాయి. వినేవాళ్ళకి తెలియదు అని  నోటికి వచ్చినట్లు చెప్తే, గొప్పల కోసం చెప్తే, ఏదో చెప్పేశాను అని చెప్తే,  మన జ్ఞానం ఇంకా అడుగంటిపోతుంది. అందుచేత ఇక్కడే సాధకులు బాగా అర్థం చేసుకోవాలి, చాలా శ్రద్ధ పెట్టాలి. పంచమన్నారు కదా అని ఏ పుస్తకాలు పడితే అవి చదివేసి చెపితే నష్టపోయేది మీరే.

ఈ పుస్తకాలు లోకంలో కోకోల్లలుగా ఉన్నాయి, కోటానుకోట్లు వున్నాయి. ఏ స్థాయిలో వాడు రాశాడో ఎవడికి  తెలియదు. అవేకాదు ఇప్పుడు చాలామంది యూట్యూబ్లోనూ,  గూగుల్‌లోను  సెర్చ్ చేస్తూ అందులో అన్నీ కరెక్ట్ అనుకుంటూ అవి  ఇతరులకు బోధిస్తున్నారు. అలా అసత్యాలు చెప్తే నష్టపోయేది చెప్పేవారే. అలాంటివారు ఈ ఆధ్యాత్మిక మార్గంలో ఎదగరు సరికదా ఎన్నోజన్మలు వెనక్కి పోతారు.

పత్రిగారు  మానవులందరూ  ఆత్మలే అయినా...  ఈ ఆత్మలు అన్నీ ఒకేస్థాయిలో ఉండవు, ఒకేరకమైన ప్రవర్తన కలిగి ఉండరు అన్నారు.

ఆయన  ఈ ఆత్మల్ని 7 రకాలుగా విభజించారు. అప్పుడే కొత్తగా

జన్మతీసుకున్న ఆత్మను “శైశవాత్మ” అంటారన్నారు.

అలాగే కొన్ని జన్మలు తీసుకున్నాక దానిని ‘‘బాలాత్మ’’ అంటారన్నారు. ఇంకా ఎదిగిన ఆత్మని “యువాత్మ” అంటారన్నారు. ఇంకా చాలా చాలా జన్మలు తీసుకొన్న ఆత్మని “ప్రౌఢాత్మ” అంటారన్నారు. అలా బాగా ఎదిగిన ఆత్మను “వృద్ధాత్మ” అంటారన్నారు. అలా చివరి జన్మకు వచ్చిన ఆత్మని “విముక్తాత్మ” అంటారన్నారు. పూర్ణ జ్ఞానాన్ని పొందిన ఆత్మని ‘‘పరమాత్మ’’ అంటారన్నారు. ఇలాగే ఆత్మల్లో ఎన్నో రకాలుగా వుంటాయన్నారు.

అలా అన్ని రకాల ఆత్మలు రకరకాల ప్రవర్తనతో ఉంటాయన్నారు. అలాంటి వారిలో కొంతమంది జ్ఞానం లేకపోయినా తెలిసింది చెప్తూ వుంటారు. అలాంటివారు కూడా యూట్యూబ్లో పెడుతున్నారు.

యూట్యూబ్లో డబ్బులు రావడం వల్ల ఇప్పుడు చాలామంది జనానికి ఆకర్షణగా ఉండేది చూసి అసత్యమైనా పెడుతున్నారు. అలాంటివి చెప్తే చెప్పే వాడు దెబ్బ తింటాడు.

ఎవరైనా గురువును అనుసరించే జనాన్ని బట్టి అతను గొప్ప గురువు అని నిర్ణయించుకుంటే మీరు బోల్తాపడినట్లే. అందుచేత జ్ఞానం ఉన్నవాడిని నిర్ణయించు కోగలిగితే మీరు అదృష్టవంతులు.

బుద్ధుడు స్పష్టంగా చెప్పాడు వయస్సులో వృద్ధుడిని నేను వృద్ధుడు అనను. బాలుడైనా సరే జ్ఞానం ఉన్నవాడినే నేను వృద్ధుడు అని అంటాను అని అన్నాడు ఆయన.

ఇక్కడ వయసుతో సంబంధం లేదు. వాళ్ల వయసు ఎంత తక్కువైనా జ్ఞానంలో పండితులు అయితే ఖచ్చితంగా వాడు గొప్పవాడు. అందుచేత అటువంటివాళ్ళ సందేశాలు మనం వింటూ ఉండాలి.

అందుచేత ఇక్కడ మనం ఈ విచారణలో ఆధ్యాత్మిక త్రిరత్నాలలో

'ధ్యానం' మొదటిది. ఇక్కడ ఏది సరైన ధ్యానము? అంటే "శ్వాస మీద ధ్యాసే" సరైన ధ్యానం అని తెలుసుకోవాలి. కారణం "శ్వాస మీద ధ్యాస" వల్ల మాత్రమే మనసుతో సహా ఇంద్రియాలు పనిచేయని స్థితికి చేరుకుంటాయి. దాన్నే "ధ్యానస్థితి" అన్నారు. ఆ స్థితిలో సృష్టిలోనే గొప్పవాడైనటు వంటి ఆ పరబ్రహ్మను ఆశ్రయిస్తాము. ఏ బ్రహ్మజ్ఞానం కోసం మనం ఇప్పుడు ఇవన్నీ చెప్పుకుంటున్నామో! తపన పడుతున్నామో! అటువంటి బ్రహ్మ జ్ఞానం కావాలి అంటే ఆ పరబ్రహ్మను ఆశ్రయించ వలసిందే. ఆ జ్ఞానం ఆయన దగ్గరే ఉంటుందికానీ ఇంకెవరిదగ్గర వుండదు. అందుచేత ఆత్మను ఆశ్రయిస్తే ఆ జ్ఞానమే నువ్వు పొందగలుగుతావు. మనకు కావలసింది బ్రహ్మ జ్ఞానం. మోక్షం పొందాలన్నా, నిర్వాణం పొందాలన్నా ఆయన్ని పట్టుకోవాల్సిందే.

అందుచేత సరైన ధ్యానం **'శ్వాస మీద ధ్యాస'** అని తెలుసుకోవాలి. ఇది ప్రతి ఒక్కరు బాగా తెలుసుకోవాలి.

అంతేకాదు ఈ బ్రహ్మజ్ఞానం ప్రాప్తించాలి అంటే ఆత్మజ్ఞానులు వ్రాసినటువంటిపుస్తకాలు చదవాలి.

అలాంటి జ్ఞానం బోధించ గలిగేటువంటి వారి సాంగత్యం చేయాలి, అలాంటి సేవల్లో పాల్గొనాలి. ఇవన్నీ ఖచ్చితంగా చెయ్యాలి. ఇవన్నీ చేస్తే జ్ఞానం ఎందుకు రాదు? ఖచ్చితంగా వస్తుంది.

అందుచేత అవన్నీ మనం ఆచరిస్తున్నాము కాబట్టి మనందరం అర్హత ఉన్న వాళ్ళమే. అందుచేత ఈ భూమిక కూడా మనం దాటినట్లే లెఖ్ఖ.

# 3) తనుమానసం

తనుమానసం అంటే విచారణ ద్వారా సాధన మార్గాన్ని తెలుసుకున్నాం కనుక ఆ సాధనలో నిమగ్నులై ఉండటమే తనుమానసం.

అంటే ధ్యాన, స్వాధ్యాయ, సజ్జన సాంగత్యాలు ఏ రోజు విఘ్నం లేకుండా ఆచరించడమే తనుమానసం అని పత్రిగారు అన్నారు.

అంటే దీన్నే మనం శ్రద్ధఅని చెప్పుకున్నాం. అన్నిటిని శ్రద్ధగా పాటించడమే తనుమానసం. ఇది కూడా మనమంతా పాటిస్తున్నాం. ఈ భూమికను కూడా మనం అధిగమించామనే చెప్పొచ్చు . మరి శ్రద్ధ లేకపోతే ఇన్ని సంవత్సరాల నుంచి మూడు గంటలకి లేస్తారా? స్నానాలు చేసి ధ్యానంలో కూర్చుంటారా? అంతేకాదు పుస్తకాలు చదువుతున్నారు, చెప్పినవన్నీ శ్రద్ధగా వ్రాసుకుంటున్నారు. నా లెక్కప్రకారం ఒక్కొక్కళ్ళకి ఎన్ని పుస్తకాలు అయ్యాయో! అంతేకాదు వాటిని మళ్ళా రిపీట్ చేసుకుంటున్నారు.

ఆ సందేశాలు మళ్ళీ సాయంత్రం జూమ్ లో ప్రతి ఒక్కళ్ళు క్లాస్‌లుగా చెప్తున్నారు. భీమవరం క్లాసులకు కూడా ఎంతోమంది ఎన్నో నెలలనుంచి, ఎన్నో సంవత్సరాల నుంచి కూడా వస్తున్నారు అంటే ఎంత శ్రద్ధఉందో తెలుస్తుంది. మరిజ్ఞానం ఎందుకు రాదండి? ఖచ్చితంగా వస్తుంది.

షిరిడిబాబా కూడా స్పష్టంగా చెప్పారు, జ్ఞానం పొందాలంటే “శ్రద్ధ, సబూరి” అని రెండు చెప్పారు. అంటే చేసే సాధనలో శ్రద్ధ వుండాలి, ఆ సాధనలో వచ్చేటువంటి ఇబ్బందులు ఏమైనా ఉంటే వాటిని సహనంతో ఓర్చుకోగలగాలి అన్నారు. ఈ రెండు ఉంటే చాలు ఎంత ఎత్తుకైనా ఎదుగుతారు అని ఆ రెండే స్పష్టంగా చెప్పారు ఆయన.

దానినే “తితీక్ష” అని శంకరాచార్యుల వారు అన్నారు. అందుచేత

శ్రద్ధకి తోడు సహనం కూడా ఉండాలి.

శ్రీ కృష్ణభగవానుడు కూడా స్పష్టంగా చెప్పారు 'శ్రద్ధావాన్ లభతే జ్ఞానం' అని.  ఆ జ్ఞానం కోసమే ఇప్పుడు మనం ఈ పాట్లు అన్నీ పడుతున్నాం?

మరి జ్ఞానం ఎందుకు? ప్రాథమికంగా మన కర్మలన్నీ రహితం చేసుకోవడానికి. అంటే ఏ కర్మలు అయితే ఇలా జన్మలు కలిగిస్తున్నాయో! మనం వద్దన్నా కూడా ఈ జన్మలు వస్తున్నాయో! ఆ జన్మలన్నిటిని  లేకుండా చేసుకోవడానికే ఈ కర్మలు రద్దు చేసుకోవడం.

అది జ్ఞానం వల్లనే సాధ్యం అవుతుంది. కానీ కర్మ విపాక ధ్యానం వల్ల సాధ్యం కాదు. అందుచేత మనం ఏ స్టేజ్ లో ఉన్నామన్నది తెలుసుకుంటూ వుండాలి. ఎందుచేతనంటే చేసింది వృధా కాకూడదు, ఫలితం లేకుండా ఉండకూడదు. అందుచేత ఎవరినివారు తప్పనిసరిగా సెల్ఫ్ చెక్ చేసుకోవాలి. ఏమైనా లోపాలు ఉంటే సరిచేసుకొని ఇంకో స్టెప్పు ఎదగటానికి ప్రయత్నం చేయాలి.

అందుచేత గురువు గైడెన్స్ ఉండాలి. నేను చాలా మందిని చూస్తున్నాను, ఎవరికి వాళ్లు మేము "శ్వాస మీద ధ్యాసే" చేస్తున్నామండి అంటారు. మరి అలా ఎన్ని సంవత్సరాలు చేస్తారు? అలా ధ్యానం ఒక్కటి చేస్తే జ్ఞానం ఎక్కడ వస్తుంది? కర్మలు ఎలా దగ్ధం అవుతాయి? ఆత్మ సాక్షాత్కారం ఎలా కలుగుతుంది?

కర్మలు ఉన్నంత కాలం ఆత్మ సాక్షాత్కారం పొందలేరు. అందుచేత ముందు కర్మలు అన్ని రహితం కావాలి. దానికి జ్ఞానం అగ్నిలా ప్రజ్వరిల్లాలి.

ఏదో కొద్దిపాటి జ్ఞానం ఉంటే సరిపోదు. అదే ఈ సప్తజ్ఞాన భూమి కలలో మనకి  వివరించబడింది. ఏ భూమికకి చేరుకుంటే మనం ఈ కర్మలు అన్ని పోతాయి అన్నది తెలుసుకొని ఆ స్టేజ్ కి చేరడానికి

ప్రయత్నించాలి. సహజంగా సామాన్యులకి ఇవ్వేమి అర్థం కావు, ఆసక్తి కూడా ఉండదు. అందుకే నేను అంటాను ఈ ధ్యాన మార్గంలోకి వచ్చినా కూడా ఈ ఆత్మ జ్ఞాన సందేశాలు అందరికి ఆసక్తిని కలిగించవు.

జ్ఞానాసక్తి ఉన్నవారు ప్రపంచంలోనే చాలా కొద్దిమంది ఉంటారు. ఇంత శ్రద్ధగా వినలేరు, వాళ్లకి బోర్ కొడుతుంది . ఉరుకే కూర్చొని ధ్యానం చెయ్యమంటే చేస్తారు, శాకాహార ర్యాలీలలో పాల్గొనమంటే పాల్గొంటారు, ఆర్గనైజేషన్ చేయమంటే చేస్తారు. అంతేకానీ కూర్చొని జాగ్రత్తగా వింటూ, ఇవన్నీ రాసుకుంటూ, వాటిని జాగ్రత్తగా ఆచరిస్తూ జ్ఞానం పెంచుకోమంటే వాళ్లకి చాలా కష్టం. అందుచేత చాలా కొద్దిమందికే ఈ ఆసక్తి ఉంటుంది.

సహజంగా ఎవరికైనా సంసారంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి, సమస్యలు ఉంటాయి, కొన్ని బాధ్యతలు ఉంటాయి. టైము కేటాయించడం కూడా చాలా కష్టం, అయినా సరే మనలో శ్రద్ధ ఉంటే ఎంత అవకాశం వుంటే అంత దృష్టిపెడతాం. పత్రి గారు చెప్పారు కదా నీ సమయాన్ని వృధా చేయకు అని.

అలాగే పత్రీజీ సంసారం చూసుకుంటూనే ఈ నిర్వాణానికి ప్రయత్నించు అంటారు. సంసారాన్ని వదలమని అనరు, స్త్రీ తన పనులు తాను చేసుకోవాలి, పురుషుడు తాను చేయవలసిన డ్యూటీ తాను చేయాలి. అవి చేస్తూ ఖాళీ సమయాన్ని వృధా చెయ్యొద్దు అని పత్రీజీ అంటారు. పనికిరాని మాటలు మాట్లాడేకంటే? పనికి రాని వీడియోలు, టీవీలు చూసేకంటే! అక్కర్లేని కాలక్షేపం చేసేకంటే! అవసరం లేని ఫంక్షన్స్‌కి వెళ్లేకంటే! ఆ సమయాన్నంతా జ్ఞానానికి కేటాయించుకుంటే... ఒకవేళ మనం శరీరాన్ని వదిలిపెట్టినా కూడా పుణ్య లోకాలకు చేరుకుంటాం, ఆ పుణ్యాన్ని అనుభవిస్తాం.

తర్వాత మళ్ళా జన్మ తీసుకున్నప్పుడు ఏ ఇబ్బందులు లేని

శ్రీమంతుల గృహంలో కాని , యోగుల గృహంలో కాని, మంచి సహకారం లభించే జన్మ తీసుకోగలుగుతాం.

మిగతా వాళ్ళకి అలా కాదు, వాళ్లకు ఉన్నకర్మలలో వారు కోరుకున్న కర్మలను బట్టి, దానికి తగ్గ జన్మ ఎలాట్ చేయబడుతుంది. వాడు మోసాలు చేశాడు, అధర్మంగా సంపాదించాడు, ఎంతో మందిని నష్టపరిచాడు, అలాగే హింస చేసాడు ఏమవుతుంది? ఆ అనుభవం పొందాలి కాబట్టి ఖచ్చితంగా అలాంటి జన్మ తీసుకోవాల్సి వస్తుంది.

కానీ ఎవరైతే ఈ మార్గంలో కొంచెం కష్టం అయినాసరేపట్టు వదలకుండా, శ్రద్ధగా కొంచెం ఇబ్బంది అయినా కూడా చేస్తూంటే ఇవన్నీ తొలగిపోయి గొప్ప జన్మ మనకు లభిస్తుంది. నేను ఒక్కటే చెప్తున్నాను, ఇప్పుడున్న జీవితం చూసి ఇంక నా బతుకు ఇంతేనా అని మీరేమి నిరుత్సాహ పడనక్కర్లేదు, బాధ పడక్కర్లేదు. గుర్తు పెట్టుకోండి ఈ సృష్టిలో ఏది శాశ్వతం కాదు. అంటే మీకు ఉన్న పేదరికము శాశ్వతం కాదు, మీకున్న కష్టాలు శాశ్వతం కాదు, మీకు వున్న అంగవైకల్యం శాశ్వతం కాదు. కుటుంబంలోని బాధలు శాశ్వతం కాదు.

కాని పట్టు వదలకుండా ఈ జ్ఞాన మార్గంలో అన్నీ పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు లేని జన్మ మీకు వస్తుంది. మీరు ఎంత తపనతో ఈ జన్మలో సాధించాలి అనుకున్నారో! మీ తపన తీరేటట్టుగా అటువంటి జన్మ మీకు లభిస్తుంది. మీరు అలా చేసుకుంటూ వెళ్ళండి. ఇబ్బందులు ఉన్నా సరే పట్టు వదలకుండా చేస్తే, ఈ జన్మలో కూడా మీరు చేసిన దాన్ని బట్టి మీకు అనుకూలిస్తూ వుంటుంది. మీకున్న ఇబ్బందులు కొద్దికొద్దిగా తొలగి పోతాయి, మీ కర్మల యొక్క తీవ్రత కూడా తగ్గిపోతుంది, మీ ఆర్థిక ఇబ్బందులు మెల్లిమెల్లిగా తగ్గిపోతాయి, ఆరోగ్యపరమైనటువంటి ఇబ్బందులు అధిగమిస్తారు. ఆరు మాసాలు అనుభవించాల్సింది మూడు

మాసాలలోనే బయట పడిపోతారు, చాలా హ్యాపీగా ఉంటారు.

మీ కుటుంబంలో పరిస్థితులు కూడా మారిపోతాయి. మీ మాట విననోళ్ళు కూడా వింటూ ఉంటారు. కాని ఈ జ్ఞాన మార్గంలో మీ శ్రద్ధ తగ్గకూడదు. అందుచేత మరొక్కసారి చెప్తున్నాను మనందరం చాలా చాలా అదృష్టవంతులం. ఏ రోజు విఘ్నం లేకుండా ఆచరించడమే 'తనుమానసం' అన్నారు పత్రి గారు. విఘ్నం  లేకుండా అంటే ఆటంకాలు లేకుండా, అంటే మానకుండ, అంటే శ్రద్ధగా ఆచరించాలి. అందుచేత మన శ్రద్ధ వదలొద్దు, ఇంకా శ్రద్ధ పెంచుకుందాం.

## 4) సత్వాపత్తి

పత్రి గారు ఏం చెప్పారంటే సత్వాపత్తి అంటే శుద్ధ సాత్వికం సాధించడమే సత్వాపత్తి అని అన్నారు. అంటే తమోగుణం, రజోగుణం అన్నవి పూర్తిగా శూన్యమైన స్థితి. సాత్వికంలో కూడా పరాకాష్ట. దానినే శుద్ధ సాత్వికం అంటారు.

పత్రి గారు ఇంకో వివరణ ఇచ్చారు. తమో గుణం అంటే సోమరి తనం–బద్దకం. ఇది మనందరం అధిగమించిన వాళ్లమే. తెల్లవారుజామున 3:00 కి లేవడం,ఆ స్నానాలు చేసి కూర్చోవడం, ఇవన్నీ చేస్తున్నామంటే తమోగుణాన్ని మనం అధిగమించినట్టే.

రజోగుణం అంటే నాకు తెలుసు అనే గర్వం, అహంకారం. కానీ ఇది కూడా మనం అధిగమించాం. ఎందుచేతనంటే నాకే తెలుసు అని అనుకునే వాడు ఇంక నేర్చుకోవడానికి ఆసక్తి చూపించడు. నేను మాస్టర్ అయిపోయాను ఇంకా నేను నేర్చుకునేదేముంది అనే భావంలో ఉంటాడు. కానీ మనందరం ఇంకా... ఇంకా నేర్చుకుంటూనే వున్నాం. అందుచేత ఈ రెండు మనం దాటినట్టే. సత్వాపత్తిలోకి వచ్చినట్టే లెక్క .

ఎందుచేతనంటే సాత్వికంలోకి వచ్చినా కూడా, కొంతమందిలో ఇంకా తమోగుణ లక్షణాలు కొన్ని ఉంటాయి, రజోగుణ లక్షణాలు కూడా కొన్ని ఉంటాయి. అంటే సాత్వికంలోకి వచ్చారు కానీ ఆ లక్షణాలు పోలేదు అనుకోండి అంటే ఆ బద్ధకం వున్నా నాకు తెలుసు, అబ్బో నేను పుస్తకాలు చదివాను, నేను ఎన్నో తెలుసుకున్నాను అనేటటువంటి భావంలో వున్నా సత్వాపత్తిలోనికి రానట్టే!

ఇక్కడ సత్వాపత్తి అంటే శుద్ధ సాత్వికం అని చెప్పుకున్నాం. ఈ శుద్ధత్వంలో మొత్తం 3 స్థాయిలు చెప్పుకోవచ్చు.

శుద్ధము, పరిశుద్ధము, మహా పరిశుద్ధము.

అంటే శుద్ధ సాత్వికము. ప్రారంభ దశలో శుద్ధము అంటాము. మనసు ఇంకా శుద్ధం అవుతే పరిశుద్ధము అంటాము.

మనసు అసలు ఉందా? లేదా? అనే స్థితిలో ఉంటే మహా పరి శుద్ధము అంటాము.

కానీ ఎవరైతే మహా పరిశుద్ధ స్థితి అంటే పూర్తి శుద్ధ సాత్విక స్థితికి రాగలుగుతారో వారు ఈ భూమికను కూడా దాటిన వారవుతారు. దాటకపోతే మెహర్ బాబా వారు చెప్పినట్టు మధ్యస్థ భూమికలలో చిక్కుకున్నట్టే లెక్క. అందుచేత ఈ తమోగుణ లక్షణాలు కానీ, రజోగుణ లక్షణాలు కానీ పూర్తిగా అధిగమించగలగాలి. వాటి ప్రభావం పూర్తిగా పోవాలి.

ఈ 4వ జ్ఞానభూమిక గురించి పత్రిగారు ఏమన్నారు అంటే ధ్యాన, స్వాధ్యాయ, సజ్జన సాంగత్యాల ద్వారా సాధన తీవ్రస్థాయికి అందుకున్న స్థితి. అప్పుడు వాళ్ళు ఏం చేస్తారంటే? ఆ తీవ్రత ద్వారా అపారమైన శక్తి సంపాదించుకొని , నాడీ మండలం పూర్తిగా శుద్ధి చేసుకుంటారు. వాళ్లకి మనసు పూర్తిగా కంట్రోల్ అవుతుంది అన్నారు.

అదే యోగి అయిన స్థితి. 'అహం బ్రహ్మాస్మి' అని చక్కగా సిద్ధాంత పరంగా తెలుసుకున్న స్థితి.

ఈ నాలుగో జ్ఞానభూమిక ఏమిటంటే ధ్యాన, స్వాధ్యాయ, సజ్జన సాంగత్యాల ద్వారా సాధన తీవ్రస్థాయి అందుకొన్న స్థితి. ఈ స్థితిలో మనసు పూర్తిగా కంట్రోల్ అవుతుంది. వారికి అరిషడ్వర్గాలు అంటే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అన్నీ వాళ్ళ అదుపులో ఉంటాయి. ఇక్కడ మనసు పూర్తిగా కంట్రోల్ అయితే ఏ పరీక్షలు అయితే ఈ ఆధ్యాత్మిక మార్గంలో పెట్టబడుతూ వుంటాయో అంటే కీర్తి, కాంత, కనకం వాటిని కూడా అధిగమించగలుగుతారు.

అందుచేత పత్రి గారు ఏమన్నారంటే? మనసు పూర్తిగా కంట్రోల్ అవుతే ఈ నాలుగో భూమికలోకి  నువ్వు వచ్చినట్టు లెక్క అన్నారు. అంటే అప్పుడే యోగి అయిన స్థితి అన్నారు. భగవద్గీతలో చెప్పారు కదా! అందరికంటే యోగి గొప్పవాడని . అటువంటి యోగి అయిన స్థితి అన్నారు.

ఆయన ఇంకా ఏం చెప్పారంటే? భగవద్గీతలో "యోగో భవతి దుఃఖః" అని చెప్పబడింది. అంటే దుఃఖం వాడిని ఏమీ చేయదు. ఈ స్థితిలోకి వస్తే, ఇది సాధిస్తే చాలా గొప్ప స్థితి పొందినట్టు. అసలు ఈ జన్మలో ఈ 4వ భూమిక సాధిస్తే చాలు. తరువాత ఉన్న భూమికలు ఖచ్చితంగా ఒక్క జన్మలోనే పూర్తి చేసుకోగలుగుతారు అని తెలుసుకోవాలి.

నేను కూడా ఇదొక్కటి సాధించండి, దీని కోసం కష్టపడండి అని చెప్తాను. ఒకరకంగా మనం ఈ భూమికలోనే ఉన్నాం. ఎవరి స్థాయిలో వాళ్లు వున్నారు. మనం అంతా కూడా రకరకాల స్థాయిల్లో ఉన్నాము. ప్రారంభ, మధ్య, చివరి. ఇందులో చివరి స్థితే శుద్ధ సాత్వికం. అదే యోగి అయిన స్థితి. అహం బ్రహ్మాస్మి అని చక్కగా సిద్ధాంతపరంగా తెలుసుకున్న స్థితి.  మనం అంతా తెలుసుకున్నాం. ఇంకా చెప్పాలంటే "బ్రహ్మ విదుడు"

అయిన స్థితి.

ఇంకా చెప్పాలంటే ఈ శుద్ధ సాత్వికం చివరి స్థితికి వస్తే ఆంజనేయ స్వామితో పోల్చవచ్చు. శుద్ధ సాత్వికంలో ఉన్నవాడే ఆంజనేయస్వామి. సాత్వికంలో ఉండేవాడు విభీషణుడు, రజోగుణంలో ఉండేవాడు రావణాసురుడు, తమో గుణంలో ఉండేవాడు కుంభకర్ణుడు, నిర్గుణ స్థితికి చేరుకున్న వాడే శ్రీరామచంద్రుడు. ఇది పూర్ణజ్ఞానం పొందిన స్థితి.

కానీ మనం ఆ మూడు దాటి, ఈ స్థితి సాధించే ప్రయత్నంలో వున్నట్టు. ఇంకా కష్టపడదాం, ఇంకా బాగా శ్రద్ధ పెడదాం, సాధిద్దాం జన్మ ధన్యం చేసుకుందాం. ఇది దాటి మీరు 5వ భూమికలోకి కూడా రాగలిగితే మీరు చాలా చాలా గొప్ప వాళ్లే. మీకు ఇంక ఎవరూ చెప్పాల్సిన పని లేదు. అలాంటి సాధకులు చాలా గొప్ప స్థితికి చేరుకున్నట్లు లెక్క.

ఈ స్థితికి రావాలి అని శ్రీకృష్ణ భగవానుడు కూడా 2వ అధ్యాయము 45వ శ్లోకంలో చెప్పడం జరిగింది.

**శ్లో॥ త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున**
**నిర్ద్వన్ద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ (భ.గీ.2-45)**

తా:- ఓ అర్జునా వేదాలు త్రిగుణాత్మకములగు సంసార విషయాలను తెలుపు చున్నవి. నీవు త్రిగుణాలను వదిలిన వాడవుగాను, ద్వందములు లేనివాడవుగాను, నిరంతరము శుద్ధసత్వమును ఆశ్రయించిన వాడవుగాను, యోగక్షేమముల దృష్టి లేని వాడగుము, ఆత్మజ్ఞానివి కమ్ము.

ఇది సాధిస్తే కృష్ణుడు చెప్పిన దాన్ని సాధించినట్లు లెక్క. సాత్వికాన్ని కూడా అధిగమించటమే శుద్ధ సాత్వికం. వాడే బ్రహ్మ విదుడు, వాడే మరి సత్వాపత్తి అనే స్థితిని సాధించిన వాడు. గొప్పవాళ్ళంతా చెప్పింది అదేనండి అందుచేత ఈ తమోగుణ, రజోగుణ లక్షణాలు మనలో నుంచి పూర్తిగా పోవాలి. ఏమాత్రం ఆ లక్షణాలు కనబడకూడదు. అదే మనకి పత్రి గారు

చెప్పింది. ఈ స్థితిలోకి రావడమే గొప్ప. ఈ స్థితిని సాధించడం ఇంకా ఇంకా గొప్ప.

ఇక్కడ గురువు ఏం చేస్తాడు అంటే ఆ లక్షణాలు మనలో కాస్త కనిపిస్తూ ఉంటే హెచ్చరికలు చేస్తూ ఉంటాడు. మనల్ని వెనక్కి వెళ్ళనివ్వడు. మనకి ఫోన్ చేయటమో, ఏమిటి నువ్వు మళ్ళా వెనక పడ్డావు అని చెప్పటమో, లేకపోతే ఎక్కడైనా కొంచెం పొరపాట్లు జరిగితే, వాళ్లను మళ్ళా సరైన దారిలో పెట్టి, ఇంకా అటువంటి పొరపాట్లు జరక్కుండా హెచ్చరించడం అన్న సహాయం గురువు చేయగలడు.

ఎక్కడ మనం ఆగిపోయాం, ఎక్కడ పొరపాటు చేస్తున్నాము అన్నది తెలియాలంటే ఈ సత్వాపత్తి తప్పనిసరిగా ప్రతి ఒక్కళ్ళు పదే పదే చదువుకోవాలి. ఇది చాలా ముఖ్యం. మిమ్మల్ని ఎవరైనా విమర్శించవచ్చు, దూషించొచ్చు, కానీ మన మనసు మన అదుపులో లేకపోతే నన్ను అంటాడా? అని మీరు అఫెండ్ అయితే మీలో అహం ఉన్నట్టే. గుర్తు పెట్టుకోండి వాళ్ళు నన్ను అనేది ఏంటి? వాళ్ళు నన్నేమి అనగలరు అని అనుకుంటూ వాటికి లోను కాకూడదు.

వాళ్ళేదో చేసుకుంటారు మనకేంటి? మనం అహం బ్రహ్మోస్మి అని చక్కగా సిద్ధాంతపరంగా తెలుసుకున్న స్థితిలో ఉన్నాము. అంటే నేను ఆత్మను అని తెలుసుకున్నాము. ఎప్పుడైతే నేను ఆత్మని అన్న అవగాహన కలిగిందో, ఈ దేహం నేను కాదు అని అర్థమైనట్లేగా! అప్పుడు ఈ దేహానికి వున్న పేరు నేను కాదు అని తెలుసుకున్నట్టేగా! అప్పుడు ఈ పేరుతో మనల్ని విమర్శించినా, అవమానించినా, కించపరిచినా, ఏం చేసినా ప్రతి స్పందించరు. వాడు నన్ను ఏమీ చేయలేడు అనే అవగాహన ఉంటే ఎందుకు స్పందిస్తాము.

నేను ఆత్మ అన్న అవగాహన ఉంటే మన గురించి ఎవ్వడు

ఏమనుకున్నా మనకు అనవసరం, మన పని మనం మానకూడదు. అంతే కాదు ఇతరులు ఏమనుకుంటారో అని ఏమీ చెయ్యకూడదు. జ్ఞాని ఇతరులు ఏమనుకుంటారో అని ఏ పని చెయ్యడు. అలా చేస్తే మీ ఎదుగుదలను మీరు ఆపుకున్నవారు అవుతారు. మీకు ఇవ్వబడిన అవకాశాన్ని నష్టపోయిన వారు అవుతారు.

పైలోకాల్లో ఎంతో ఎదురు చూడగా, ఎదురు చూడగా మనకి ఈ దేహం లభించింది. ఆత్మ అయిన మనము పైనుంచి వచ్చాం. నేను ఈ పనులు సాధిస్తాను, నేను ఈ జ్ఞానం పొందుతాను, నా లక్ష్యాన్ని సాధిస్తాను, నేను ఆ మోక్షం పొందుతాను, నాకు మళ్ళా దేహం ఇవ్వండి అని అక్కడి వాళ్లని బతిమాలుకున్నాక ఈ దేహం వారు ఎలాట్ చేశారు.

అందుచేత వచ్చిన ఈ దేహాన్ని ఆత్మ లాభం కోసం ఉపయోగించ కుండా వృధా చేస్తే నష్టపోయేది మనమే. దేహాన్ని ఎందుకు నష్ట పెట్టుకోవాలండి? ఒక్కరోజు వృధా చేస్తే, ఆత్మని ఎంత నష్టపరిచామో అన్నది మీకు అర్థమవుతే ఒక్కరోజు కాదు కదా, ఒక్క క్షణం కూడా మీరు వృధా చేయరు.

దేహ అవసరాలు చూసుకుంటూ ఉన్న సమయం వృధా చేయకూడదు. శ్రీకృష్ణ భగవానుడు కూడా చెప్పారు కదా? త్రిగుణాలను అధిగమించాలి అన్నారు, శుద్ధసత్వాన్నే ఆశ్రయించాలన్నారు. అదే ఈ సత్వాపతి అన్నది. ద్వంద్వాలు లేని వాడుగా ఉండాలన్నారు. గెలుపు ఓటములు, నిందా స్తుతులు, మానవమానాలు ఇవన్నీ సమ స్థితిలో వుండాలన్నారు.

అందుచేత ఈ భూమిక మనం సాధించగలిగితే, చాలు. ఇది దాటి తర్వాత భూమికకి మీరు చేరుకోగలిగారంటే చాలా అదృష్టవంతులు. అది మీ పట్టుదలను బట్టి ఉంటుంది. సంసారంలోనే నిర్వాణం అని. పత్రిగారు

స్పష్టంగా చెప్పారు. అందుచేత సంసారాన్ని ఏమి వదలొద్దు. ఎన్ని ఆటంకాలు ఉన్నా మీరు పట్టువదలకుండా మీ ప్రయత్నం కొనసాగించండి. ఏ ఆటంకాలు లేని మరుజన్మ అన్నది మీకు దొరుకుతుంది. అప్పుడు అదే ఆఖరి జన్మ అవుతుంది.

ఇప్పటి వరకు మనం నాలుగు భూమికల గురించి తెలుసుకున్నాం. భూమికలు అంటే స్థితులు.

మానవుడు మానవ జన్మలో ప్రవేశించినప్పటి నుంచి జన్మలేని స్థితికి చేరుకోవడానికి రకరకాల స్టేజ్‌లు దాటుతూ వుంటాడు. వీడు ఎంత ఎదిగాడు అన్నదాని కోసం ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా చెప్పుకుంటూ వచ్చారు.

శ్రీ కృష్ణ భగవానుడు గుణాల్లో చెప్పారు. తమోగుణంలో ఉన్న వాడి లక్షణాలు, రజోగుణంలో ఉన్న వాడి లక్షణాలు, సాత్విక గుణంలో వున్న వాడి లక్షణాలు, శుద్ధ సాత్వికంలో ఉన్న వాడి లక్షణాలు ఇలా చెప్పుకొచ్చారాయన. చివరకు నిర్గుణము పరాకాష్ట అన్నారు.

అలాగే పత్రి గారు ఆత్మస్థితులు అని చెప్పారు. వాటిని ఇంతకు ముందు కూడా చెప్పుకున్నాం.

అలాగే ఇంకా కొంతమంది చక్రాల్లో చెప్తారు. కొంతమంది చక్రాలు యాక్టివేట్ అయిపోతాయి అంటారు. చక్రాలు యాక్టివేట్ అవ్వడం కాదు, నీ స్థాయి పెరిగితే, అంటే ఆత్మస్థితి పెరిగితే వున్న చక్ర స్థితినుండి పై చక్రస్థితికి వచ్చావు అని చెప్తారు.

అలా మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞ అని చెపుతారు. సహస్రారం అన్నది చక్రం కాదు కానీ అది చివరి స్థితి. ఇలా ఒక్కోళ్ళు, ఒక్కొక్క రకంగా చెపుతూ ఉంటారు.

ఇంకా కొంతమంది డి.ఎన్.ఏ అని చెపుతారు. వాటినే డైమెన్షన్స్

అంటారు.

అలాగే కొంతమంది యోగులు భూమికలుగా చెప్తారు. వాటినే సప్తజ్ఞాన భూమికలు అంటారు. ఆధ్యాత్మికంగా, జ్ఞానపరంగా మనం ఏ స్థితిలో ఉన్నామో ఆ స్థితిని సూచించేదే ఈ భూమిక.

అలా ఒక్కొక్కళ్ళు మానవుల జ్ఞానపరమైన ఎదుగుదలను ఒక్కో రకంగా చెప్తారు. నువ్వు ఆధ్యాత్మికంగా ఎదుగుతూ ఉంటే ఈ భూమికలోకి వచ్చావు. నువ్వు ఆత్మ పరంగా ఎదుగుతూ ఉంటే ఈ భూమికలోకి వచ్చావు అని చెప్తూ ఉంటారు. అంటే మనల్ని మనం పరీక్షించుకోవడానికి, మనం ఏ స్థితిలో ఉన్నామో తెలుసుకోవడానికి మనం చేసే ఈ సాధనలు, కృషి ఎంత ఫలితాన్ని ఇచ్చాయో తెలుసుకోవడానికి ఈ కొలమానాలన్నీ మనకి బాగా ఉపకరిస్తాయి.

ఓహో! నేను ఇంత సాధన చేస్తున్నాను, ఈ స్థాయికి వచ్చానన్న మాట, ఇంకా ఈ స్థాయికి రావాలన్నమాట. ఇప్పుడు చేసే కృషి సరిపోదు, ఇంకా బాగా కృషి చేయాలి అని అర్థం అవుతాయి, అందుచేత ఇవన్నీ కూడా మనకి  కొలమానాలు. ఎంత చేస్తే మటుకు ఏ స్థాయిలో వున్నాము అన్నది తెలియాలిగా? ఊరికే చేస్తే ప్రయోజనం ఏముంది?

మనమంతా నాలుగో భూమికలో ఒక్కొక్కరు ఒక్కో స్థితిలో రక రకాలుగా ఉన్నాం . కానీ మొత్తం అంతా నాల్గవ భూమిక లోకి వచ్చినట్టేలెక్క. కొంచెం శ్రద్ధ పెడితే నాలుగో భూమిక 'సత్వాపత్తి' అన్నది కూడా దాటేస్తాం.

అంతేకాదు చివరిదైన తురియం స్టేజ్ సంపాదించడానికి చాలా దగ్గరకు వచ్చినట్టే. అందుచేత ఇక్కడ మనం కొంచెం  బాగా కష్టపడాలి, బాగాశ్రద్ధ చూపించాలి.  ప్రాపంచిక వ్యవహారాల పట్ల ఆసక్తి తగ్గించుకోవాలి. ఈ నాలుగవ భూమిక అయిన సత్వాపత్తిని దాటగలిగితే, 'అసంసక్తి' అనే భూమికలోకి వస్తాం. 'అసంసక్తి' అంటే ఏమిటో తెలుసుకుందాం.

# 5. అసంసక్తి

అంటే దివ్యచక్షువు ఉత్తేజిత మవుతున్న స్థితి. శరీరం మరియు సంసారం రెండూ తాత్కాలికమైనవే అని సంపూర్ణంగా తెలుసుకున్నస్థితి. కనుక ఈ రెండింటి మీద పూర్తిగా అనాసక్తి పొందితే అసంసక్తి అంటారు.

దీనినే శ్రీకృష్ణ భగవానుడు 'పద్మపత్ర మివాంభస' అన్నారు. అంటే తామరాకు మీద నీటి బొట్టులా ఉండడం. అయితే వీరికి సంసారంలో అనాసక్తి ఉన్నా, ధర్మనిష్ఠుడు మరి కర్మ నిష్ఠుడుగా ఉంటారు.

తనువు పట్ల, సంసారం పట్ల తటస్థ దృష్టి కలిగి ఉంటారు. దివ్యచక్షువు ఉత్తేజితమైంది కనుక సత్య ద్రష్ట కాబోతున్నాడు. కనుక పూర్తిగా దాని మీదే ఆసక్తిని, ఏకాగ్రతను నిలుపుతాడు. ఇదే అసంసక్తి అంటారు.

ఈ స్థాయికి వచ్చిన వారిని "బ్రహ్మవిద్వరుడు" అని అంటారు. నాలుగవ స్టేజ్ కి వస్తే "బ్రహ్మవిదుడు" అంటారు. ఈ బిరుదులు కూడా స్థితులేనండి.

ఆ స్టేజ్ కి వస్తే నువ్వు ఆ అర్హత పొందావు అని లెక్క. ఆ స్టేజ్ కి రాకుండా బిరుదు ఇచ్చినా కూడా రానట్టే లెక్క. అందుచేత బిరుదులు పెద్ద గొప్పేమీ కాదు.

అందుచేత పత్రిగారు చెప్పినటువంటి ఈ విషయాలు కొంచెం డీటైల్ గా తెలుసుకుందాం. అసంసక్తి అంటే దివ్యచక్షువు ఉత్తేజితమవుతున్న స్థితి. ఇక్కడ మీరు గుర్తు పెట్టుకోండి మీరు ఎదుగుతున్నప్పుడు, సాధన బాగా చేస్తున్నప్పుడు, స్వాధ్యాయం, సాంగత్యం ఇవన్నీచేస్తున్నప్పుడు, సాధనా తీవ్రతను బట్టి మీ దివ్య చక్షువు ఉత్తేజితం అవ్వచ్చు.

ఇక్కడ ఒకటి గుర్తుపెట్టుకోవాలి అంటే మూడో కన్ను ఆక్టివేట్ అవ్వకపోతే నేను ఈ స్టేజికి రానట్టా? అనే డౌట్ వస్తుంది. కాని మీకు

అది అవ్వాలని కూడా లేదు. పత్రి గారు చాలా సార్లు చెప్పారు. మూడో కన్ను కనక మనకి గత జన్మల్లోనే అయిపోయి ఉంటే ఎంత సాధన చేస్తున్నా సరే ఈ జన్మలో మనకి ఆక్టివేట్ అవ్వదు. కారణం మనం కొత్త అనుభవాల కోసం, కొత్త పాఠాలు నేర్చుకోవడం కోసం వచ్చాం కాబట్టి. ఇంకా జ్ఞాన స్థితి పెంచుకోవడానికో ఏవో పనులు చేయడానికో! వస్తాం.

జ్ఞానం సంపాదించుకొనేవాడి తర్వాత పని ఏమిటంటే? తాను పొందిన జ్ఞానాన్ని, అందరికీ పంచుతూ ఉంటాడు. అంచేత ఈ భూమికలో ఉన్న వారి యొక్క మరికొన్ని లక్షణాలు తెలుసుకుందాం. వీళ్ళకి శరీరం మరియు సంసారం ఈ రెండు తాత్కాలికమైనవే అని సంపూర్ణంగా తెలుసుకున్నవారు. ఈ శరీరము ఉండదు, ఈ సంసారము ఉండదు. శంకరాచార్యుల వారు చెప్తారు కదా! తనువు మాయ, ఈ సంసారం మాయ అని; ఇవన్నీ కొంతకాలం ఉండేవి అంటే శాశ్వతమైనవి కావు అని పూర్తిగా తెలుసుకున్నవారు. అందుచేత వీళ్లకు వాటి మీద అంత ఆసక్తి ఉండదు. అంటే దేహం మీద, దేహ సంబంధమైన సుఖాలు, భోగాలు, సంపాదన లాంటి వాటి మీద అంత ఆసక్తి ఉండదు. వస్తే వస్తాయి, లేకపోతే లేదు. ఏదో తన డ్యూటీ చేసుకుంటాడు అంతే. వాటి మీద పూర్తిగా అనాసక్తి వుంటుంది. అలాంటి అనాసక్తే "అసంసక్తి" అంటారు.

అంతకు ముందులా సినిమాలు చూడాలని, ఏదో ఎంటర్‌టైన్మెంట్ పొందాలని, ఆ ఊరు వెళ్లాలి, లేకపోతే ఇక్కడికి వెళ్లాలి, ఇక్కడున్న గొప్ప విషయాలు చూడాలి అన్న ఆసక్తి ఉండదు. హిమాలయాలకు వెళ్లాలి, లేకపోతే ఊటీ వెళ్ళాలి, లాంటివి ఏమి ఉండవు. వాడి దృష్టి అంతా ఒక్కటే– ఆధ్యాత్మికంగా, ఆత్మ పరంగా ఎదగాలి, ఇంకా జ్ఞానం సంపాదించుకోవాలి, జ్ఞానంలో పరాకాష్టకు వెళ్ళాలి. అదే వాడి దృష్టి. ఇలాంటి వాళ్ళ ప్రవర్తన ఎలా ఉంటుందంటే శ్రీకృష్ణుల వారు చెప్పినట్టు 'పద్మపత్ర మివాంభస'

అంటే 'తామరాకు మీద నీటి బొట్టులా' ఉంటుంది.

మీరు చూడండి తామరాకు మీద నీటి బొట్లు ఉంటాయి, తామరాకుతో కలిసే ఉంటాయి కానీ తామర ఆకుకి ఏమాత్రం అంటుకోవు. అలాగే సంసారం లోనే ఉంటాడు కానీ మమకారం వుండదు.

అందుకే 'పడవ నీటిలో ఉండాలి కానీ, పడవలో నీరు ఉండకూడదు అంటారు'. అంటే 'నువ్వు సంసారంలో ఉండాలి కానీ నీలో సంసారం వుండకూడదు' అంటారు.

సంసారంలో ఉంటావు, భర్తకు ఏం కావాలో అది చూస్తావు, అలాగే భార్యకి ఏం కావాలో అది చూస్తాడు, ఆ పిల్లలకి ఏం కావాలో అది చూస్తారు, ఒకవేళ వాళ్ల కర్మవశాన వాళ్లకేదైనా జరిగితే వాళ్లకి కావలసిన సాయం చేస్తారు, ఉపశమనం కలిగిస్తారు, అంతే తప్ప ఏడుస్తూ కూర్చోరు. మా అబ్బాయి బతుకు ఇలా అయిపోయింది, నా బతుకు ఇలా అయిపోయింది, మా ఆయన పోయాడు, నా భార్య పోయింది, నా పిల్లలు పోయారు, ఇంక నా జీవితం ఎందుకు? నేను ఉండి ఉపయోగం ఏంటి? ఇలాంటివేమీ అనరు. ఏమనుకుంటారంటే వాడి ప్రణాళిక ప్రకారం వాడు నిష్క్రమించాడు. ఇక నేను చేయవలసిన పని నేను చేస్తాను అన్న దాని మీద దృష్టి ఉంటుంది. అంతేకానీ ఏడుస్తూ కూర్చోరు. గుర్తుపెట్టుకోండి, చేయవలసిన పనులు మానరు. ఏది జరిగినా, మంచిదే అన్నట్టుగా వుంటారు, తాను చేయవలసిన పనులు చేసుకుంటారు.

అలాగే కర్మలు చేస్తూనే వుంటారు, ధర్మంగా జీవిస్తూ వుంటారు. అందుచేత తనువు పట్ల, సంసారం పట్ల తటస్థ దృష్టి కలిగి వుంటారు. అంతేకాదు వీడికి దివ్యచక్షువు ఉత్తేజితం అయ్యింది కనుక సత్యద్రష్ట కాబోతున్నాడు. సత్యద్రష్ట అంటే ఆత్మసాక్షాత్కారం పొందబోతున్నాడు. అందుచేత వాడి దృష్టి అంతా పూర్తిగా దాని మీదే ఉంటుంది, వాడి ఆసక్తి

దాని మీదే ఉంటుంది.

రమణ మహర్షి చూడండి. ఆత్మ మీదే దృష్టి, ఇంక దేని మీద వుండదు. మన పత్రి గారిని చూడండి ఆయన మాటలన్నీ ఆత్మ సంబంధమైనవే వుంటాయి. ఆయన పనులన్నీ ఆత్మ సంబంధమైనవే ఉంటాయి. ఆయన ఆలోచనలన్నీ ఆత్మసంబంధమైనవే ఉంటాయి. ఆయన నేను ఆత్మ అన్న అనుభూతి పొందారు. దీనినే 'అసంసక్తి' అంటారు. ఇటువంటి స్థితికి వచ్చిన వారిని 'బ్రహ్మవిద్వరుడు' అంటారు.

ఈ స్టేజ్‌కి వస్తే కనుక ఖచ్చితంగా మీరు శరీరం వదిలాక జనాలోకం దాటతారు. మనం ఎన్నోసార్లు చెప్పుకున్నాం, జనాలోకం దాటగలిగితే చాలా గొప్పవారు అని. ఈ జ్ఞానం సంపాదించుకున్న వాళ్లు, ఈ సాధన చేసి ఈ స్టేజ్ కి వచ్చినవాళ్లు, ఖచ్చితంగా జనాలోకం దాటతారు. వీరు పరాకాష్టకు వచ్చినవాళ్లు, చివరి స్థితికి వచ్చిన వాళ్లు.

పత్రిగారు కొంతమందికి బిరుదులు అవి ఇస్తూ ఉంటారు. బిరుదులు అంటే పెద్ద గొప్ప ఏమీ కాదు! ఆయన 'బ్రహ్మ విదుడు' అని, 'బ్రహ్మవిద్వరుడు' అని, 'బ్రహ్మ విద్వరిష్ఠుడు' అని ఇస్తూ వుంటారు.

నేను పత్రి గారిని అడిగాను. ఏమండీ! మీరు బిరుదులు ఇస్తున్నారు, మరి మేము ఆ స్థాయికి వచ్చామా? అని అడిగితే బాబు! వచ్చినా ఇస్తాము, వస్తారని ఇస్తాము అన్నారు.

అందుచేత ఇక్కడ చాలా కృషి ఉండాలి . ఈ సంసారంలో ఎక్కడ మీరు అంటుకుపోయినా మీరు ఈ స్టేజికి రాలేరు. అందుకే నేను కాస్త మమకారం తగ్గించుకోండి అంటాను. అంతేకానీ వాళ్ళనేమీ వదలొద్దు, పిల్లల్ని కానీ, భార్యను కానీ, భర్త కానీ వదలొద్దు అంటాను. వాళ్లతో సంసారం చేయండి అంతే కానీ సంసారం వదలవలసిన పని లేదు అంటాను. భుక్తికి సంపాదించుకోండి, ఉద్యోగం చెయ్యండి, ఏదైనా చిన్న

వ్యాపారం చెయ్యండి, కానీ అందులో మునిగి పోవద్దు అంటాను. 'సంసారంలో నిర్వాణం' అంటే ఈ నిర్వాణ మార్గంలో సంసారాన్ని వదలనక్కరలేదు, సంసార సుఖాలు వదలక్కర్లేదు. అన్నీ అనుభవించవచ్చు. నీ దృష్టి భోగాల మీద ఉంటే లేదనే బాధ ఉంటుంది. నీ దృష్టి ఆత్మజ్ఞానం మీద ఉంటే భోగాల గురించి ఆలోచించవు అని చెప్తాను.

అందుచేత మన దృష్టి సంసారం మీద ఉండాలా? ఆత్మ జ్ఞానం మీద ఉండాలా? అన్నది మనం తెలుసుకోవాలి. నేను ఆత్మను అన్నది నీకు ఎంత నిర్ధారణ అయితే ఆత్మజ్ఞానం మీద నీకు అంత ఆసక్తి పెరుగుతుంది. ఆత్మకే ప్రాముఖ్యం ఇస్తావు. ఆత్మ గురించే ఆలోచిస్తావు. ఆత్మ కర్మలే చేస్తావు, ఆత్మసేవలే చేస్తావు, ఆత్మ బాధ్యతలే నిర్వహిస్తూ వుంటావు, ఆత్మ పనులే చేస్తూ ఉంటావు, ఆత్మ ఎదుగుదలే చూస్తావు, ఆత్మ గొప్పతనం అర్థం చేసుకుంటావు, ఆత్మ ఉన్నతే చూస్తావు.

నేను దేహం అనుకుంటే సంసారం గురించి ఆలోచిస్తావు, సుఖాలు, భోగాల గురించి ఆలోచిస్తావు, కుటుంబం గురించి, బంధువుల గురించి ఆలోచిస్తావు, వాళ్లకి ఏదైనా అయితే బాధపడతావు.

నువ్వు ఆత్మ మీద దృష్టి పెట్టినప్పుడు – వాళ్ళకి ఏదైనా అయినా, వాళ్ళు చేసుకున్న కర్మ అనుభవిస్తున్నారు, ఆ కర్మ అయిపోతే మళ్ళా బయటపడతారు దానికి బాధపడేదేంటి అని అర్థం చేసుకుంటావు. నీకు కష్టం వచ్చినా అలాగే భావిస్తావు.

కారణం నువ్వు గతంలో ఏదో చేయకూడని పనులు చేసావు కష్టం వచ్చింది, ధ్యానం చేస్తూ కొంచెం ఓపిక పడితే కొన్నాళ్ళకి కర్మ తీరిపోతుంది, నువ్వు బయటపడతావు. అందుచేత చేయవలసింది బాధపడడం కాదు, ఓపిక పట్టాలి. అంతేకాదు నువ్వు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే, తొందరగా బయటపడవచ్చు కూడా.

మీరు, ఆత్మ అయిన మీ గురించి ఆలోచిస్తే ఆధ్యాత్మికంగా ఎంతో ఎదుగుతారు. కానీ ప్రస్తుతం అంతా సంసారంలో లీనమైపోతున్నారు. పిల్లలు, మనవలు, మునిమనవల గురించే ఆలోచిస్తారు. వాళ్లే ప్రపంచం, వాళ్లే సమస్తం. కాని అందరిమీద అన్నిటి మీద మమకారం వదలాలి. తన గురించి అంటే ఆత్మ గురించి ఆలోచించాలి.

ఎందుచేతనంటే? ఏ శరీరం నేను అని భావించావో! ఏ శరీరం కోసం జీవితం అంతా అంకితం చేశావో! కష్టపడ్డావో! చివరికి ఆ శరీరం ఉండదు. చనిపోయినప్పుడు ఆ శరీరం నుంచి నువ్వు బయటకు వస్తావు. అప్పుడు తెలుస్తుంది ఇదేంటి నేను శరీరం కాదా? అరే! ఇన్నాళ్లు శరీరమే నేను అనుకున్నాను. ఇంతా చేసి నేను పైన ఉన్నాను, శరీరం మంచం మీద కదలకుండా పడి ఉంటుంది అన్నది ప్రత్యక్షంగా చూస్తావు. కాసేపటికి శరీరాన్ని తీసుకెళ్లి స్మశానంలో బూడిద చేసేస్తారు.

అప్పుడు పైనుంచి చూస్తూ అనుకుంటావు, బూడిద అయిపోయే దాని కోసమా ఇన్నాళ్లు నేను ఇంత పాటు పడ్డాను, ఇన్ని తప్పులు చేశాను, పాపాలు చేసి కర్మలు పెంచుకున్నాను. ఎంత పొరపాటు చేశాను, ఇంతకీ ఆ శరీరం నేను కాదన్నమాట! అప్పుడు తెలుసుకుంటావు నేను ఆత్మను అని. కాని అంతా అయిపోయింది ఇప్పుడు ఏమిచేస్తావు చేయడానికి ఏమీ లేదు.

అప్పుడు అనుకుంటావు ఆత్మనైన నేను లాభం పొందటానికి నాకు ఇవ్వబడినటువంటి గొప్ప బహుమతి ఆ శరీరం అన్నమాట! ఆ శరీరాన్ని ఉపయోగించి నేను చేయవలసిన పనులు చేస్తే ఎంత లాభం పొందేవాడిని. ఆ శరీరంతో ధ్యాన సాధన చేయించివుంటే? పుస్తకాలు చదివించివుంటే? ఆధ్యాత్మిక సందేశాలు విని ఉంటే? దానితో సేవలు చేయించివుంటే? నేను ఎంత లాభం పొందేవాడిని అని అప్పుడు అనిపిస్తుంది. ఆ లాభాలు

సంపాదించుకోవడానికే ఈ శరీరం నేను తీసుకున్నాను అన్నది అప్పుడు అర్థమవుతుంది.

కానీ ఈ స్థాయికి వచ్చినవాడు, ఈ జ్ఞానం సంపాదించుకున్న వాడు, ఈ శరీరము, సంసారము రెండూ తాత్కాలికమైనవే అని సంపూర్ణంగా తెలుసుకుంటాడు. వాటి మీద ఆసక్తి ఉండదు. సినిమాలు చూడడు, ఫంక్షన్స్‌కి వెళ్ళడు, పార్టీలకు వెళ్లడు, సమయం వృధా చేయడు.

అందుచేత ఈ స్థితికి వచ్చినవాడు వాటన్నిటినీ అధిగమిస్తాడు. అలా అవన్నీ మీరుకూడా అధిగమించ గలిగితే మీరు ఈ స్థితికి వచ్చినట్టే! మిమ్మల్ని కూడా 'బ్రహ్మవిద్వరుడు' అని పిలవొచ్చు.

ఇటువంటి చోట మనం చిక్కుపడి పోకుండా గురువు సహాయం చాలా అవసరం. కారణం గురువు మనకి ఇవన్నీ గుర్తు చేస్తూ ఉంటాడు, నువ్వు ఎక్కడ పడిపోతావు? ఎక్కడ జారిపోతావు?అని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటాడు.

సహజంగా గురువుచెప్పింది శిష్యుడికి నచ్చదు. ఎందుచేతనంటే? ఒక గొప్ప మార్గంలోకి వచ్చి, గొప్ప మార్గంలో పయనిస్తూ, ఎదుగుతూ... తెలియక వీళ్ళు చేసే కొన్ని తప్పుల వల్ల, చేయకూడని పనులవల్ల వెనక్కి జారిపోతారు. వాడు అలా జారకూడదని గురువు చెప్పినా కూడా వాళ్లకి అర్థం కాదు. కాని తన ధర్మంగా గురువు చెపుతూనే ఉంటాడు. కాని ఈయన ఇలా చెప్తాడు ఏంటి? అని అనుకునే వాళ్ళు ఉంటారు. అంతేకాని గురువు మనకి సహాయం చేస్తున్నాడు, మనం జారిపోకుండా, మనం వెనక్కి వెళ్ళిపోకుండా చేస్తున్నాడు అనే భావం ఉండదు. కాని గురువు ఏం చేస్తాడు? చెప్పడం వరకే ఆయన ధర్మం.

పెద్దలు చెప్తారు కదా? మామిడి చెట్టుకి ఎన్నో పూలు పూస్తాయి, కొన్నే పిందెలుగా మారుతాయి, కొన్నే ఎదుగుతాయి, ఇంకా కొన్ని మటుకే

బాగా పెద్దవి అవుతాయి, కొన్నే పండుగా అవుతాయి అంటారు. అంటే మధ్య మధ్యలో ఎన్ని రాలిపోతాయో చూడండి. పూలన్నీ పళ్ళు అవుతే చెట్టు నిలబడుతుందా? ఇలా ఒక్కొక్క స్టేజిలో కొంతమంది రాలిపోతూ వుంటారు.

కానీ ఆ గురువు యొక్క సహాయం అనుసరించి ఎక్కడా తప్పటడుగు వేయకుండా కొనసాగిస్తూ ఉంటే 10 జన్మల్లో సాధించవలసింది ఈ జన్మలోనే సాధిస్తాము. అందుచేత ఆ గురువు మాటలు వింటూనే ఉండాలి.

అందుచేత గురువు యొక్క సహాయం చాలా చాలా అవసరం అన్న విషయం తెలుసుకోండి. అవతార్ మెహర్ బాబా లాంటివారు చెప్పారు అంటే సామాన్యమైన విషయమేమీ కాదు.

## 6.పదార్థ భావన

ఇప్పుడు ఆరవ భూమిక 'పదార్థభావన' గురించి చెప్పుకుందాం.

పదార్థభావన అంటే దివ్యచక్షువును క్షుణ్ణంగా ఉపయోగించు కుంటున్న వాడు. మనం ఐదవ భూమికలో అసంసక్తి అని చెప్పి, అక్కడ మనం దివ్యచక్షువు సంపాదించుకునే అవకాశం ఉందని చెప్పాం. ఆ దివ్యచక్షువుని క్షుణ్ణంగా ఉపయోగించు కుంటున్నవాడు ఆరవ భూమికకు చేరుకున్నట్టు.

అంతేకాదు ప్రతి పదం యొక్క అర్థంలో, ప్రతి వస్తువు యొక్క భావంలో ప్రత్యక్షంగా నివసిస్తున్నవాడు. వీరిని పెద్దలు ఏమన్నారు అంటే 'బ్రహ్మ విద్వరీయుడు' అని అన్నారు. ఇదే 'సిద్ధత్వస్థితి'. దీనినే 'సవికల్ప సమాధిస్థితి' అని కూడా అంటారు. 'సవికల్ప సమాధిస్థితి' అంటే ఎన్నో సమాధానాలు దొరికినా ఇంకా కొద్దిగా సంశయాలు ఉన్న స్థితి.

దివ్యచక్షువు క్షుణ్ణంగా ఉపయోగించుకుంటున్నవాడు ఈ ఆరవ

భూమికలోకి వచ్చినవాడు. మనం ఇంకొక విషయం కూడా చెప్పుకున్నాం ఏమిటంటే? ఈ జన్మలో కొంతమందికి దివ్యచక్షువు ఉండొచ్చు, ఉండక పోవచ్చు. కాని గత జన్మలలోనే ఆ దివ్యచక్షువు ఉత్తేజితమై ఆ అనుభవాలు పొందినప్పుడు, ఈ జన్మలో మరికొన్ని కొత్త అనుభవాల కోసం జన్మ తీసుకుని ఉండొచ్చు. అందుచేత మూడవ కన్ను పెద్ద అవసరమేమీ కాదు. దాని గురించి ఏమీ చూడక్కర్లేదు. నాకు ఇంకా ఉత్తేజితం అవ్వలేదు ఏమిటి అని భావించనక్కర్లేదు, బాధపడనక్కర్లేదు. మిగతా విషయాలు ఎలా ఉన్నాయి? జ్ఞానం ఎలా ఉంది? అన్నవి చూసుకోవాలి.

ఒకసారి మనం అది కూడా కొంచెం చూద్దాం. ఆత్మజ్ఞానం పొందిన వాడి ప్రవర్తన ఎలా ఉంటుంది? అది ఒక్కసారి చూసుకొని ఆ రకంగా మనం వుంటే కనుక మనం గొప్ప స్థితిలోకి వెళ్ళినట్టే. ఒకవేళ ఎక్కడైనా లోపాలు ఉంటే దాన్ని సరిచేసుకుని అవి సాధించే ప్రయత్నం కూడా మనం చేయొచ్చు తప్పేమి లేదు.

చూడండి మెహర్ బాబా చెప్పినటువంటిసందేశం మనకు అర్థం కావాలి అంటే ఆయన చెప్పిన ప్రతి పదానికి అర్థం తెలియాలి. అప్పుడే మెహర్ బాబా చెప్పిన ఆ సందేశం మనకి బాగా అర్థమవుతుంది.

పత్రి గారు ప్రతి పదం యొక్క అర్థం తెలుసుకున్నవాడు. అందుచేత ఆయన లాగే మనం కూడా వాడే ప్రతి పదానికి అర్థం తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆయన ప్రతి పదానికి అర్థం చెప్పేవారు. పదం అర్థం అవుతే సబ్జెక్టు ఎందుకు అర్థం కాదు?

అందుచేత ఈ స్థితికి వచ్చిన బ్రహ్మ విద్వరీయునికి ప్రతి పదం యొక్క అర్థం తెలుస్తుంది. జీసస్ ఏమన్నారు అంటే "To start with the word" అన్నారు. దీని అర్థం ఎవరైనా సరే 'పదం' నుంచి నేర్చుకోవాలి.

ఎందుచేతంటే నీకు ఆ వాక్యంలో పదం అర్థం కాకపోతే వాక్యం

అర్థం కాదు .వాక్యం అర్థం కాకపోతే ఆ పేరా అర్థం కాదు. పేరా అర్థం కాకపోతే ఆ పేజీయే అర్థం కాదు. ఆ పేజీ అర్థం కాకపోతే ఆ టాపిక్ అర్థం కాదు. ఆ టాపిక్ అర్థం కాకపోతే ఆ పుస్తకమే అర్థం కానట్టు లెక్క.

ఇప్పుడు న్యూ ఏజ్ బుక్స్ వల్ల అర్థం కాక ఎవరికి తోచింది వాళ్ళు చెపుతున్నారు, అందుకే మన సొసైటీలో చాలా కన్ఫ్యూజన్ అవుతున్నారు. చదివేవాళ్ళకు, వినేవాళ్లకు అర్థంకాక హయ్యర్ సబ్జెక్టు అనుకుంటున్నారు.

వ్రాసినవారు మన ప్రాంతం కాకపోవడం, మనభాష కాకపోవడం వల్ల ఆ పదాలకు అసలైన అర్థం, అంతరార్థం మనం తెలుసుకోవటానికి కొంచెం కష్టమవుతుంది.

అందుకే పత్రి గారు ఏమంటారంటే భగవద్గీత అర్థం కావాలంటే పాండిత్యం సరిపోదు వాడు ధ్యానం చేయాలి జ్ఞానం బాగా సంపాదించుకొని ఉండాలి వాడే భగవద్గీతకు అసలు అర్థం చెప్పగలడు అంటారు.

అందుచేత మీరు ఏ పుస్తకం చదివినా సరే గబగబా చదువుకుంటూ వెళ్లిపోవడం కాదు. మీకు తెలియని పదం ఒకటివచ్చినప్పుడు ముందు దాని అర్థం తెలుసుకొని తర్వాత విషయాలు చదవాలి. దాని అర్థం తెలుసుకోకుండా చదువుతే మీకు ఏమీ అర్థం కానట్టేలెక్క.

అందుకే నేను స్పిరిచ్యువల్ బుక్స్ చదివినప్పుడు టైం తీసుకోవాలని అంటాను. ఒక్కోసారి ఒక్కో పేరా దగ్గరే చాలా టైం పడుతుంది. చూడండి మీకే అర్థం కాకపోతే ఇతరులకు అర్థం అయ్యేటట్టు ఎలా చెప్పగలరు? అందుచేత చెప్పడం ప్రధానం కాదు, వినే వాడికి అర్థం అయిందా? లేదా? అన్నది ముఖ్యం. ఎందుచేతనంటే వినే వాడికి అర్థమవుతేనే ఆచరిస్తాడు అర్థం కాకపోతే విన్నది వదిలేస్తాడు. మరి చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటి? బాగా ఆలోచించండి?

ఇప్పుడు మీరు చూడండి పత్రి గారు తులసీదళం అని ఒక పుస్తకం వ్రాశారు. కొన్ని గ్రంథాలలో ఉన్న సారాన్ని తీసి ఒక్కొక్క పేజీలో వ్రాశారు. అలా పత్రీజీ ఎన్నో గ్రంథాలలోని సారమంతా ఆ పుస్తకంలో వ్రాయడం జరిగింది. ఆ పుస్తకంలోని విషయాలు నేర్చుకునేకొద్దీ మీ జ్ఞానం పెరుగుతుంది.

అలా ప్రతీ విషయం అవగాహన చేసుకున్నవాడు, దేనినైనా అర్థమయ్యేటట్టు చెప్పగలిగినవాడు, ఏ విషయమైనా అనర్గళంగా మాట్లాడగలిగిన వారిని 'బ్రహ్మ విద్వరీయుడు' అంటారు.

ఈ స్థాయికి వచ్చిన వాళ్ళని సిద్ధత్వం పొందారు, సిద్ధులు పొందారు అంటారు. ముందు సిద్ధత్వం రావాలి, అంటే ఫైనల్ స్టేజికి ముందు స్థితి అన్నమాట. అందుకే ఈ ఆరవ భూమిక గురువు యొక్క సహాయం లేకుండా దాటడం చాలా కష్టం అన్నారు మెహర్ బాబా వారు.

ఇక్కడ సాధన చాలా తీవ్రంగా, శ్రద్ధగా ఉండాలి. సంసారం మీద, భోగాల మీద అనాసక్తి ఉండాలి, జ్ఞానం పట్ల, ఆత్మ పట్ల ఆసక్తి ఎక్కువ ఉండాలి. అప్పుడే ఇటువంటి స్థితికి చేరగలుగుతారు. లేకపోతే మధ్య భూమికలోనే ఉండిపోతారు.

చూడండి పండితులు చాలా అద్భుతంగా చెప్తారు, వేల మందిని, లక్షల మందిని ఆకర్షిస్తారు. కాని ఆ విద్య మోక్షాన్ని ఇవ్వలేదు. అందుకే పత్రి గారు ఎంత పండితుడైనా ధ్యానం చేసే వాడికి సరిపోడు అంటారు. ధ్యానం చేసేవాళ్ళలో కూడా ఈ స్థాయికి రావడం అంటే సామాన్యమైన విషయం కాదు.

ఎందుచేతనంటే? మీరు 5వ భూమికలోకి వస్తే 6వ భూమిక గురించి అర్థమవుతుంది. మీరు రెండవ భూమికలో ఉండి ఈ ఆరవది చెప్తే ఏమి అర్థమవుతుంది?

దీన్నే సవికల్ప సమాధిస్థితి అని కూడా అంటారు. సవికల్ప సమాధిలో ప్రతి పదానికి అర్థాలు తెలుసుకోగలుగుతారు, దివ్యచక్షువు ఉపయోగించుకోగలుగుతారు.

పత్రిగారు ఏమన్నారంటే? సవికల్ప సమాధిలో ఎన్నో సమాధానాలు దొరికినా ఇంకా కొద్దిగా సంశయాలు ఉంటాయి.

కారణం సృష్టిలో కనపడని లోకాలు ఎన్నో ఉన్నా యి, కనపడని మాస్టర్లు ఎంతోమందిఉన్నారు, కనపడని విషయాలు ఎన్నో ఉన్నాయి వాటిని గురించి పూర్తిగా ఏమి తెలుస్తుంది? అందుచేత ఈ స్థితికి వచ్చినా తెలుసుకోవలసినవి చాలా ఉంటాయి.

సమాధిస్థితి అంటే మనసు శూన్యం కావడం, లేదా మనసు పరిపూర్ణంగా ఆత్మలో లీనం అవ్వడం. ఒకరకంగా నేను వేరు పరమాత్మ వేరు కాదు, ఇద్దరు ఒక్కటే అన్న అనుభూతి చెందడం. "అహం బ్రహ్మోస్మి" అన్న అనుభవం పొందడం.

దీన్నే "జీవబ్రహ్మైక్యం" అంటారు. అంటే జీవుడు వేరు, బ్రహ్మ వేరు కాదు ఇద్దరు ఒక్కటే అన్నది అనుభవంలోకి రావడం.

ఈ స్థితిలోకి వస్తే ప్రవర్తన పూర్తిగా మారిపోతుంది. అందుచేత అంతా ఒక్కటే అయినపుడు ఎవరు మీద అసూయ ఉంటుంది? ఎవరి మీద ద్వేషం ఉంటుంది? ఎవర్ని విమర్శిస్తారు?

అందుచేత చాలా గొప్ప స్థితికి వచ్చినట్లు. ఇక్కడికివస్తే మనసు ఆత్మలో లీనం అయినట్టు.

అందుచేత ఈ స్టేజికి రావడం చాలా కష్టం కాబట్టే గురువు సహాయం ఉండాలి అని చెప్తారు. ఎందుచేతనంటే? గురువు ఏ విషయమైనా నిర్మొహమాటంగా, కఠినంగానే చెప్తాడు. చాలామందికి బాధ కలగవచ్చు, కాని ఎదగాలి అనుకున్నవాడు అది అర్థం చేసుకొని దానికి అనుగుణంగా

ప్రవర్తించాలి.

ఈ స్థితికి వచ్చిన వారు తపోలోకానికి చేరుకుంటారు. కాని సత్యలోకానికి  చేరుకోలేరు. తర్వాత భూమికకి  వెళ్తేనే సత్యలోకానికి చేరుకుంటారు.

సత్య లోకానికి ముందు ఉండే భూమిక 'పదార్థభావన' అంటారు. తర్వాత 'తురీయం' అంటారు. అందుచేత తురీయం అంటే ఏమిటి? ఆ భూమికలో ఎటువంటిస్థితి ఉంటుంది అన్నవి చెప్పుకుందాం.

# 7. తురీయం

మెహర్ బాబా ఇంకా ఏం చెప్పారంటే? ఎవరైతే ఈ ఆధ్యాత్మిక మార్గంలో  ప్రవేశించారో వారికి గురువు యొక్క సహాయం చాలా చాలా అవసరం అన్నారు. అంతేకాదు సాధకుడు  ఏ విద్యలో నిష్ణాతుడు అవ్వాలన్నా అంటే పరిపూర్ణుడు కావాలన్నా గురువు యొక్క సహాయం చాలా అవసరం అని తెలుసుకోవాలి. కారణం గురువు  ఆ మార్గంలోని మెలకువలు అన్నీ తెలుసుకోవడమే కాదు, ఎంతో అధ్యయనం చేసినవాడు కాబట్టి,  అటువంటి గురువు సహాయం లభిస్తే సాధకుడు తాను అనుకున్నది తేలికగా సాధించగలుగుతాడు.

మరి ఎవరు గురువు అంటే నీ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని కలిగించగలవాడే గురువు. అటువంటి గురువు సహాయం లేకపోతే సాధకుడు మధ్యస్థ భూమికలలో ఆగిపోతారు, అటువంటివారు ఇక ఆరవ భూమికను ఎలాదాటతారు చెప్పండి?

'తురీయ స్థితి' మానవుని యొక్క పూర్ణ వికాస స్థితి, పరిపూర్ణ స్థితి. సిద్ధుడు బుద్ధుడు అయిన స్థితి. అందరిని యోగులుగా, సిద్ధులుగా, బుద్ధులుగా మలచడానికి అంటే తయారు చేయడానికి, కంకణం కట్టుకొని అంటే దృఢంగా నిశ్చయించుకొని, ఆ పరిశ్రమలో పూర్తిగా నిమగ్నమై

వున్న వాళ్ళనే బుద్ధుడు అంటారు. ఈ స్థితినే 'సహస్ర దళ కమలం' అంటే 'వెయ్యి పడగల పాము' అంటే 'సహస్రారస్థితి' అంటారు. ఈ స్థితి పొందిన వాడు ఒక్కొక్కరిని యోగిగా మలచినప్పుడల్లా, సహస్ర దళ కమలంలో ఒక్కొక్క రేకు విచ్చుకుంటుంది. వీరిని 'బ్రహ్మ విద్వరిష్ఠుడు' అంటారు.

ఇది అర్థం చేసుకోకుండా చాలామంది చక్రాలు యాక్టివేషన్ ధ్యానం చేయిస్తారు. వాళ్లు ఏం చెప్తారు అంటే ధ్యానంలో కూర్చోబెట్టి మొట్టమొదటి రోజు నీ మూలాధార చక్రం యాక్టివేట్ అయిపోయింది అనుకో అంటాడు. వాళ్లు అయిపోయినట్టు ఫీల్ అవుతారు. మర్నాడు స్వాధిష్ఠాన చక్రం యాక్టివేట్ అయిపోయిందనుకో అంటాడు. వాళ్లు అలా ఫీల్ అవుతారు. ఆ తరువాత మణిపూరక చక్రం యాక్టివేట్ అయిపోయింది అనుకో అంటాడు మళ్ళా యాక్టివేట్ అయిపోయినట్టుగా ఫీల్ అవుతారు.

అలా ఇంకొకరోజు అనాహత చక్రం, ఇంకోరోజు విశుద్ధ చక్రం, ఇంకోరోజు ఆజ్ఞా చక్రం, ఆఖరిరోజు సహస్రార చక్రం యాక్టివేట్ అయిపోయింది అని అనుకో అని గైడింగ్ మెడిటేషన్ లో చెపుతారు. వాడు అది ఫీల్ అవుతాడు. ఇంకా ఏమని చెబుతారంటే నువ్వు పరిపూర్ణ స్థితి చేరుకున్నావు అని అనుకో! అంటాడు. చేసేవాళ్ళు అలా ఫీల్ అవుతారు.

ధ్యానం అయిపోయాక మీ అనుభవాలు చెప్పండి అంటాడు. అప్పుడు వాళ్ళు నా సహస్రారం కూడా యాక్టివేట్ అయిపోయిందండి, ఏంటో నెత్తిమీద గురగురలాడుతుంది అని ఒకడు, ఏదో నాకు అటు ఇటు తిరుగుతున్నట్టు అనిపించింది అని ఒకడు, ఇలా రకరకాలుగా చెపుతారు.

అప్పుడు ఆ మాష్టర్ నీకు సహస్రారం ఆక్టివేట్ అయిపోయిందయ్యా అంటాడు. వీడు పొంగిపోతాడు. అంతేకానీ అంతకన్నా ఆలోచించరు.

ఎందుచేతనంటే పత్రిగారు ఈ ఏడు చక్రస్థితులు యాక్టివేట్ అవ్వాలి

అంటే ఎవ్వరికైనా నాలుగు ఐదు వందల జన్మలు పడుతుంది అని చెప్పడం జరిగింది. మరి ఈ ఏడు రోజులలోనే గైడింగ్ ధ్యానంలో యాక్టివేట్ అయిపోతే ఇంకేముంది చెప్పండి? అలా అవుతే  భూమి మీద ఉన్న వాళ్ళంతా వారం రోజులలో మోక్షం పొందేస్తారు కదా? ఆలోచించండి ఎలా పొందుతారు చెప్పండి? ఈ గైడింగ్ మాస్టర్లు జనాలని అలా వెర్రోళ్ళని చేస్తున్నారు .

గుర్తుపెట్టుకోండి ఇక్కడ అనుకోవడం కాదు,  ఏదైనా సరే సహజ స్థితిలోకి రావాలి.  అలాంటి సహజ స్థితి అన్నది విశేష కృషి చేత సాధ్యమవుతుంది కానీ అది అనుకుంటే, ఊహించుకుంటే, భావిస్తే ఎలా అయిపోతుందండి? ఏంటో మాస్టర్లు సాధకులను అలా పిచ్చోళ్ళని చేస్తున్నారు.  మరి చక్రం యాక్టివేషన్ కావడం అంత తేలిక ఏమి కాదండి. కనీసం ఒక్కొక్క చక్ర స్థితి నుంచి దాటాలి అంటే 100 నుంచి 150 జన్మలు పడుతుంది అన్నారు పత్రిగారు.

మూలాధారంలో నుంచి బయటపడాలంటే తమో గుణం నుంచి బయటపడాలి. స్వాధిష్టానం నుంచి బయట పడాలంటే రజోగుణం నుంచి బయటపడాలి. మణిపూరక చక్రంలో నుంచి బయటపడాలంటే సాత్విక గుణంలో నుంచి బయటపడాలి. విశేషంగా కృషి చేస్తూ మెల్లిమెల్లిగా అనాహత, విశుద్ధ స్థితి నుంచి బయటపడాలంటే శుద్ధ సాత్వికం లో నుంచి బయటపడాలి ఆఖరికి – ఆఖరి చక్రం అయిన ఆజ్ఞా చక్రం లోకి రావాలి అంటే ఆ నిర్గుణ స్థితికి చేరుకోవాలి. అక్కడి నుంచి సహస్రారస్థితి పొందాలి అంటే తురీయ స్థితి సంపాదించాలి.

మొదటి స్థితిలో కొన్ని ఎక్కువ జన్మలు పడతాయి తర్వాత 50 జన్మలు అలా ఎదుగుతూ ఉంటారు. ఇప్పుడు మనకి ఉండే ఆసక్తి, మనం చేసే సాధన, మనకున్న శ్రద్ధను బట్టి మనం 350 జన్మలు దాటి ఉన్న వాళ్ళమని  చెప్పుకున్నాం.

ఇక్కడ మీరు ఎవరు అని కాదు, మీరు స్త్రీ అవ్వచ్చు. పురుషుడు అవ్వచ్చు, డబ్బు ఉండొచ్చు డబ్బు లేకపోవచ్చు. ఏ కులం అవ్వచ్చు, ఏ మతం అవ్వచ్చు, ఏ ప్రాంతం అవ్వచ్చు మీరు ఖచ్చితంగా 350 జన్మలు దాటి ఉన్నారు. అంటే మీరు 350 నుంచి 400 మధ్యలోనే ఉంటారు. మీ భర్తలు ఉండకపోవచ్చు, మీ పిల్లలు వుండకపోవచ్చు. మీ తల్లిదండ్రులు ఉండకపోవచ్చు. మీ భార్యలు ఉండక పోవచ్చు. మీ బంధువులు వుండక పోవచ్చు కాని మీరు ఆ స్థితిలో ఉన్నారు. మరి అలాంటి కుటుంబంలోనే ఎందుకు జన్మ తీసుకున్నారు? అంతే అటువంటి అనుభవాలు పొందడానికి. అంటే మీరు అనుభవాలు పొందవలసినవి కొన్ని ఉన్నాయి అందుకే దానికి అనుగుణంగా అలాంటి కుటుంబంలో అలాంటి ప్రదేశంలో జన్మించారు.

మన మధూనే తీసుకోండి తాటికల్లు తీసుకొని జీవించే కుటుంబంలో జన్మించాడు, కాని వాడు చెయ్యవలసిన పని అది కాదు అందుకే అక్కడ వుండలేకపోయాడు. హైదరాబాదు కట్టు బట్టలతో వచ్చేసాడు. కారణం వాడికి కావలసింది జ్ఞానం. అది మన పరిచయం అయ్యాక వాడికి కావలసింది దొరికింది ఇంక దాన్ని పట్టుకొని వదిలిపెట్టలేదు. అలాగే మీ అందరిదీకూడా ఒక్కొక్క రకమైన కేసు. ఇదంతా మీ జ్ఞానం పెరిగితే మీకే అర్థం అవుతుంది.

మీరు ఏమనుకుంటారంటే? నేను ఇందులోకి వచ్చాను, మా ఆయన కూడా ఇందులోకి వస్తే బాగుండును అని అనుకుంటారు. కొంతమంది మా భార్య కూడా ఇందులోకి వస్తే చాలా బాగుండునని అనుకుంటారు. కాని వాళ్ళు తక్కువ జన్మల్లో ఉన్నారు. వాళ్ళు రావాలంటే కొన్ని జన్మలు పడుతుంది.

ఇప్పుడు మా మేడం తరపు కుటుంబంలో కానీ, నా తరపు కుటుంబంలో కానీ ఎవ్వరికి ఈ ధ్యానం అబ్బ లేదు. వాళ్ళు ఏమంటారంటే

మీరు వెళ్లిన మార్గం మంచిదే కానీ మేము చేయలేకపోతున్నాం అంటారు, కూర్చోలేకపోతున్నాం అంటారు. ఈ ధ్యానము, జ్ఞానము వాళ్లకి ఎక్కలేదు.

అందుచేత ఈ తురీయం గురించి చాలా విపులంగా మనం తెలుసుకోవాలి. ఈ స్టేజికి రావడం ఆషామాషి కాదు. తురీయము అంటే చివరి స్థితి, పరాకాష్ట. 400 నుంచి 500 జన్మలు తీసుకోవాల్సి వస్తుంది.

పత్రి గారు ఈ విషయం చెప్తూ ఉంటే నేను అనుకునేవాడ్ని 500 జన్మలు ఎందుకు? ఈ జన్మలో సాధించలేమా అనుకున్నాను. కాని చూస్తే ఈ మార్గంలో ఎన్ని అవరోధాలు, ఎన్ని ఆటంకాలు, ఎన్ని ప్రలోభాలు, ఎన్ని భాధ్యతలు, ఎన్ని పరీక్షలు, ఎంత మాయ. ఇలాంటి పరిస్థితులలో నుంచి బయట పడటం అంత తేలికా?

అందుకే చూడండి కుటుంబ సభ్యులతో కాని, బంధువులతో కాని, స్నేహితులతో కాని, కలిసినప్పుడు మనం ఈ మాటలు మాట్లాడితే వాళ్లు మనల్ని పిచ్చోళ్ళు అనుకుంటారు. వాళ్ళు ఏదో వ్యాపారాల గురించి మాట్లాడుకుంటారు, డబ్బు గురించి మాట్లాడుకుంటారు, వాళ్ల గురించి, వీళ్ళ గురించి మాట్లాడుకుంటారు, వాడు సంపాదించింది, వీడు సంపాదించింది, వాడి గొప్పలు, వీడి గొప్పలు మాట్లాడుకుంటారు.

మనం వాళ్ళ దగ్గర కూర్చుంటే మెల్లి, మెల్లిగా మనకి వున్న ఆధ్యాత్మిక ప్రభావం పోతుంది. నేను అది గమనించే మెల్లిగా వాటికి దూరమైపోయాను. అందులోకి వెళ్ళడం కూడా దండగే అనిపించింది.

ప్రాపంచిక వ్యవహారాలలో ఉండేవాళ్లతో కొన్ని రోజులు ఉంటే! మన ధ్యానస్థితి పోవడమేకాదు, మళ్ళా ఈ స్థితిలోకి రావాలి అంటే మళ్ళా చాలా రోజులు పడుతుంది.

అందుకే చూడండి మీరు భీమవరం రాకపోయినా, ఈ జూమ్‌లో నాలుగు రోజులు మానేసినా గాడి తప్పి మరల చాలా రోజులు రాలేరు.

ఎప్పటికో అనుకుంటారు ఏంటి నేను ఇలా గాడి తప్పేను అని. అపుడు మళ్ళా జూమ్‌లో జాయిన్ అవుతారు.

కొంతమంది ఈ మార్గాన్ని వదిలేసిన వాళ్ళు కూడ వున్నారు. దీన్నే మాయలో పడడం అంటారు. అందుచేత మనం ఎంత ఎదుగుదాము అనుకున్నా ఈ మాయా ప్రపంచం, ఈ మాయా  కుటుంబం, మాయా సమాజం మనల్ని వెనక్కి లాగుతూనే ఉంటుంది. అందుకే ఎవరైనా ఇన్ని జన్మలు తీసుకుంటారు, లేకపోతే ఇన్ని జన్మలు ఎందుకు?  అందుకే గురువు యొక్క సహాయం అవసరం అని చెప్పి మెహర్ బాబా వారు చెప్పడం జరిగింది.

తురీయము అన్నది మానవుని యొక్క పూర్ణ వికాస స్థితి అంటే పరిపూర్ణ స్థితికి చేరుకున్న స్థితి. సిద్ధుడు బుద్ధుడు అయిన స్థితి. అందరిని యోగులుగా, సిద్ధులుగా, బుద్ధులుగా మలచడానికి కంకణం కట్టుకొని ఆ పరిశ్రమలో ఆ కృషిలో పూర్తిగా నిమగ్నమై ఉన్న స్థితి. వాళ్ళనే బుద్ధుడు అంటారు.

ఇదే సహస్ర దళ కమలం అంటే వెయ్యి పడగల పాము అనికూడా అంటూ ఉంటారు. గుర్తు పెట్టుకోండి మానవుని యొక్క పూర్ణ వికాస స్థితి అంటే?  ఏ మానవుడైనా సరే జన్మ తీసుకున్నప్పటినుంచి జన్మ లేని స్థితికి ఎదగాలంటే పూర్ణ జ్ఞానాన్ని పొందాలి.

ఏదో కొద్దిగా జ్ఞానం సంపాదిస్తే సరిపోదు పూర్ణజ్ఞానాన్ని పొందాలి. మానవుని జీవిత లక్ష్యం పూర్ణ జ్ఞానాన్ని సంపాదించుకోవడమే. ఒక రకంగా దాన్ని “ఎన్‌లైటెన్‌మెంట్” అంటారు, మోక్షం అంటారు. మనం అలా ఏదైనా చెప్పుకోవచ్చు. నిర్వాణం అని, పూర్ణాత్మ స్థితి అని, సహ సృష్టికర్త అని ఏదైనా దానికి చెప్పుకోవచ్చు. ఆ స్థితే తురీయం., ఈ స్థితి రాకముందు వాడు సిద్ధుడు అని మనం చెప్పుకున్నాం. మానవుడు ఆరవ భూమికలో

సిద్ధత్వాన్ని పొందుతాడు.

సిద్ధత్వము అంటే సిద్ధులు పొందినవాడు, అంటే అతీంద్రియ శక్తులు, మరి కొన్ని మహత్యాలు పొందిన వాళ్లు అని అర్థం. అలాంటి సిద్ధులు కూడా ఆంజనేయస్వామి  పొందాడు.

అష్ట సిద్ధులు అంటారు అంటే అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యం, ఈశత్వం, వశిత్వం లాంటివి పొందితే 6వ స్టేజ్ అంటే 'పదార్థ భావన'. తురీయం అంటే పరిపూర్ణ స్థితి. ఎప్పుడైతే ఈ పరిపూర్ణ స్థితి పొందాడో ఆ సిద్ధుడు బుద్ధుడు అవుతాడు.

అందుకే పత్రి గారు ఒక సందర్భంగా అందరిని బుద్ధులు చెయ్యడమే నా ఆశయం అన్నారు. దానికి తగ్గ జ్ఞానాన్ని అందరికీ ఇచ్చారు.

ఎంత గొప్పవాళ్లయినా ఎవ్వరూ భూమి మీద శాశ్వతంగా ఉండరు. గమనిస్తే ప్రస్తుతం కృష్ణుడు లేడు, రాముడు లేడు, బుద్ధుడు లేడు, జీసస్ లేడు  మహమ్మదు లేడు, శంకరాచార్యులు లేడు, గురునానక్ లేడు. వాళ్లంతా చేయవలసింది చేసి, చెప్పవలసింది చెప్పి, వాళ్ళలాగా కొంతమందిని యోగులుగా తయారు చేసి  నిష్క్రమించారు.

ఇప్పుడు  మనము కూడా అదే పని చేస్తున్నాం. అందరిని కూడా యోగులుగా చేసే ప్రయత్నం చేస్తున్నాం. ప్రతిరోజు గంటలు గంటలు ఆ యోగ స్థితిలో కూర్చునే అలవాటు చేస్తున్నాం. ఆ యోగి యొక్క నెక్స్ట్ స్టేజ్ ఏంటి అంటే సిద్ధుడు కావడం సిద్ధత్వాన్ని పొందడం.

పరిపూర్ణ స్థితి పొందడానికి, బుద్ధుడుగా అవ్వడానికి సిద్ధులు అవసరం. ఆ సిద్ధులు పొందడానికి ముందు యోగి అవ్వాలి. ఆ యోగత్వాన్ని ధ్యాన సాధన  చేస్తే అవుతాడు.

అలాంటి యోగి ఉన్న చోట కూర్చోకుండా అలా తిరుగుతూ ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ అందరిలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం

చేస్తూ ఉంటారు. అలాంటి కృషి చేసే వాళ్ళనే బుద్ధుడు అంటారు.

ఆ పూర్ణ స్థితి, ఆ సహస్రారస్థితి పొందడం అంటే ఇదే. ఎందుచేతనంటే? వాళ్లకి తెలుసు తాను ఒక్కొక్కళ్ళని ఒక యోగిగా మలచినప్పుడు సహస్ర దళ కమలంలో ఒక్కొక్క రేకు విచ్చుకుంటుందని. అలా ప్రయత్నం చేసేకొద్దీ అనంతంగా విచ్చుకుంటూనే ఉంటుంది. అలా అందరిని యోగులుగా తయారు చేయడం యోగి ధర్మం.

ఎవడైనా సరే భూమి మీదకు వచ్చి తాను పరిపూర్ణత్వాన్ని సాధించినప్పుడు ఊరికే కూర్చోడు. అందరిని ఆ రకంగా చేయడానికే కృషి చేస్తారు. అంటే బ్రహ్మ జ్ఞానం పొందిన వారు అందరినీ బ్రహ్మ జ్ఞానం పొందేవారుగా చెయ్యడానికే తపన పడతాడు.

ఎవరైనా సరే మంచి విషయాన్నంతటిని తానొక్కడే అనుభవించడం వల్ల సంతోషం కలగదు, కానీ అది ఇతరులతో పంచుకుంటేనే కలుగుతుంది. అలాగే అద్వైతానుభూతి అంటే బ్రహ్మ వేరు నేను వేరు కాదు, ఇద్దరు ఒక్కటే అన్న అనుభూతి, దాన్నే జీవ బ్రహ్మైక్య మంటారు.

వ్యక్తిగతంగా, వాడికి ముక్తి కలిగినా ప్రపంచానికి ఏమి ఉపయోగం? అంటే ఏమి ఉపయోగం లేదు. అందుచేత ఆ స్థితి ఉన్నవాళ్లు ఈ శరీరం వదిలి పెట్టేలోగా సర్వ ప్రపంచానికి ముక్తి కలగజేసే ప్రయత్నం చేస్తారు. వాళ్లకి తెలుసు అప్పుడే తాను శాశ్వతంగా సత్యలోకంలో సుస్థిరంగా వుండగలనని.

నిజంగా అలా చేస్తూ ఉంటే పొందేటటువంటి మహదానందానికి అవధులు లేవు నాయనా అని స్వామి వివేకానంద ఆయన సంపూర్ణ గ్రంథావళి 7వ భాగంలో 162 వ పేజీలో శిష్యుడికి బోధించారట. అందుకే ఆయన, పత్రి గారు ప్రపంచం అంతా తిరిగారు. వారేకాదు బుద్ధుడు, శంకరాచార్యులవారు ఇంకా చాలామంది తిరిగారు. అలాంటి

వాళ్ల ఆనందానికి అవధులు ఉండవట.

నిజంగా వివేకానంద చెప్పింది మీకు కూడా అర్థం అవుతే మీరుకూడా ఈ ప్రయత్నం చేయండి. మీరందరూ కూడా చాలా గొప్పవారు అవుతారు. అందుచేత మీకు తెలిసున్న జ్ఞానాన్ని ఇతరులకు బోధించే ప్రయత్నం చేయండి. మిమ్మల్ని మీరు గమనించుకోండి, ఆ రోజంతా మీరు ఎంత ఆనందానుభూతి పొందుతారో చూడండి.

అందుకే అమ్మ కానీ నేను కానీ ఇంట్లో ఉండలేము. ఇంట్లో ఏ లోటు లేదు, అన్ని సౌకర్యాలు ఉన్నాయి, కానీ అవి అంత ఆనందాన్ని ఇవ్వలేవు. కష్టపడైనా సరే తిరిగినప్పుడు పొందే ఆనందం ఇంట్లో ఉంటే రాదు.

అందుచేత బ్రహ్మజ్ఞానం పొందినవాడు బ్రహ్మజ్ఞానం ఇవ్వాలి కాని దాచుకోకూడదు. ముక్తి పొందినవాడు తనలా కొంతమందికి అయినా ముక్తి పొందడానికి కృషి చెయ్యాలి. ఇది సృష్టి ధర్మం, దానినే 'తీర్థంకర గోత్ర బంధం' అంటారు అని పత్రి గారు తులసీ దళంలో చెప్పడం జరిగింది.

అందుచేత మీరు ఎవరైనా అశ్రద్ధ చేస్తున్నప్పుడు... వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారే అనేటటువంటి తపనతో మిమ్మల్ని హెచ్చరించడానికి కారణం. ఎందుచేతనంటే? మీరు ఎంత నష్టపోతున్నారో మీకు తెలియదు. మీలో వున్న అశ్రద్ధ వల్ల, మీ పొరపాట్ల వల్ల మీరు ఎదగలేక పోతున్నారు. అందుచేత గురువు యొక్క బాధ్యతగా మిమ్మల్ని హెచ్చరించడం చేస్తున్నాను.

చాలామంది ఏమనుకుంటారంటే? సంసారం, సంపాదన, బాధ్యతలు అన్నీ ఎలా వదిలేయాలి? అనుకుంటారు. కాని ఏమీ వదలక్కర్లేదు, అన్నీ చేసుకోవచ్చు. కాని మీరు ఆత్మ అని గుర్తు చేసుకుంటూ కొంచెం శ్రద్ధ పెట్టండి. ఉన్న ఖాళీలోనే పట్టుదలగా కృషి చేస్తూవుంటే ప్రకృతే మీకు అవకాశాలు కల్పిస్తుంది. మీలో ఉన్న తపన, శ్రద్ధ చూసి

పూర్ణ స్థితికి మీరు చేరుకునే అవకాశాలు ప్రకృతి మీకు కల్పిస్తుంది. అంటే మీ సంసారంలో, మీ కుటుంబంలో మీకున్నటువంటి ఆటంకాలు, అవరోధాలు అన్ని మెల్లిగా తొలగిపోతాయి. కాని మీలో ఆ తపన లేకపోతే సృష్టి ఏమి బలవంతం చెయ్యదు.

నీ ఇష్టం నీకు సుఖపడాలని ఉంది సుఖపడు, సంసారం చేసుకోవాలనుంది. చేసుకో, పిల్లలతో సరదాగా గడపాలని ఉంది తీర్చుకో, మీ అబ్బాయిని ప్రయోజకుడ్ని చెయ్యాలని ఉంది చెయ్యి, మీ అమ్మాయిని చూసుకోవాలని ఉంది చూసుకో, మీ భర్తతో లేకపోతే భార్య తో సరదాగా గడపాలని ఉంది గడుపు. నువ్వు ధనం సంపాదించి గొప్పవాడు అవ్వాలని ఉంది సంపాదించుకో, ఎవరు వద్దంటారు? సృష్టిలో ఏదీ బలవంతం కాదు.

సృష్టిలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంది, వారి ఇష్ట ప్రకారం వారు జీవించే హక్కు ప్రకృతే కల్పించింది. వాళ్ళకు ఎవ్వరూ ఏ పరిస్థితులలో కూడా బలవంతం ఉండదు.

మనం మరణానంతర జీవితం గురించి చెప్పుకున్నాం. మరణించిన తర్వాత అంటే శరీరంలో నుంచి ఆత్మ బయటికి వచ్చిన తర్వాత పైనుంచి ఇద్దరు సహాయకులు వస్తారు అని మనం చెప్పుకున్నాం. వాళ్ళు వీడికి పైలోకాలకు వెళ్లిపోదాం అని చెప్తారు.

కానీ వాడికి సంసారం మీద, భార్య మీద, పిల్లల మీద, ధనం మీద, వాడు సంపాదించుకున్న వాటి మీద ఉన్న మమకారంతో, వాటిని వదిలి వెళ్ళటం వాడికి ఇష్టం ఉండదు. వాళ్లు ఎంత చెప్పినా రాను అంటాడు. మూడు రోజులు చూస్తారు, వారం రోజులు చూస్తారు, ఆఖరికి 11 రోజులు చూసి ఆఖరిగా చెప్తారు. ఇంక వస్తావా? రావా? మేము వెళ్ళిపోతున్నాం అంటారు. కాని వాడు వెళ్ళిపోతే వెళ్ళిపొండి అని నిర్మొహమాటంగా చెప్తాడు.

సృష్టిలో ఏది బలవంతం ఉండదు, అందుచేత వాళ్ళు వెళ్ళిపోతారు. అలా ఉండిపోయి వాడు ప్రేతాత్మ అయిపోతాడు, అంటే దయ్యం అయిపోతాడు. అప్పుడు ఏం చేస్తాడు? భార్య దగ్గరికి వెళ్తాడు ఏడవకే అంటాడు, ఆవిడకి ఏమి తెలియదు. వీడు ఏమి చెప్పినా, ఏమి చేసినా ఆవిడకి ఏమి తెలియదు. అలాగే పిల్లలతో కూడా చెపుతాడు, కాని వారు వినరు, వాళ్ళ పని వాళ్ళు చేసుకుంటారు, తర్వాత వాళ్ళ ఆస్తుల దగ్గరకి, పొలాల దగ్గరికి అన్ని చోట్లకి వెళ్తాడు, ఇలాగ తిరుగుతూ ఉంటాడు.

కాని ఎవ్వడు వీడిని పట్టించుకోరు, ఎవరి గొడవ వారిదే! వీడికి ఏమీ అర్ధం కాదు అంతా అయోమయంగా ఉంటుంది.

కొన్నాళ్ళు పోయాక ఎవరిపని వాళ్లు చూసుకుంటారు, వీడిని మరిచిపోతూ ఉంటారు. అప్పుడు ఏం చేయగలడు? వంతెనల మీదో, చెట్ల మీదో, బిల్డింగుల మీదో కూర్చొని వచ్చిపొయ్యేవాళ్ళని చూస్తూవుంటాడు.

ఏమి చేస్తాడు? పైలోకాలకి వెళ్ళిపోదాం అనుకుంటే ఎలా వెళ్తాడు? వీడిని తీసుకొని వెళ్ళడానికి వచ్చిన వాళ్ళు వెళ్ళిపోయారు. తెరుచుకున్న ఆత్మ ద్వారాలు మూసుకుపోయాయి. ఏ దారి లేదు. అలా కొన్ని వందల సంవత్సరాలు ప్రేతాత్మగా ఉండిపోతాడు. ఉండి, ఉండి బోర్ కొడుతుంది. అనుకుంటాడు ఏంటి నా బతుకు ఇలా ఎటు కాకుండా అయిపోయిందే అని ఎంతో బాధపడతాడు. అప్పుడు వాళ్ళ కూడా వెళ్లిపోయినా బాగుండునే అని ఎంతో మధన పడతాడు.

చూడండి జీవించి ఉన్నప్పుడు ఆత్మజ్ఞానం కొంచెమైనా పొందితే అలా ప్రేతాత్మలా ఉండిపోయి ఎన్నో వందల సంవత్సరాలు వృధా చేసుకోరు.

పత్రి గారు సమయం చాలా విలువైనది, ఒక్క నిమిషం కూడా వృధా చేసుకోకు అంటారు. జ్ఞానం సంపాదించు కోకపోతే ఒక్క నిమిషం కాదు, ఒక జన్మే వేస్ట్ అయిపోతుంది. మరి ఎంత దురదృష్టవంతుడో

చెప్పండి. ఈ వందల సంవత్సరాలలో కొన్ని జన్మలు తీసుకొందుడు కదా? కొంత జ్ఞానం పెంచుకుని, ఆత్మ పరంగా కొంచెం ఎదుగును కదా? తన లక్ష్యానికి ఇంకా దగ్గర అయ్యేవాడు కదా? కానీ ఎంత టైంవేస్ట్ చేసుకున్నాడు?

పత్రి గారితో పరిచయం అయ్యాక ఇది అర్థం చేసుకున్నాను, అందుకే టైం వేస్ట్ చేసుకోవడానికి ఇష్టపడను. పిల్లల్ని బయటకు పంపేశాను, మా పని మేము చేసుకుంటున్నాం. ఆత్మని నేను అన్న అవగాహన కలిగాక ఆత్మ లాభం కోసమే చేస్తున్నాం. ఈ శరీరం ఉన్నంత వరకు ఈ శరీరాన్ని ఆత్మ లాభానికి ఉపయోగించాలి అన్న విషయం తెలుసుకున్నాం.

నువ్వు జీవించి ఉన్నది నీ బంధువుల కోసం కాదు, నీ కుటుంబం కోసం కాదు, నీ సంసారం కోసం కాదు, ఆత్మవైన నువ్వు ఆత్మకోసం చేసుకోవలసిన పనులు చేసుకోవడానికి.

నాకు, మేడంకి ఇద్దరికీ కూడా ఒకేసారి వచ్చింది కరోనా, కరోనా టైంలో ఇద్దరినీ హైదరాబాద్ తీసుకువెళ్లారు. హైదరాబాద్ వెళ్లి రావడానికి ఎన్నాళ్లు పడుతుందో మనకి తెలియదు కదా? అందుకని బట్టలు అవి అన్నీ సర్దుకుంటున్నాం.

అప్పుడు నాకు అనిపించింది ఇప్పుడు వెళ్తున్నాం, ఇదే ఆఖరేమో! మరల రామేమో! అక్కడి నుంచి అలా వెళ్లిపోవలసి వస్తుందేమో అనుకున్నాను. అప్పుడు అనిపించింది ఇవన్నీ సర్దుతున్నాం చేస్తున్నాం రేపొద్దున వీటన్నిటినీ మళ్ళా చూసే అవకాశం ఉంటుందో? ఉండదో? ఇంట్లో ఉన్నవే కాదు, ఆస్తులు, పొలాలు అన్నీ మరల చూస్తామో? లేదో? వాటితో ఇక సంబంధం ఉండదేమో! అని అనిపించింది. ఇక్కడితో వీటితో రుణం తీరిపోయిందేమో? ఇలా వెళ్ళిపోతామేమో అని అనిపించింది.

మరల కాసేపటికి అనిపించింది పత్రి గారు నువ్వు చెయ్యవలసింది ఉంటే నువ్వు పైకి వెళ్ళవు, నువ్వు చెయ్యవలసింది అయిపోతే నువ్వు

వుండాలన్నా వుండవు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

అందుచేత అన్నిటికీ సిద్ధ పడే వెళ్ళాం. అప్పుడు అనుకున్నాను ఎవడు వెళ్ళట్లేదు? ఎంతమంది వెళ్లట్లేదు? శాశ్వతంగా ఎవడు ఉంటాడు? అంతా వెళ్లే వాళ్లే కదా? వెళ్లే లోపు నువ్వు ఆత్మవు, ఆత్మ లాభానికి, ఆత్మ ఉన్నతికి, ఆత్మ ఉద్ధరణకి, నువ్వు చెయ్యవలసింది. చేస్తున్నావా? లేదా? అన్నది ఆలోచించాలి.

అందరూ  ఏదో అది సాధించాను, ఇది సాధించాను అంటారు. కాని ఇవన్నీ ఎవరికి కావాలి ? ఉండనివి ఎన్ని సాధించినా దండగే! ఉండే దానికోసం చూడాలి.

చూడండి ప్రయాణానికి సిద్ధం అయ్యేవాడు, మూడు రోజులు ముందే పెట్టె అన్నీ సర్దుకొని రెడీగా ఉంటాడు. అలా మనం కూడా ఏ రోజైనా వెళ్లిపోవడానికి సిద్ధంగా సర్దుకొని ఉండాలి. ఇంకా ఏదో పర్మినెంటుగా ఇక్కడే ఉంటాం అనుకుంటారు. కాని మన జీవిత ప్రయాణం ఏ రోజు ముగుస్తుందో మనకి తెలియదు.

చూడండి పెట్టే బేడా సర్దుకోకుండా ఎవడైనా ప్రయాణం చేస్తాడా? ఎంత ఇబ్బంది చెప్పండి? అలాగే జీవిత ప్రయాణంలో సర్దుకోకుండా వెళ్ళిపోయావు అనుకో! అంతా గందరగోళం. మరి సర్దుకోవడమంటే? పై లోకాలకు వెళ్ళిన తరువాత ఆత్మకు లాభం కలిగించే పనులు బాగా చేసుకుని వుండాలి. అప్పుడు పైకి వెళ్ళినా నష్టపోడు, లాభమే పొందుతాడు. ఊర్ధ్వలోకాలకు చేరుకుంటాడు.

అందుచేత నువ్వు అన్ని సర్దేసుకున్నావ్ అనుకో నిశ్చింతగా వెళ్ళిపోతావు. ఆ సహాయకుల కూడా పైలోకాలకు వెళ్ళిపోతావు. అందుకే సర్దుకొని ఉండాలి అనడానికి కారణం.

లేకపోతే నువ్వు శరీరం వదిలిన తర్వాత చాలా ఇబ్బందులు

పడతావు, చాలా నష్టపోతావు. అందుచేత ఇవన్నీ గుర్తుపెట్టుకోవాలి.

అందుచేత ఇంకొంచెం చెప్పుకుందాం 'తురీయం' అంటే సర్వ సామాన్యమైన జాగృద, స్వప్న, సుషుప్తి అవస్థలను దాటినవాడు, నిర్వికల్ప సమాధి స్థితికి చేరుకున్నవాడు అని కూడా చెప్పుకోవచ్చు. అంటే సమాధానాలు పూర్తిగా తెలుసుకున్న స్థితి అంటే ఏ సందేహాలు, ఏ సంశయాలు లేని స్థితి అని చెప్పుకోవచ్చు.

జాగృద, స్వప్న, సుషుప్తి అవస్థల గురించి కొంచెం తెలుసు కుందాం.

1) జాగృదావస్థలో శరీరము, ఇంద్రియాలు పనిచేస్తూ ఉంటాయి.

2) స్వప్నావస్థలో శరీరము ఇంద్రియాలు పనిచేయవు కానీ మనసు పని చేస్తూ ఉంటుంది.

మానవుడు నిద్రపోయినప్పుడు మనసు జాగృదావస్థలో జరిగిన సంఘటనలని కల్పనలు చేస్తూ ఉంటుంది. వాటినే మనం కలలు అని అంటూ ఉంటాం. అవి స్వప్నావస్థలో వస్తాయి కాబట్టి స్వప్నము అని కూడా అంటూ ఉంటాం.

3) సుషుప్తావస్థలో మనసు పూర్తిగా పనిచేయదు. నిద్రలో సుషుప్తి అవస్థ ఎంతో! ధ్యానం చేసే వారికి 'ధ్యానస్థితి' అంతే. రెండు ఒక్కటే కానీ సుషుప్తిలో ఎరుక వుండదు, ధ్యానంలో ఎరుక ఉంటుంది.

ఈ మూడు స్థితులు దాటిన అవస్థనే 'తురీయం' అంటారు. 'తురీయం' అంటే అక్కడ మనసే ఉండదు, అంటే శూన్యం అయిపోతుంది.

చూడండి ధ్యానంలో మనం మూడు స్థితులు చెప్పుకుంటూ వుంటాం. మొట్టమొదట చంచల మనసు నిశ్చలం అవుతుంది. రెండవ స్టేజ్‌కి వచ్చేసరికి నిశ్చలమైన మనసు నిర్మలమవుతుంది. మూడవ స్టేజ్ కి వచ్చేసరికి నిర్మల మైన మనసు శూన్యం అయిపోతుంది. దానినే తురీయం అంటారు. ఈ తురీయం కూడా దాటితే తురీయాతీతం అంటారు. ఇక్కడ

ఏదీ ఉండదు మహా శూన్యం, దానినే సహస్రార స్థితి అంటాము, నిర్వికల్ప సమాధి అంటాము. అలాంటి వారిని 'బ్రహ్మవిద్వరిష్టుడు' అంటారని చెప్పుకున్నాం.

ఒకరకంగా నేను వేరు, పరమాత్మ వేరు కాదు ఇద్దరూ ఒక్కటే అన్న అనుభూతి చెందడం అని చెప్పుకున్నాం. దీనినే జీవబ్రహ్మైక్యమంటారు. ఇక్కడ జీవుడు వేరు, బ్రహ్మ వేరు కాదు, ఇద్దరూ ఒక్కటే!

కానీ ఈ స్థితికి మీరు చేరుకుంటే ఆ దేవుడు వేరు నేను వేరు కాదు. ఆ బ్రహ్మ వేరు ఈ జీవుడు వేరు కాదు. ఈ జీవుడే ఆ పరబ్రహ్మ అన్నది అనుభవంలోకి వస్తుంది. అదే చివరి స్టేజి.

చాలామంది ధ్యానం రోజు చేస్తున్నాను ఇంకెన్నాళ్లు చెయ్యాలి అనుకుంటారు. ధ్యానము అంటే ఆషామాషీ కాదు. ధ్యానం ఎప్పటిదాకా చెయ్యాలి అంటే? ఈ నిర్వికల్ప సమాధి స్థితికి చేరుకునేదాకా చెయ్యాలి. ఈ స్థితికి చేరుకున్నవాడు. చాలా చాలా గొప్పవాడు. పట్టుదల ఉన్నవాడు ఈ స్థితి సాధించడానికి నిద్రపోడు. అసలు ఇలాంటి మార్గంలోకి రావడమే చాలా జన్మలు పడుతుంది. వచ్చి ఏవేవో కారణాలు చెప్పి మన పట్టుదలను వదిలేస్తూ ఉంటాము.

గీతలో కూడా ఎన్నో లక్షల మందిలో కొన్ని వేలమందే ఈ మార్గంలోకి వస్తారు, వారిలో కొన్ని వందల మందే దీన్ని కొనసాగిస్తారు. అందులో చాలా తక్కువ మందే తీవ్రంగా చేస్తారు. అందులో చివరికి ఒక్కళ్లో, ఇద్దరో ఆ పరిపూర్ణ స్థితిని పొందుతారు అని చెప్పడం జరిగింది.

కానీ రకరకాల కారణాలతో రోజు రాలేకపోతున్నారు. కానీ కొంచెం కష్టపడి మొత్తం మీద అవకాశం ఉన్నా లేకపోయినా, ఎన్ని ఉన్నా, కాస్త కష్టపడుతూ వుంటే మరుజన్మలోనైనా అనుకూలమైన జన్మ మనకు లభిస్తుంది. అందుచేత గుర్తుపెట్టుకోండి ఎన్ని ఇబ్బందులు ఉన్నా,

పట్టుదలగా శ్రద్ధతో చేస్తే సాధించవచ్చు.

అందుకే " ఈ దేహం నేను కాదు, నేను ఆత్మను" అని పదేపదే గుర్తుపెట్టుకోవాలి అంటాను. మీకు నేను ఆత్మ అన్న విషయం మీకు పదే పదే గుర్తు చేసుకుంటూ ఉంటే మీకు పట్టుదల పెరుగుతుంది. కాని నేను దేహం అనుకుంటే మాయలో పడిపోయినట్టే. నా సంసారం కదా? నా పిల్లలు కదా? ఇది నా బాధ్యత కదా? అనుకుంటూ మాయలో పడిపోతారు.

నేను ఆత్మ అన్నది అవగాహన వచ్చినప్పుడు అరే వీళ్లంతా తాత్కాలికంగా ఉండే వాళ్ళు ఏదో కొన్ని అనుభవాల కోసం ఈ సంసారంలో' ఉన్నారు అని తెలుస్తుంది. అంతేకాదు నేను నాకోసమే కృషి చేయాలి అని కూడా అర్థమవుతుంది. ఎందుచేతనంటే ఆత్మలమైన మనమంతా కూడా ఒక ప్రణాళికతో భూమి మీదకి వచ్చాము. ఏమిటి అంటే? ఈ జన్మలో కొన్ని అనుభవాలు పొందుతూ, పాఠాలు నేర్చుకుంటూ జ్ఞానం సంపాదించుకుని ఆత్మ ఎదగడానికే ఈ శరీరం. అంతేకానీ ఎంజాయ్ చేయడానికి శరీరం కాదు అని తెలుస్తుంది.

గుర్తుపెట్టుకోండి ఒక్కరోజు మీరు ఆత్మకోసం ఏమీ చేయకుండా గడిపినా మీరు ఎంతో నష్టపోతారు అన్న సంగతి గుర్తుపెట్టుకోవాలి.

ఈ జన్మ కూడా ఊరికే రాలేదు పైలోకాలలో మీరు కొన్ని వందల సంవత్సరాలు ఎదురు చూస్తే ఈ శరీరం వచ్చింది. అలా ఎన్నో తిప్పలు పడితేనే శరీరం వచ్చింది. చివరికి మనకి పత్రి గారు లాంటి గురువు దొరకడం నిజంగా చాలా అదృష్టం. మరి వచ్చిన అవకాశాన్ని అశ్రద్ధ చేస్తే ఎలా?

ఎందుచేతనంటే? ఈ జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఉంటాయి, సమస్యలు ఉంటాయి. ఇవన్నీ అధిగమిస్తూ ఆత్మ ఎదుగుదలకు పాటుపడాలి. ఎందుచేతనంటే? చెయ్యవలసింది చేస్తే పొందవలసింది ఖచ్చితంగా

పొందుతాము. అందుచేత గుర్తు పెట్టుకోండి మన ఎదుగుదల కోసం, మన ఉన్నతి కోసం ఈ శరీరాన్ని తెచ్చుకున్నామని మర్చిపోకండి.

అందుచేత సప్త జ్ఞాన భూమికలు మనం సాధించాలి. దానికి గురువు యొక్క సహాయం ఎంతైనా అవసరం. కారణం గురువు మన తప్పులు తెలియ చేస్తూ, ఎప్పటికప్పుడు మనల్ని హెచ్చరిస్తూ ఉంటాడు.

అందుచేత కాస్త కష్టపడండి.

అవతార్ మెహర్‌బాబా వారు చెప్పినట్టుగా సాధకునకు గురువు యొక్క సహాయం చాలా చాలా అవసరం అని తెలుసుకోండి. సద్గురువును ఆశ్రయించండి.

# అనుబంధం

# పత్రీజీ సందేశాలు

## "దివ్య చక్షువు"

"ఆనాపానసతి" అభ్యాసం వల్ల చిత్తం అతి స్వల్పకాలంలోనే వృత్తి రహితం అవుతుంది.

చిత్తం అన్నది వృత్తి రహితమవుతూనే, "కుండలినీ జాగృతం" అన్నది మొదలవుతుంది.

కుండలినీ జాగృతమయి, చక్రాలన్నిటినీ ఉత్తేజితం చేసుకుని, సహస్రారాన్ని చేరుకున్నప్పుడు, ఏది కావాలంటే దాన్ని చూడగల శక్తి వచ్చినప్పుడు "దివ్యచక్షువు తెరచుకుంది" అంటాం.

**దివ్యచక్షువు పరిపక్వం చెందినప్పుడు**

**మనం కూడా "పరమగురువుల" కోవలో చేరుతాం.**

# "ఉత్తమ గురువులు"

రకరకాల గురువుల గురించి వేమన ఇలా చెప్పాడు.

**"కల్ల గురుడు గట్టు కర్మచయంబులు -**
**మధ్య గురుడు గట్టు మంత్రచయము;**
**ఉత్తముండు గట్టు యోగ సామ్రాజ్యంబు -**
**విశ్వధాభిరామ వినుర వేమ!"**

మూర్ఖ గురువులు ప్రజలకు "కర్మలు" చేయడాన్నే ప్రోత్సహిస్తారు. "కర్మలు" అంటే "బాహ్యపూజలు" అన్నమాట.

మధ్యమ గురువులు మంత్ర ఉపాసకులకు శిష్యులను వురిగొల్పుతారు; 'అదే పరమయోగ'మంటూ ప్రవచిస్తూ వుంటారు.

కానీ ఉత్తమ గురువులు ధ్యాన యోగాన్ని మాత్రమే అందరికీ, అన్ని వేళలా ప్రబోధిస్తూ వుంటారు.

బాహ్య పూజలు చేయడం మూర్ఖత, మంత్రజపం 'మూర్ఖత' కాదు కానీ, 'పరమ యోగం' కూడా కాదు!

అందులో దొరికేది మనస్సుకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే!

**ధ్యానమే అసలైన యోగం**
**ధ్యానయోగ బోధకులే అసలైన గురువులు**

# "ఆత్మజ్ఞానం - బ్రహ్మజ్ఞానం"

"ఆత్మజ్ఞానం" అంటే "ఆత్మగురించి జ్ఞానం". అంటే తన గురించి తాను తెలుసుకోవడం.

"నేను భౌతిక శరీరం మాత్రమే కాదు, శరీరధారిని కూడా" - అని తెలుసుకోవటం;

"నేను మూల చైతన్యం" అని తెలుసుకోవటం. ఇదంతా ధ్యానం ద్వారానే సాధ్యం.

ఆత్మజ్ఞానం అన్నది "తొలిమెట్టు" అయితే, బ్రహ్మజ్ఞానం అన్నది "మలిమెట్టు".

"బ్రహ్మజ్ఞానం" అంటే "సకల చరాచర సృష్టి యొక్క జ్ఞానం" - కోటానుకోట్ల లోకాల గురించి వీలైనంత సుస్పష్ట విజ్ఞానం.

"ఆత్మజ్ఞానం" లేనిదే "బ్రహ్మజ్ఞానం" అన్నది అసంభవం. ఆత్మజ్ఞానే "ఋషి"; బ్రహ్మజ్ఞానే "బ్రహ్మర్షి".

తన నిజ స్థితిని తెలుసుకున్నవాడు "ఆత్మజ్ఞానం".

తన బయటి ప్రకృతిని అర్థం చేసుకుని సంపూర్ణంగా అధీనం చేసుకున్నవాడే "బ్రహ్మజ్ఞానం".

బ్రహ్మజ్ఞాని అయినప్పుడే 'బ్రహ్మ పదవి' లభిస్తుంది.

'బ్రహ్మ' అంటే 'క్రియేటర్' అని,

అతను కొన్ని ఆత్మలను, కొన్ని లోకాలనూ సృష్టి చేయగలవాడు; అంటే, "స్వంతంగా సృష్టి చేయగలవాడు" అని. సకల లోక జ్ఞాని అయినవాడే నూతన లోకాలను సృష్టించగలడు.

**ఆత్మజ్ఞానం ధ్యానం ద్వారా లభించే ప్రథమ స్థితి;**
**బ్రహ్మజ్ఞానం దివ్యచక్షువు యొక్క పరమ పరిపక్వతా స్థితి**

# "మూఢభక్తుడు - శిష్యుడు"

"భక్తుడు" ఎప్పుడూ బాహ్యచేష్టలలో నిమగ్నుడై వుంటాడు. అంటే, పూజలూ, అభిషేకాలూ, అర్చనలూ... మొదలైన వాటిలో కొట్టుకుపోతూ వుంటాడు. భయగ్రస్తుడు అయినవాడే భక్తుడు.

కొద్దిగా మేలైన పక్షంలో భక్తుడు మంత్రానుస్థానం చేస్తూ వుంటాడు. అంతేకానీ, జిజ్ఞాసువుగా, జ్ఞానపిపాసిగా మారడానికి ఏ భక్తుడూ సుతరామూ సిద్ధపడడు.

"పాహిమాం! పాహిమాం" అని ఓ భక్తుడు ఎప్పుడూ ఆర్తనాదాలు పలుకుతూ వుంటాడు.

తన చుట్టు ఎప్పుడూ ఆపదలనే భక్తుడు చూస్తూంటాడు.

ఓ భక్తుడు గురువులనూ, పరమ గురువులనూ భగవంతుని 'అవతారాలు'గా తలచుకుంటూ ఎప్పుడూ వుంటాడు.

ఏ భక్తుడూ కూడా తాను కూడా వారిలా కాగలననీ, అలాగ కావాలనీ తలంచడు. కానీ "శిష్యుడు అయినవాడు తాను కూడా గురువుల లాగా, పరమగురువుల లాగా, అయి తీరాలని తెలుసుకుని, "వారు పరమ గురువులయినప్పుడు నేను కూడా వారిలాగే కాగలను" అని గ్రహించి, ఇక దీక్షగా ధ్యానం మొదలు పెడతాడు.

శిష్యుడు భయాన్ని అదుపులో పెట్టుకుంటాడు. "పాహిమాం, పాహిమాం" అని ఎప్పుడూ అరవడు; ఆపదలను ఎప్పుడూ లెక్కపెట్టడు.

ఇతనే జిజ్ఞాసువు; క్రమంగా ముముక్షువు అవుతాడు. ముముక్షువు అంటే తీవ్ర ధ్యాని.

**మూఢభక్తి వలన ఏమీ ఒరగదు; ఉన్నది కూడా నశిస్తుంది; తక్షణ కర్తవ్యం వెంటనే 'శిష్యుడి'గా మారాలి.**

# "సవికల్ప సమాధి"

"సమాధి" = ఆధ్యాత్మికమైన ప్రశ్నలిన్నింటికి సమాధానాలు దొరుకుతున్న స్థితి.

"స+వికల్పం" = "కొన్ని సంశయాలతో కూడుకుని వున్న"

చిత్తం అన్నది శాంత స్థితికి వచ్చిన తరువాత నుంచీ కుండలినీ జాగరణం పూర్తి అయ్యే వరకూ ఉన్న స్థితే 'సవికల్పసమాధి" స్థితి.

ఇందులో కొన్ని సూక్ష్మశరీరానుభవాలు వస్తాయి. ఇందువల్ల "మనిషి" అంటే "కేవలం భౌతిక శరీరమే కాదు, సూక్ష్మశరీరాది సముదాయం కూడా" – అని తెలుస్తుంది; కొన్ని ఇతర లోక దృశ్యాలు చూడడం కూడా జరుగుతుంది.

కనుక, "ఈ చర్మ చక్షువులకు కనబడే ప్రపంచమే కాదు ఇంకా ఎన్నో ఇతర లోకాలు కూడా వున్నాయి" అని మనం తెలుసుకుంటాం:

అయితే మన జన్మ పరంపర గురించీ, కర్మ పరంపర గురించీ, మన పూర్ణాత్మ గురించీ ఇంకా సంపూర్ణ యదార్థ అనుభవం ఉండదు.

**సమాధి స్థితి 'సవికల్పం'తో మొదలయి క్రమంగా అది 'నిర్వాకల్పం'గా మారుతుంది.**

# “మాయ”

“మాయ” అనే పదానికి నిర్వచనం –

“యా మా సా మాయా” అని.

యా = ఏదైతే   మా = లేదో

సా = అది (దానిని)   మాయా = మాయా (అని అంటారు)

అంటే,

“ఏదైతే లేదో” అంటే “దేనికైతే అస్తికత లేదో”,

దానికి “మాయ” అని పేరు. నిజానికి ప్రపంచంలో రెండే రెండు వస్తువులు “మాయ” ఒకటి – “చావు” అనే భావన; రెండు – “నేను వేరే, నువ్వు వేరే” అనే భావన.

“చావు” ఎక్కడా లేదు; ఉన్నదల్లా అది, అంతం లేని పరిణామ క్రమమే! “చావు” లేదని తెలుసుకున్నవాడే “మాయ”లోంచి బయటపడిన వాడు! అలాగే “అహం బ్రహ్మాస్మి”, “తత్త్వమసి” అంటే “నేనూ అదే”, “నువ్వూ అదే”, “మమాత్మా సర్వ భూతాత్మా” అని తెలుసుకున్నవాడే “మాయ లోంచి బయటపడినవాడు”.

“దేహాత్మ భ్రాంతి” వున్నవాడే “మాయలో చిక్కినవాడు”.


“దేహాత్మ భ్రాంతి” అంటే “దేహమే నేను” అన్న భ్రాంతి కలవాడు.

“ఆత్మే దేహం” అన్న జ్ఞానం వున్నవాడే “మాయలేనివాడు”.

అంటే, “నేను” అనే భావనే తన “దేహం”, తన “స్వరూపం” అని తెలుసుకున్నవాడు.

**ధ్యానం ద్వారానే దేహాత్మభ్రాంతి తొలగుతుంది.**

**ధ్యానం ద్వారానే “మమాత్మా సర్వభూతాత్మా” అని తెలుసుకుంటాం.**



బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో...
తటవర్తి వీరరాఘవరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులచే


# ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం

భీమవరంలో ప్రతీ నెలా 1, 2, 3 తేదీలలో పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. ఎన్ని రోజులు ధ్యానం చేసినా ధ్యానంలో పురోగతి సాధించలేనివారు, ఆలోచనలతో ఇబ్బంది పడేవారు ఈ శిబిరంలో పాల్గొంటే ఒకే సిట్టింగులో మూడు లేక నాలుగు గంటలు ధ్యానం చేయగల స్థితికి చేరుకుంటారు. పరిమిత సభ్యులకు మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగా మీ పేర్లు నమోదు చేసుకోండి.

నిర్వహించు ప్రదేశం: శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మందిరం, నరసింహపురం, ఉండి రోడ్, భీమవరం.

ప్రవేశం : మూడు రోజులకు భోజనం, వసతి ఉచితం


వివరాలకు : **తటవర్తి వీరరాఘవరావు,**
తటవర్తి వారి వీధి, భీమవరం - 534 201.
సెల్ : 94403 09812, 94901 71853



# పత్రీ గారి పుస్తకములు

| | | |
|---|---|---|
| 1) జ్ఞానరసగుళికలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 2) పరమగురువుల ప్రబోధాలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 3) యోగుల సందేశాలు | - | రూ.160/- |
| 4) జ్ఞాన సందేశాలు | - | రూ.160/- |
| 5) పత్రీజీ సందేశాలు | - | రూ.160/- |
| 6) విజ్ఞానసారం | - | రూ.160/- |
| 7) ధ్యానం (పత్రీజీ) | - | రూ.60/- |

బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో..



**బ్రహ్మర్షి తటవర్తి రాఘవరావు** మరియు **బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి గార్లు** అందిస్తున్న

# ఆత్మజ్ఞాన సందేశాలు

క్రింద ఇవ్వబడిన ప్రసార మాధ్యమాల ద్వారా వినవచ్చును మరియు చదవవచ్చును

## 1. Zoom మరియు YouTube :-

**a)** ప్రతిరోజూ ఉదయం **Zoom** లో 4 to 6.30 a.m. **Silence Meditation** మరియు 6.30 to 7.30 a.m. వరకు **తటవర్తి దంపతుల ఆత్మజ్ఞాన సందేశాలు**

**Zoom I.D. :2413823868, Password : RAO**

**b)** పై కార్యక్రమము **6.30 to 7.30 a.m.** వరకు **Youtube**లో కూడా **Live** ఇవ్వబడుతుంది.

**c)** ఎవరైతే **TVR & TRL Whatsapp** గ్రూపులో వుంటారో వారికి **Zoom Link & You Tube Links** మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా **save** చేసుకోవాలి.

**d)** తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే **www.tst.org.in Open** చేసిన తర్వాత **Join in Whatsapp group** లింక్ మీద నొక్కండి.

## 2.YouTube Channel లో ప్రసారమయ్యే కార్యక్రమములు :-

**a) Channel Name : Tatavarthy Veera Raghava Rao.** ఇందులో 2000 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

**b)** అలాగే **PMC** వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క **YouTube Channel** ప్రారంభించారు. **Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao**

**c)** తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు **Tatavarty Spiritual Trainees** ఛానెల్‌లో చూడండి.

**d) Direct** గా **YouTube app** లోకి వెళ్ళి **search bar** లో **Tatavarthy Veera Raghava Rao** అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

## 3. YouTube ఛానెల్‌ని subscribe చేసుకోవాలంటే :-

**a) Whatsapp group** లో మీకు పంపబడుతున్న **Youtube** లింక్ మీద నొక్కినప్పుడు **Tatavarthy Veera Raghava Rao** ఛానెల్ **open** అవుతుంది. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

4. తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము :-

**website address : www.tst.org.in**

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

6. **ఆత్మజ్ఞాన పుస్తకాలు :**

**పత్రీజీ వ్రాసిన సుమారు 50 పుస్తకాలను 7 పుస్తకములలో కూర్చబడినవి. సెట్ వెల - రూ.1,000/-లు**
**తటవర్తి రాఘవరావు గారి 40 పుస్తకాల సెట్ వెల - రూ.2,000/-లు**

**YouTube Play lists**

**1) యోగవాశిష్టం - ఆత్మజ్ఞాని ప్రవర్తన ఎలా వుంటుంది?, (2) చివటం అమ్మవారి సందేశాలు-2 వీడియోలు, (3) ముమ్మిడివరం బాలయోగి సందేశాలు-12 వీడియోలు, (4) మాతా మాణిక్యేశ్వరి సందేశాలు-9 వీడియోలు, (5) షిరిడీ సాయి సందేశాలు-112 వీడియోలు, (6) పత్రీజీ జ్ఞాన సందేశాలు-37 వీడియోలు, (7) కోరికల వల్ల నష్టాలు-19 వీడియోలు, (8) దుఃఖం వల్ల లాభాలు-2 వీడియోలు, (9)విగ్రహారాధన-120 వీడియోలు, (10) మంత్రపుష్పం-23 వీడియోలు, (11) వికృతి - ప్రకృతి-సంస్కృతి-100 వీడియోలు, (12) గురువు యొక్క సహాయం-13 వీడియోలు, (13) భార్యాభర్తలు గొడవపడకూడదంటే? (14) మాస్టర్ ట్రైనింగ్ క్లాస్, (15) ధ్యానం-35 వీడియోలు, (16) స్త్రీ జన్మల్లో నేర్చుకొనేవి - పురుష జన్మల్లో నేర్చుకొనేవి, (17) దేవుడికి దయ లేదా దేవుడి దయ కలగాలంటే?-11 వీడియోలు, (18) ఉపమాన ధ్యాన సందేశాలు, (19) ఆరోగ్య సమస్యలు.**

పై పుస్తకముల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి

**తటవర్తి వీరరాఘవరావు గారు : 9440309812**
**మధు : 7893917364**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) భగవంతుడంటే - రూ.130/-
5) సత్యమార్గం - రూ.160/-
6) ఆత్మ శాస్త్రం - రూ.130/-
7) ధ్యాన శాస్త్రం - రూ.130/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం - రూ.160/-
9) ధ్యాన శక్తి - రూ.130/-
10) తెలుసుకోండి - రూ.130/-
11) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
12) మరణించకముందే మరణించాలి - రూ.130/-
13) మరోజన్మ (తటవర్తి రాజ్యలక్ష్మి) - రూ.160/-
14) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
15) గీతాసందేశం - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) కర్మ సిద్ధాంతం - రూ.80/-
18) ధ్యానమంటే ? - రూ.80/-
19) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
20) జ్ఞాన జ్యోతి - రూ.70/-
21) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
22) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
23) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
24) త్రివిధాలు - రూ.60/-
25) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
26) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
27) అతీంద్రియ శక్తులు - రూ.60/-
28) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.60/-
29) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య - రూ.60/-
30) భూతదయే దైవత్వం - రూ.60/-
31) ఆలోచించండి - రూ.60/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.60/-
33) సంకల్పమంటే? - రూ.50/-
34) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
35) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
36) నిర్వాణ మార్గం - రూ.50/-
37) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.50/-
38) సత్యం - రూ.40/-
39) చక్రాలు - రూ.40/-
40) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
41) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
42) మౌన ధ్యానం - రూ.40/-
43)మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? - రూ.20/-
44) శాకాహారమే మానవాహారం - రూ.15/-
45) అహింస మరియు శాఖాహారం - రూ.15/-

పుస్తకముల కొరకు :


**తటవర్తి వీర రాఘవరావు,**

తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.

సెల్: 9440309812, 9490171853



# మెహర్‌బాబా సందేశం

"సాధకుడు స్వతంత్రంగా తన అన్వేషణ ద్వారా చాలా దూరం ప్రయాణం చేయవచ్చు, కానీ గురువు యొక్క సహాయం లేకుండా అతడు ఆరవ భూమికను దాటడం అసాధ్యం అని మెహర్‌బాబా చెప్పారు". ఆరవ భూమిక అంటే ఏమిటి? పత్రి గారు మనకి సప్త జ్ఞాన భూమికలు అంటే ఏడు భూమికల గురించి చెప్పడం జరిగింది. మనం చేసే ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో అంటే ఆత్మ ప్రయాణంలో మధ్యంతర భూమికలలో కూడా చిక్కుకుపోవచ్చు అని బాబా చెప్పారు.

కానీ బాబా ఇంకా ఏమన్నారంటే? గురువు సాధకుని అలా చిక్కుకొని పోకుండా చేసి, ఆధ్యాత్మిక మార్గంలో నిండి ఉన్న పతనాల నుండి, ప్రమాదాల నుండి సాధకుని రక్షిస్తాడని చెప్పారు. కారణం ఆ మార్గంలో ఎలాంటి ప్రమాదాలు ఉన్నాయి? ఎలాంటి పతనాలు ఉంటాయి? అన్నది గురువుకు బాగా తెలుసు కాబట్టి... వాటి నుంచి సాధకుని రక్షిస్తాడు. "ఆధ్యాత్మిక మార్గంలో ఏదో ఒక్క భూమికలో కాదు, అన్ని భూమికలలో కూడా ఆ పతనాల నుండి పడి పోకుండా, గురువు సాధకుని రక్షిస్తాడు" అన్నారు.

రూ.100/-